అక్షర కలం తెలుగు దిన పత్రికలో
పదవి విరమణ, కోర్టు నోటీసులు,
జన్మదిన, వ్యాపార అభివృద్ధి కొరకు
మరియు అన్ని రకాల ప్రకటనలు
ప్రచురించబడును.
సంప్రదించండి
93962 18955
aksharakalam@gmail.com
అక్షర కలం
తెలుగు దినపత్రిక

epaper. aksharakalam. com

# అక్షర కలం

aksharakalam@gmail.com

తెలుగు దినపత్రిక

అక్షర కలం
తెలుగు దినపత్రిక
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న 'అక్షర కలం'తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు మండలాల వారిగా, నియోకవర్గాలవారిగా, జిల్లాల వారిగా విలేకరులు, యాడ్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
గమనిక : డిగ్రీ ఉత్తీర్ణులు మరియు వివిధ పత్రికలలో పని చేసిన అనుభవం ఉన్నవారికి ప్రాముఖ్యత కలదు
epaper.aksharakalam.com
aksharakalam@gmail.com
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ :
93962 18955

సంపుటి : 17 సంచిక : 227 | 26-09-2025 శుక్రవారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | హైదరాబాద్ | వరంగల్ | మహబూబ్‌నగర్ | పేజీలు : 12 వెల : రూ.1.00



## బీఆర్ఎస్‌కు నూకలు చెల్లాయి

- వాటాల తేడాలు రావడంతోనే కేసీఆర్ కుటుంబంలో కల్లోలం
- ఆ పార్టీని నమ్మే పరిస్థితుల్లో ప్రజలు లేరు
- టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్

వివరాలు 2లో..

బీఆర్ఎస్ పార్టీకి రాష్ట్రంలో నూకలు చెల్లాయని, ఆ పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ విమర్శించారు. వచ్చే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజార్టీతో గెలవడం తథ్యమని ఆశాభావం వ్యక్తంచేశారు. కోట్లాడి తెచ్చుకున్న తెలంగాణను వంతులవారీగా పంచుకున్నారని.. ఇప్పుడు వాటాల దగ్గర తేడా రావడంతో కొట్టుకుంటున్నారని ఎద్దేవా చేశారు.

## దేశ రక్షణ రంగాన్ని మరింత బలోపేతం చేస్తాం



- 'మన సైన్యం స్వయం సమృద్ధిని సాధించాలి
- ప్రతి ఉత్పత్తి 'మేడ్ ఇన్ ఇండియా'గా ఉండాలి
- దీనికి మద్దతుగా ఉత్తర్ ప్రదేశ్ కీలకపాత్ర
- ప్రధాని మోదీ

వివరాలు 2లో..

ఉత్తర్ ప్రదేశ్‌లో భారత రక్షణరంగ ఉత్పత్తుల్ని మరింత బలోపేతం చేస్తూ రైఫిల్స్ తయారీ త్వరలో ప్రారంభం కానుందని ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించారు. గురు వారం ఉత్తర్ ప్రదేశ్ లోని నోయిడాలో నిర్వహిస్తున్న అంతర్జాతీయ వాణిజ్య ప్రదర్శన సందర్భంగా మాట్లాడిన మోదీ.. భారత సైన్యం స్వయం సమృద్ధి (ఆత్మనిర్భర్) లక్ష్యంతో విదేశీ ఉత్పత్తులపై ఆధారపడటాన్ని తగ్గించాలని కోరుకుం టున్నట్టు చెప్పారు. 'మన సైన్యం స్వయం సమృద్ధిని సాధించాలని, విదేశీ మూలాలపై ఆధారపడటాన్ని తగ్గించాలని ఆశిస్తోంది. ఈ లక్ష్యానికి, భారతదేశంలో బలమైన రక్షణ మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడానికి మేము కట్టుబడి ఉన్నాం. ప్రతి ఉత్పత్తి 'మేడ్ ఇన్ ఇండియా'గా ఉండాలని నొక్కి చెబుతున్నాం.



## ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించిన నాగార్జున

2లో..

## కాంగ్రెస్ పాలనలో ఏ ఒక్కరూ సంతోషంగా లేరు



- అంగన్‌వాడీల పట్ల కర్కశంగా ఉండటం కరెక్టు కాదు
- మాజీ మంత్రి హరీశ్‌రావు

2లో..

అనేక అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ పార్టీ అందరినీ నట్టేట ముంచుతుందని మాజీ మంత్రి హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తంచేశారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతున్న అంగన్‌వాడీ టీచర్లపై రేవంత్ ప్రభుత్వం కర్కశంగా వ్యవహరిస్తుండటం పట్ల ధ్వజమెత్తారు. తమ సమస్యల పరిష్కారం కోసం ఛలో సెక్రెటేరియట్ పిలుపునిచ్చిన అంగన్‌వాడీల పట్ల ప్రభుత్వం పోలీసులను ప్రయోగించి, కర్కషంగా వ్యవహరించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం అని ఆయన పేర్కొన్నారు.

## మద్యం దుకాణాల కేటాయింపు షెడ్యూల్ ఖరారు

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి



మద్యం దుకాణాల కేటాయింపు, షెడ్యూల్‌కు సంబంధించి తెలంగాణ ప్రభుత్వం మార్గ దర్శకాలు జారీ చేసింది. రాష్ట్రవ్యాప్తంగా 2,6 20 మద్యం దుకాణాలకు శుక్రవారం నుంచి అక్టోబర్ 18వ తేదీ వరకు దరఖాస్తులను స్వీకరించనున్నట్లు మార్గదర్శకాల్లో ప్రభుత్వం పేర్కొంది. ఇక అక్టోబర్ 23వ తేదీన లాటరీ పద్ధతిలో దుకాణాలను కేటాయించనున్నారు. 2025 డిసెంబర్ 1 నుంచి 2027 నవంబర్ 30వ తేదీ వరకు అంటే రెండేళ్ల కాలానికి అ ను మతులతో ఎక్సైజ్ శాఖ కొత్త లైసెన్సులు జారీ చేయనుంది. కొత్త మద్యం దుకాణాలకు దరఖాస్తు రుసుం రూ. 3 లక్షలుగా నిర్ధారిం చారు. ఎక్సైజ్ చట్టం 1968 ప్రకారం శిక్ష పడి న వారు, ప్రభుత్వానికి బకాయిలు పడి సక్రమ ంగా చెల్లింపులు చేయని వారు దుకాణాలు పొ ందేందుకు అనర్హులు. ఇక మద్యం దుకాణాల కేటాయింపుల్లో గౌడ సామాజిక వర్గానికి 15 శాతం, ఎస్సీలకు 10, ఎస్టీలకు 5 శాతం రిజర్వేషన్లు కల్పించనున్నారు.

## స్వదేశీ వస్త్రాలనే వాడండి : ఎంపీ లక్ష్మణ్

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి



దేశం అన్ని రంగాల్లో మరింతగా రాణించాలంటే స్వదేశీ వస్త్రాలనే ఉప యోగించాలని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ కో రారు. దిన్ దయాళ్ ఉపాధ్యయ జయ ంతి సందర్భంగా లక్ష్మణ్ నివాళులర్పిం చారు. గురువారం ఎంపీ మీడియాతో మాట్లాడుతూ.. దిన్ దయాళ్ ఉపాధ్యాయ ఇచ్చిన సందేశాన్ని మోదీ సాకారం చేస్తున్నారని తెలిపారు. ప్రధా ని జన్ ధన్ ఖాతాలు తెరిపించి బ్యాంకులకు చేరువ చేశారని.. దిక్కు లేని వారికి మోదీ దిక్కయ్యారని చెప్పుకొచ్చారు. 4 కోట్ల మందికి ఆవాసం నిర్మించారన్నారు. మరుగుదొడ్లు నిర్మించడంతో పాటు.. అనేక కార్యక్రమాలు తీసుకువచ్చారని ఎంపీ పేర్కొన్నారు.



## ఐఏఎస్ స్మితా సబర్వాల్‌కు హైకోర్టులో ఊరట

2లో..

ప్రస్తుతం రాష్ట్రంలో చర్చనీయాంశంగా మారిన ఘోష్ కమిషన్ నివేదికపై పలువురు ఇప్పటికే కోర్టు మెట్లు ఎక్కారు. ఈనేపథ్యంలో సీనియర్ ఐఏఎస్ అధికారిణి స్మితాసబర్వాల్ హైకోర్టును ఆశ్రయించగా ఘోష్ కమిషన్ నివేదిక ఆధారంగా ఆమెపై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని న్యాయస్థానం ఆదేశాలు జారీచేసింది.



## దేశాభివృద్ధికి జాతీయ రహదారుల పాత్ర కీలకం

- రూ.30 వేల కోట్లతో రోడ్ల నిర్మాణానికి కేంద్రం ఆమోదం
- రాష్ట్రంలో రూ. 550 కోట్లతో నూతన రహదారుల నిర్మాణం
- రూ.860 కోట్లతో 422 కి.మీ. రోడ్లను రాష్ట్రానికి మంజూరు
- కేంద్రమంత్రి గడ్కరీతో రహదారులపై చర్చ
- మీడియా సమావేశంలో వెల్లడించిన కిషన్ రెడ్డి
- కాంగ్రెస్, బిఆర్ఎస్‌లకు బిజెపి ఫోబియా పట్టుకుందని విమర్శలు

6లో..

## అల్పపీడన ప్రభావంతో మళ్లీ వర్షాలు

రాగల ఐదురోజులు భారీ నుంచి అతిభారీ వర్షాలు

వార్త 2లో





## స్థానిక సంస్థల ఎన్నికలంటే కాంగ్రెస్‌కు జంకు

వివరాలు 2లో

- ప్రభుత్వ పాలనలో ఏం చేయాలో అర్థం కానీ కన్ఫ్యూజన్
- డబ్బులు లేవని సంక్షేమ పథకాలు ఇవ్వలేని దుస్థితి
- ఎంపీ రఘునందన్‌రావు

# దేశ రక్షణ రంగాన్ని మరింత బలోపేతం చేస్తాం

'మన సైన్యం స్వయం సమృద్ధిని సాధించాలి

ప్రతి ఉత్పత్తి 'మేడ్ ఇన్ ఇండియా'గా ఉండాలి

దీనికి మద్దతుగా ఉత్తర్ ప్రదేశ్ కీలకపాత్ర

ప్రధాని మోదీ

న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి

ఉత్తర్ ప్రదేశ్‌లో భారత రక్షణరంగ ఉత్పత్తుల్ని మరింత బలోపేతం చేస్తూ రైఫిల్స్ తయారీ త్వరలో ప్రారంభం కానుందని ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించారు. గురువారం ఉత్తర్ ప్రదేశ్ లోని నోయిడాలో నిర్వహిస్తున్న అంతర్జాతీయ వాణిజ్య ప్రదర్శన సందర్భంగా మాట్లాడిన మోదీ.. భారత సైన్యం స్వయం సమృద్ధి (ఆత్మనిర్భర్) లక్ష్యంతో విదేశీ ఉత్పత్తులపై ఆధారపడటాన్ని తగ్గించాలని కోరుకుంటున్నట్టు చెప్పారు. 'మన సైన్యం స్వయం సమృద్ధిని సాధించాలని, విదేశీ మూలాలపై ఆధారపడటాన్ని తగ్గించాలని ఆశిస్తోంది. ఈ లక్ష్యానికి, భారతదేశంలో బలమైన రక్షణ మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడానికి మేము కట్టుబడి ఉన్నాం. ప్రతి ఉత్పత్తి 'మేడ్ ఇన్ ఇండియా'గా ఉండాలని నొక్కి చెబుతున్నాం. దీనికి మద్దతుగా, ఉత్తర్ ప్రదేశ్ కీలకపాత్ర పోషిస్తోంది. రష్యా సహాయంతో ఏర్పాటు చేసిన ఫ్యాక్టరీలో రైఫిల్స్ తయారీ త్వరలో ప్రారంభం కానుంది' అని పీఎం మోదీ చెప్పారు. ఉత్తర్ ప్రదేశ్‌లో డిఫెన్స్ కారిడార్ అభివృద్ధి చేస్తున్నామని.. ఇక్కడ బ్రహ్మోస్ మిస్సైళ్లు, ఇతర ఆయుధ వ్యవస్థల తయారీ ఇప్పటికే జరుగుతోందని మోదీ చెప్పారు. ఇందులో భాగంగానే, 'అల్టిమేట్ సోర్సింగ్ బిగిన్స్ హియర్' అనే థీమ్‌తో సెప్టెంబర్ 25 నుంచి 29 వరకు ఈ ప్రదర్శన జరుగుతుందని తెలిపారు. ఇది ఆవిష్కరణ, సమైక్యత, అంతర్జాతీయీకరణపై దృష్టిపెడుతూ.. విదేశీ కొనుగోలుదారులు, దేశీయ కొనుగోలుదారులను ఆకర్షిస్తుందని పేర్కొన్నారు. రాష్ట్రంలోని వైవిధ్యమైన, ఆధునిక పరిశ్రమలు, కొత్త ఆర్థికవ్యవస్థలను సృష్టించబోతున్నాయని మోదీ అన్నారు. ఈ అభివృద్ధి భారత రక్షణ రంగంలో స్వదేశీ తత్వాన్ని బలపరుస్తూ, ఉత్తర్ ప్రదేశ్‌ను డిఫెన్స్ హబ్‌గా మార్చనుందని ప్రధాని చెప్పారు. దేశ ఆర్థిక, రక్షణ లక్ష్యాలకు ఇది మరో మైలురాయిగా మోదీ అభివర్ణించారు.

# ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించిన నాగార్జున

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

దేశ రాజధాని ఢిల్లీ హైకోర్టును టాలీవుడ్ ప్రముఖ నటుడు, హీరో అక్కినేని నాగార్జున ఆశ్రయించారు. తన అనుమతి లేకుండా.. తన ఫోటోతోపాటు తన పేరును వాడుకోకుండ నిషేధం విధించాలంటూ ఢిల్లీ హైకోర్టులో హీరో నాగార్జున పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను గురువారం జస్టిస్ తేజస్ కారియా విచారించారు. పర్సనాల్టీ రైట్స్ కోసం గతంలో బాలీవుడ్ హీరోహీరోయిన్లు అమితాబ్ బచ్చన్, ఐశ్వర్య, అభిషేక్ బచ్చన్, అనిల్ కపూర్ తదితరులు ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. సినీనటుల అనుమతి లేకుండా వారి పేరును వాడుకోవద్దంటూ గతంలో ఢిల్లీ హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో హీరో నాగార్జున ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు.

# కాంగ్రెస్ పాలనలో ఏ ఒక్కరూ సంతోషంగా లేరు

అంగన్‌వాడీల పట్ల కర్కశంగా ఉండటం కరెక్టు కాదు

మాజీ మంత్రి హరీశ్‌రావు

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

అనేక అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ పార్టీ అందరినీ నట్టేట ముంచుతుందని మాజీ మంత్రి హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తంచేశారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతున్న అంగన్‌వాడీ టీచర్లపై రేవంత్ ప్రభుత్వం కర్కశంగా వ్యవహరిస్తుండటం పట్ల ధ్వజమెత్తారు. తమ సమస్యల పరిష్కారం కోసం ఛలో సెక్రెటేరియట్ పిలుపునిచ్చిన అంగన్‌వాడీల పట్ల ప్రభుత్వం పోలీసులను ప్రయోగించి, కర్కషంగా వ్యవహరించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం అని ఆయన పేర్కొన్నారు. మహిళలను కోటీశ్వరులుగా చేస్తామంటూ బీరాలు పలికిన రేవంత్ రెడ్డి, రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడిక్కడ అరెస్టులు చేసి పోలీసు స్టేషన్లకు తరలించడం సిగ్గుచేటు. ఇందిరమ్మ రాజ్యంలో మహిళా ఉద్యోగులకు గౌరవం లేదా? గుర్తింపు లేదా? ప్రజా పాలన అని రాక్షస పాలన కొనసాగిస్తారా? ఆడబిడ్డలకు బతుకమ్మ పండుగ సంబురం లేకుండా చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వారి ఉసురు తగులుతుంది అని దుయ్యబట్టారు. అంగన్‌వాడీల సేవలను గుర్తించిన కేసీఆర్ వారు వర్కర్లు కాదని, అంగన్‌వాడీ టీచర్లు అని పోస్టును ఉన్నతీకరించారు. వారి గౌరవాన్ని పెంచారు. 2014 నాటికి అంగన్‌వాడీ టీచర్లకు కేవలం రూ.4,200, వారి సహాయకులకు రూ.2,200 వేతనం లభించేది. కానీ బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక అంగన్‌వాడీ టీచర్ల వేతనాన్ని రూ.13,650లకు, మినీ అంగన్ వాడీ టీచర్ల వేతనాన్ని రూ.7,800లకు, అంగన్ వాడీ హెల్పర్ల వేతనాన్ని రూ.7,800 లకు పెంచి దేశంలోనే అత్యధికంగా చెల్లించారు అని హరీశ్‌రావు గుర్తు చేశారు. అభయహస్తం పేరిట ఇచ్చిన ఎన్నికల మేనిఫెస్టోలో అంగన్‌వాడీ టీచర్ల వేతనాన్ని 18,000లకు పెంచుతామని, ఈపీఎఫ్ పరిధిలోకి తీసుకువచ్చి ఉద్యోగ భద్రత కల్పిస్తామని ప్రకటించారు. మాయ మాటలు చెప్పి, 22 నెలలు గడుస్తున్నా ఇచ్చిన హామీకి అతీ లేదు, గతీ లేదు. మహాలక్ష్మి పేరిట మీరు అమలు చేస్తున్న ఉచిత బస్సుల్లోనే జిల్లాల నుంచి సచివాలయం వద్దకు వచ్చి మిమ్మల్ని నిలదీస్తున్నారు. మీ మోసపూరిత వైఖరి పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అరెస్టులు చేసిన అంగన్ వాడీలను వెంటనే విడుదల చేయాలని, ఎన్నికల మేనిఫెస్టోలో వారికి ఇచ్చిన హామీలు నెరవేర్చాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నాం అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# బీఆర్ఎస్‌కు నూకలు చెల్లాయి

వాటాల తేడాలు రావడంతోనే కేసీఆర్ కుటుంబంలో కల్లోలం

ఆ పార్టీని నమ్మే పరిస్థితుల్లో ప్రజలు లేరు

టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్

న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి

బీఆర్ఎస్ పార్టీకి రాష్ట్రంలో నూకలు చెల్లాయని, ఆ పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ విమర్శించారు. వచ్చే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజార్టీతో గెలవడం తథ్యమని ఆశాభావం వ్యక్తంచేశారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణను వంతులవారీగా పంచుకున్నారని.. ఇప్పుడు వాటాల దగ్గర తేడా రావడంతో కొట్టుకుంటున్నారని ఎద్దేవా చేశారు. జూబ్లీహిల్స్‌లో ఒక్క సామాజికవర్గానికే కాకుండా అందరికీ సంక్షేమం, అభివృద్ధి అమలు చేస్తున్నామని తెలిపారు. జూబ్లీహిల్స్ ఎన్నికపై సర్వేలు చేస్తున్నామని.. సర్వేలో ఎవరూ ముందుంటే వారికే సీటు ఇస్తామని క్లారిటీ ఇచ్చారు. జూబ్లీహిల్స్ ఎన్నికలో గెలిచే వారికి సీటు ఇస్తామని స్పష్టం చేశారు. ఏడాది కాంగ్రెస్ పాలనలో తెలంగాణ రాష్ట్రాన్ని ఎంతగానో అభివృద్ధి చేశామని చెప్పుకొచ్చారు. గురువారం ఢిల్లీలో మీడియాతో చిట్‌చాట్ చేశారు మహేష్ కుమార్ గౌడ్. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో చాలామంది రేసులో ఉన్నారని చెప్పుకొచ్చారు. సీఎన్ రెడ్డి, బాబా ఫసియుద్దీన్, నవీన్ యాదవ్ , బొంతు రామ్మోహన్‌లతో సహ పలువురు జూబ్లీహిల్స్ టికెట్ అడుగుతున్నారని గుర్తుచేశారు. స్థానికులకు జూబ్లీహిల్స్ టికెట్ ఇవ్వాలనే డిమాండ్ ఉందని తెలిపారు. మంత్రుల కమిటీ, సర్వే ఫలితాల ఆధారంగా నిర్ణయాలు ఉంటాయని పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ కూడా కాంగ్రెస్ ఖాతాలోకే వస్తోందని చెప్పుకొచ్చారు. గతంలో కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచిందని గుర్తుచేశారు. గాంధీ భవన్‌లో మంత్రుల ముఖాముఖి కార్యక్రమం చాలా బాగా జరుగుతోందని చెప్పుకొచ్చారు. గురువారం మధ్యాహ్నం మూడు గంటలకు ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ అధ్యక్షతన తెలంగాణ డీసీసీల అంశంపై సమావేశం నిర్వహిస్తామని వెల్లడించారు. రాహుల్ గాంధీ అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి ఏఐసీసీ కొత్తగా ఎంపిక చేసిన 22 మంది అబ్జర్వర్లు హాజరవుతారని తెలిపారు. అక్టోబర్ 4వ తేదీన 22 మంది అబ్జర్వర్లు తెలంగాణలో పర్యటిస్తారని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. హైడ్రాతో సామాన్యుడికి ఇబ్బంది లేదు. కబ్జా చేసిన వారికే హైడ్రాతో ఇబ్బందులు. ప్రభుత్వ భూమి పోకుండా ఉండేలా హైడ్రా పని చేస్తుంది. సీఎం రేవంత్ రెడ్డి అన్న తిరుపతి రెడ్డి ఇల్లు హైడ్రా కూలగొట్టడానికి వెళ్లింది, కానీ కోర్టు ఆర్డర్ స్థానికులు తీసుకొచ్చారు ఆగిపోయింది. తన, మన భేదం లేకుండా హైడ్రా పని చేస్తోంది. పీసీసీ పాదయాత్ర సీఎం రేవంత్ రెడ్డికి, ఇన్‌చార్జ్ మీనాక్షి నటారాజన్‌కి తెలియకుండా చేశారని కొందరు గతంలో ఆరోపణలు చేశారు. బీఆర్ఎస్ పార్టీ నాలుగు ముక్కలు అయింది. బీఆర్ఎస్ మళ్లీ పునర్జీవం పోసుకోదు. ఏం చూసి బీఆర్ఎస్‌ను ప్రజలు ఆదరిస్తారు. కేసీఆర్ ఫామ్ హౌస్‌కే పరిమితం అయ్యారు. బీసీ రిజర్వేషన్లపై చిత్తశుద్ధి బీజేపీ నాయకులకు ఉంటే ఒక్కరోజులో బీసీ బిల్లుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలపొచ్చు ' అని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. గత కేసీఆర్ ప్రభుత్వంలో జరిగిన అవినీతి అన్నిటిపైన సీబీఐ విచారణ జరిపితే బాగుంటుంది. కవితది ఆస్తుల పంచాయితీ. కాంగ్రెస్‌తో కవితకు ఏలాంటి సంబంధం లేదు. కవితకు ప్రజల్లో ఏం ఇమేజ్ ఉంది ?. దోపిడీ చేసిన వారిని ప్రజలు ఎందుకు ఆదరిస్తారు. ఫోన్ ట్యాపింగ్ పెద్ద కేసు, అందరి వాయిస్‌లు రికార్డు చేశారు. నాది, రేవంత్‌రెడ్డిది రెండున్నరేళ్ల నుంచి గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఫోన్ ట్యాపింగ్ చేసింది. నేను వాడిన జియో సిమ్ కార్డు నెంబర్ జియోసంస్థకు గత కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చింది. జియో సంస్థకు రాసిన లేఖ కూడా దొరికింది. ఫోన్ ట్యాపింగ్ చేసి కేసీఆర్, కేటీఆర్ వ్యూహ రచన చేసి గత ఎన్నికల్లో గెలిచారు. ఫార్ములా ఈ కారు రేసు కేసులో కేటీఆర్ అరెస్ట్ తప్పదు.. క్లియర్ ఆధారాలు ఉన్నాయి' అని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

# ఐఏఎస్ స్మితాసబర్వాల్‌కు హైకోర్టులో ఊరట

ఘోష్ నివేదిక ఆధారంగా చర్యలు తీసుకోవద్దని ఆదేశం

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

ప్రస్తుతం రాష్ట్రంలో చర్చనీయాంశంగా మారిన ఘోష్ కమిషన్ నివేదికపై పలువురు ఇప్పటికే కోర్టు మెట్లు ఎక్కారు. ఈనేపథ్యంలో సీనియర్ ఐఏఎస్ అధికారిణి స్మితాసబర్వాల్ హైకోర్టును ఆశ్రయించగా ఘోష్ కమిషన్ నివేదిక ఆధారంగా ఆమెపై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని న్యాయస్థానం ఆదేశాలు జారీచేసింది. కాళేశ్వరం ప్రాజెక్టుపై ఘోష్ కమిషన్ విచారణ జరిపి ప్రభుత్వానికి సమర్పించిన నివేదిక అమలును నిలిపివేయాలంటూ స్మితా సభర్వాల్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఈ పిటిషన్‌పై వాదనలు విన్న ధర్మాసనం.. నివేదిక ఆధారంగా ఆమెపై చర్యలు తీసుకోవద్దని ప్రభుత్వానికి స్పష్టం చేసింది. ఘోష్ కమిషన్ ఆధారంగా చర్యలు తీసుకోవద్దు.. స్మితా సభర్వాల్‌కు హైకోర్టులో ఊరట సీనియర్ ఐఏఎస్ అధికారిణి స్మితా సబర్వాల్‌కు హైకోర్టులో ఊరట లభించింది. ఘోష్ కమిషన్ నివేదిక ఆధారంగా ఆమెపై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని న్యాయస్థానం ఆదేశాలు జారీచేసింది. కాళేశ్వరం ప్రాజెక్టుపై ఘోష్ కమిషన్ విచారణ జరిపి ప్రభుత్వానికి సమర్పించిన నివేదిక అమలును నిలిపివేయాలంటూ స్మితా సభర్వాల్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఈ పిటిషన్‌పై వాదనలు విన్న ధర్మాసనం.. నివేదిక ఆధారంగా ఆమెపై చర్యలు తీసుకోవద్దని ప్రభుత్వానికి స్పష్టం చేసింది. స్మితా సభర్వాల్ గత ప్రభుత్వ హయాంలో సీఎంవోలో అదనపు కార్యదర్శిగా పనిచేశారు. ఘోష్ కమిషన్ రిపోర్టు ఆధారంగా తనపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా రాష్ట్ర ప్రభుత్వానికి మధ్యంతర ఆదేశాలివ్వాలని కోరారు. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ తనను సాక్షిగా పిలిచిందని, అయితే తనపై ఆరోపణలు చేసే ముందు చట్టప్రకారం ఎలాంటి నోటీసులు ఇవ్వలేదని తెలిపారు. విచారణ కమిషన్ చట్టం-1952లోని 8బీ, 8సీ సెక్షన్ల ప్రకారం నోటీసు ఇచ్చి వివరణ తీసుకోవాలన్న నిబంధనలను కమిషన్ అమలు చేయలేదని పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, రాష్ట్ర ప్రభుత్వ అధికారిగా ఆ నిర్మాణ పురోగతిని సమీక్షించానని తెలిపారు. సీఎంవో ప్రత్యేక కార్యదర్శి హోదాలో మూడు బ్యారేజీల నిర్మాణ స్థలాలను కూడా సందర్శించినట్టుగా కమిషన్ నివేదికలో ఉన్నదని పేర్కొన్నారు. మేడిగడ్డ, అ న్నారం, సుందిల్ల బ్యారేజీల నిర్మాణానికి పరిపాలనా అనుమతి, ఆమోదాల మంజూరులో తన ప్రమేయం లేదని తెలిపారు. తనకు వ్యతిరేకంగా వాంగ్మూలం ఇచ్చిన సాక్షులను విచారించే అవకాశం కూడా కల్పించకపోవడం చట్ట వ్యతిరేకమని ప్రకటించాలని కోరారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో తన పాత్ర ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలకు లోబడి ఉన్నదని తెలిపారు. క్యాబినెట్ ఎదుట ఫైళ్లు ఉంచలేదు కాబట్టి చర్యలు తీసుకోవాలని కమిషన్ పేర్కొనడం చెల్లదని తెలిపారు. కమిషన్ నివేదిక ఆధారంగా చర్యలు తీసుకుంటే తన ప్రతిష్ఠకు భంగం వాటిల్లుతుందని తెలిపారు. నివేదిక రద్దు చేయాలనని, తుది ఉత్తర్వులు వెలువరించే వరకు నివేదిక అమలును నిలిపివేస్తూ మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు.

# స్థానిక సంస్థల ఎన్నికలంటే కాంగ్రెస్‌కు జంకు

ప్రభుత్వ పాలనలో ఏం చేయాలో అర్థం కానీ కన్ఫ్యూజన్

డబ్బులు లేవని సంక్షేమ పథకాలు ఇవ్వలేని దుస్థితి

ఎంపీ రఘునందన్‌రావు

హైదరాబాద్ అక్షరకలం ప్రతినిధి

స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలంటే కాంగ్రెస్ పార్టీ జంకుతుందని ఎంపీ రఘునందన్‌రావు విమర్శించారు. 20నెలల కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ఏం చేయాలో అర్థం కానీ కన్ఫ్యూజన్‌లో ఉందని ఎద్దేవా చేశారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అసమర్థతను, అవినీతిని, కుటుంబ పాలనను ఎండగడుతామని కాంగ్రెస్ చెప్పి అధికారంలోకి వచ్చిందని.. కానీ ఏం చేస్తోందని ప్రశ్నల వర్షం కురిపించారు. లక్ష కోట్లు కేసీఆర్ కుటుంబం నుంచి కక్కించి పేద ప్రజలకు అందిస్తామని కాంగ్రెస్ చెప్పలేదా అని ప్రశ్నించారు. నేడు డబ్బులు లేవని సంక్షేమ పథకాలు ఇవ్వలేని దుస్థితికి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం చేరిందని ఆరోపించారు. పదేళ్లు బీఆర్ఎస్ పాలనలో దోసుకున్న సొమ్ముతో కొందరు ఆగడం లేదని మండిపడ్డారు ఎంపీ రఘునందన్ రావు. బీఆర్ఎస్ నేతలు మీడియాను మేనేజ్ చేసి నోటికి వచ్చింది మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. గురువారం సిద్దిపేట జిల్లా బీజేపీ కార్యాలయంలో పండిట్ దీన్‌దయాల్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మీడియాతో రఘునందన్ రావు మాట్లాడారు. వర్షాలు బాగా కురిశాయని.. ఒక దశలో వానలు ఆగాలని అన్నదాతలు కోరుతున్నారని చెప్పుకొచ్చారు. ప్రకృతి, పర్యావరణం ప్రకోపిస్తోందని తెలిపారు. మనుషుల ప్రవర్తన మారి మంచి బుద్ధి ప్రసాదించాలని నవరాత్రుల సందర్భంగా కనక దుర్గమ్మను కోరుకున్నానని పేర్కొన్నారు. దేశంలో జాతీయ రహదారులు తప్పా మిగతా రహదారులపై కనీసం కారు వెళ్లే పరిస్థితి లేదని తెలిపారు ఎంపీ రఘునందన్ రావు. నెల రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల వల్ల రోడ్లు గుంతల మయంగా మారాయని వెల్లడించారు. దసరా సెలవులను ఉపాధ్యాయులు రద్దు చేసుకొని ఉద్యోగం చేయాలనే విధంగా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఎందుకు ఒత్తిడి చేస్తోందని ప్రశ్నించారు. దసరా సెలవుల కోసం ఊరు వెళ్లిన ఉపాధ్యాయులను ఉద్యోగం చేయాలని ఎందుకు అధికారులు కోరుతున్నారని నిలదీశారు. 42శాతం బీసీ రిజర్వేషన్లు ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం చెబుతోందని.. ఇప్పటికీ కూడా అందుకు సంబంధించిన జీవో ఎందుకు పాస్ చేయలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. ఈ జీవోపై ఎవరూ కోర్టుకి వెళ్తారో తెల్వని పరిస్థితిలో ఉద్యోగులను దసరా సెలవుల్లో కూడా పని చేయించడం సరికాదని చెప్పుకొచ్చారు. దసరా సెలవుల్లో కూడా ఉద్యోగులతో ప్రభుత్వం పని చేయిస్తోందని.. ఈ ఆలోచనను విరమించుకోవాలని కోరారు. తెలంగాణలో ఆడబిడ్డలకు ఎంతో ఇష్టమైన పెద్ద పండగ బతుకమ్మ, టీచర్లలో ఎక్కువ మంది మహిళలు ఉంటారని చెప్పుకొచ్చారు. దసరా సెలవుల్లో కూడా ఉపాధ్యాయులు పనిచేసే విధంగా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం చేసిన ఆలోచనను మరోసారి పునరాలోచన చేయాలని రఘునందన్ రావు సూచించారు.

కొంపెల్లి వెంకట్‌గౌడ్ మృతి పట్ల కేసీఆర్ సంతాపం

హైదరాబాద్,

తెలంగాణ సామాజిక చారిత్రక సాహితీవేత్త, ప్రముఖ రచయిత కొంపెల్లి వెంకట్ గౌడ్ మరణం సాహితి లోకానికి ఎంతో తీరని లోటని మాజీ సీఎం కేసీఆర్ అన్నారు. బీఆర్ఎస్ పార్టీ తరుపున ఆయన సంతాపం ప్రకటించారు. ప్రొఫెసర్ జయశంకర్ గారితో సంభాషణ, వొడువని ముచ్చట, పుస్తకం ద్వారా తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అనుసరించాల్సిన రాజకీయ భావజాలాన్ని వ్యాప్తిచేసిన ఉద్యమ రచయిత కొంపెల్లి అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న చరిత్రను రికార్డుచేసి వెలుగులోకి తెచ్చి, బీసీల రాజకీయ చైతన్యం కోసం పాటుపడిన ఘనత కొంపెల్లిదేనని.. వారితో తనకున్న అనుబంధాన్ని కేసీఆర్ గుర్తు చేసుకున్నారు. తెలంగాణవాదిగా, బహుజన వర్గాల అభ్యున్నతిని కాంక్షిస్తూ పలు రచనలు చేసిన వెంకట్ గౌడ్ అకాల మృతి తెలంగాణ సాహితీ లోకానికి తీరని లోటని విచారం వ్యక్తం చేశారు. వారి మరణంతో శోకతప్తులైన కుటుంబ సభ్యులు మిత్రులకు కేసీఆర్ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# అల్పపీడన ప్రభావంతో మళ్లీ వర్షాలు

రాగల ఐదురోజులు భారీ నుంచి అతిభారీ వర్షాలు

హైదరాబాద్ వాతావరణకేంద్రం హెచ్చరిక

ములుగు జిల్లాలో ఎడతెరిపి లేకుండా వాన

హైదరాబాద్,

తెలంగాణలో రాగల ఐదురోజులు భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈశాన్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కొనసాగుతుందని.. దానికి అనుబంధంగా ఉపరితల ఆవర్తనం సగటున సముద్రమట్టానికి 5.8 కిలోమీటర్ల వరకు విస్తరించిందని ఉందని పేర్కొంది. రాగల 24గంటల్లో పశ్చిమ-వాయువ్య దిశగా వాయువ్య బంగాళాఖాతం వైపు కదిలే అవకాశం ఉందని తెలిపింది. తూర్పు-మధ్య దానికి ఆనుకొని ఉన్న ఉత్తర బంగాళాఖాతం మీదుగా మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని తెలిపింది. 26వ తేదీ వరకు పశ్చిమ-మధ్య బంగాళాఖాతం, దక్షిణ ఒడిశా-ఉత్తరాంధ్ర తీర ప్రాంతాల్లో వాయుగుండంగా బలపడే అవకాశం ఉందని పేర్కొంది. 27వ తేదీ నాటికి తీరం దాటే అవకాశం ఉందని తెలిపింది. ఏపీ, తెలంగాణ మీదుగా సముద్రమట్టానికి ఉపరితల ఆవర్తనం కొనసాగుతుందని పేర్కొంది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ జిల్లాల్లో అక్కడక్కడ భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల్లో భారీ వర్షాలు పడే సూచనలున్నాయని వివరించింది. శుక్రవారం నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్, వరంగల్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి జిల్లాల్లో అక్కడక్కడ భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, కరీంనగర్, పెద్దపల్లి, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, నారాయణపేట, నారాయణపేట జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఆరెంజ్, ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. అలాగే, శని-ఆదివారాల్లోనూ పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ హెచ్చరించింది. ఇదిలావుంటే ములుగు జిల్లాల్లో వర్షం దంచి కొట్టింది. గురువారం తెల్లవారుజాము నుంచి ఎడతెరిపి లేకుండా వాన పడుతున్నది. జిల్లాలోని వెంకటాపురం, వాజేడు, మంగపేట, ఏటూరు నాగారం, తాడ్వాయి, ములుగు, గోవిందరావుపేట, మల్లంపల్లి మండలాల్లో ఆగకుండా వాన కురిసింది. దీంతో వాగులు వంకలు ఉధృతంగా ప్రవహిస్తున్నారు. లోతట్టు- ప్రాంతాలు జలమయ మయ్యాయి. పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి ఒక మోస్తారు వానలు పడుతాయని తెలిపింది. 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడుతుందని పేర్కొంది. శుక్రవారం ఆదిలాబాద్, కుమ్రం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాద్, వరంగల్, హనుమకొండ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. ఇక శనివారం భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు- తెలిపింది. నిర్మల్, నిజామాబాద్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురుస్తాయని వెల్లడించింది. ఈ జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది.

# యధాతథంగా ఇసుక వ్యాపారం

### దాడులకు చలించని అక్రమార్కులు



**ఆదిలాబాద్**

ఇసుకకు ప్రస్తుతం డిమాండ్ పెరగడంతో వ్యాపారు లకు కాసులు కురిపిస్తున్నాయి. గ్రామాలలోని ప్రతి ఒక్కరూ ట్రాక్టర్‌ను కొనుగోలు చేసి ఇసుక దందాను ఎంచుకుంటున్నారు. ఇసుక రవాణాను అధికారులు చూసిచూడనట్లుగా వ్యవహరించడంతో అక్రమ వ్యాపారులు జోరుగా ఇసుక తరలిస్తూ నిల్వ చేసుకుంటున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినా దందా మాత్రం ఆగడం లేదన్న విమర్శలు ఉన్నాయి. ఎటువంటి డబ్బులు చెల్లించకుండా ఇసుకను తోడుకుని అమ్ముకోవడంతో వ్యాపారులకు కాసుల వర్షం కురుస్తుంది. ప్రస్తుతం వరదనీరు గంగలోకి రావడంతో ఇసుక తీసే వీలులేక ప్రస్తుతం తాంసి(కె) నుంచి పిప్పల్‌కోటి మీదుగా కప్పర్ల, బండల్‌నాగాపూర్, పొచ్చేర, లేకపోతే సావర్గాం, జంధాపూర్ గ్రామాల మీదుగా జిల్లా కేంద్రానికి ఇసుకను తరలిస్తున్నారు. తాంసి(కె) వద్ద గంగాలోని ఇసుక బాగుండడంతో భారీ రేటు కూడా పలుకడంతో ట్రాక్టర్‌ల యాజమానులు, వ్యాపారులు పెన్‌గంగ నది నుంచి ఇసుకను యథేచ్ఛగా తరలిస్తున్నారు. రోజుకు ట్రాక్టర్ ద్వారా ఒక్కో ట్రాక్టర్ ద్వారా రెండు ట్రిప్పుల ఇసుకను తరలిస్తున్నారు. ఒక్కో ట్రాక్టర్ ట్రింపు ఇసుకను రూ.3 నుంచి నాలుగు వేలకు విక్రయిస్తున్నారు. ఇలా నిత్యం పదుల సంఖ్యలో ట్రాక్టర్లలో ఇసుకను తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. పెన్‌గంగ నుంచి ఇసుకను నిబంధనలకు విరుద్ధంగా రవాణా చేస్తే కేసులు నమోదు చేసి వాహనాలు సీజ్ చేస్తామని అధికారులు హెచ్చరిస్తున్నా ఫలితం కానరావడం లేదు. గ్రామాలలో స్థానికంగా ఉన్న చిన్నచిన్న అవసరాల మేరకు ఇసుకను వాడుకునేందుకు ఇచ్చిన అవకాశాన్ని దర్వినియోగం చేస్తూ కాంట్రాక్టర్‌లకు, ఇతర అవసరాలకు ఇసుకను రవాణా చేస్తూ కాసులు సంపాదించుకుంటున్నారు. ఇసుక అక్రమ రవాణాను అరికట్టేందుకు సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాలి. సంబంధిత అధికారుల పర్యవేక్షణ కొరవడంతో ఇసుకు పెన్‌గంగా నది నుంచి యథేచ్ఛగా తరలిస్తున్నారు. ఇసుక తరలిస్తూ ట్రాక్టర్‌లు పట్టుబడితే నామమాత్రంగా జరిమానా విధిస్తూ చూసిచూడనట్లు వ్యవహరించడంతో ఇసుక వ్యాపారులు తమ పంథాను మార్చుకోకుండా ఇసుకను తరలిస్తున్నారు. పెన్‌గంగా నదితీరం నుంచి గంగాపై భాగంలో ఇసుకను రవాణా చేసే వ్యాపారులు ఇసుక డంప్పులను ఏర్పాటు చేసి ఇసుకను నిల్వ చేసుకుంటున్నారు. పెన్‌గంగా నది నుంచి నిత్యం పదుల సంఖ్యలో ట్రాక్టర్‌లలో ఇసుకను తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్న వ్యాపారులు ఇసుక కొరతను సృష్టించి అధిక ధరలకు విక్రయిస్తున్నారు. వర్షాకాలం పెన్‌గంగా నదిలోకి వరదనీరు చేరితే ఇసుక తీసే అవకాశం ఉండదు.. ప్రస్తుతం గంగలో నుంచి కూలీల ద్వారా ఇసుకను తీసుకువచ్చి గంగనది తీరంలో మైదాన ప్రాంతంలో డంపులను ఏర్పాటు చేస్తున్నారు. దీంతో ఇసుక వ్యాపారం జోరుగా సాగుతోంది. ఇసుకను అక్రమంగా తరలిస్తూ వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారు. పట్టించుకోవాల్సిన అధికారులు ఆ వైపుగా చూడకపోవడంతో అక్రమార్కులు యథేచ్ఛగా ఇసుకను తరలిస్తున్నారు. వర్షాకాలం ప్రారంభమైనప్పటికీ పెన్‌గంగాను తోడేయం మానడం లేదు.

# ఉల్లిధరలతో కర్నూలు రైతు దిగాలి

### సాగు పెరిగినా..దక్కని గిట్టుబాటు ధరలు

**కర్నూలు,**

రాష్ట్రంలో ఉల్లి ఘాటు క్రమంగా పెరగాల్సిన ప్రస్తుత సీజన్‌లో రైతులు దిగాలు పడ్డారు. ధరలతో సామాన్యులు బెంబేలెత్తుతున్నా, రైతులకు మాత్రం గిట్టుబాటు కావడం లేదు. 1200కు క్వింటా అని ప్రభుత్వం చెప్పినా ఆ ధరలు కూడా రావడం లేదంటున్నారు. గత కొన్ని రోజులుగా ధరలు పతనం అవుతున్నాయి. ఇటీవల 25 రూపాయలు ఉన్న ధరలు ఏకంగా పడిపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇటీవలి వర్షాల కారణంగా ఉల్లి సరఫరా ఆగిపోయిందని అంటున్నారు. గతేడాదితో పోలిస్తే మార్కెట్‌లకు 4-5 వేల క్వింటాళ్ల మేర సరఫరా తగ్గిపోయింది. అయినా రైతులకు మాత్రం ధరలు దక్కడం లేదు. దీంతో హోల్‌సేల్ ధరే కిలో రూ. 20 నుంచి 25కి చేరింది. కర్నూలు జిల్లాలో మార్కెట్‌లోకి ఉల్లి ఈ యేడు భారీగా చేరింది. వర్షాల పరిస్థితుల కారణంగా ఉల్లి సాగు అనుకున్నంత జరిగినా ధరలు మాత్రం పెరగడం లేదని అంటున్నారు. పొరుగు రాష్ట్రాల్లో ఇటీవలి వర్షాలు, వరదల కారణంగా దిగుబడి తగ్గడంతో ధర కొండెక్కుతుందని భావించారు. దీంతో ఇక్కడి రైతులకు డిమాండ్ వస్తుందని భావించారు. ఈ యేడు దేశంలో ఉల్లి సాగు విపరీతంగాపెరగడంతో ధరలు దిగివచ్చాయి. కేవలం పది రోజుల వ్యవధిలోనే కిలో ఉల్లి ధర రూ. 10 నుంచి రూ. 15 వరకు మాత్రమే అమ్ముడువతోంది. ప్రస్తుతం బహిరంగ మార్కెట్‌లో 20 రూపాయలు పలుకుతుండగా ఇది మరింత పెరిగే అవకాశం లేదు. రాష్ట్రంలో ప్రధానంగా ఉల్లి సాగు గద్వాల, వనపర్తి, మహబూబ్‌నగర్, సంగారెడ్డి, మెదక్, రంగారెడ్డి, వికారాబాద్, కొంతమేర కామారెడ్డి, సిద్దిపేట జిల్లాల్లో సాగవుతుంది. రాష్ట్రం నుంచి వస్తున్న ఉల్లితో పూర్తిస్థాయిలో అవసరాలు తీరే అవకాశం లేకపోవడంతో పొరుగు రాష్ట్రాలపై ఆధారపడాల్సి వచ్చేది. సాధారణంగా రాష్ట్ర మార్కెట్‌లకు మహారాష్ట్రలోని షోలాపూర్, ఔరంగాబాద్, నాసిక్, కర్ణాటకలోని శివమొగ్గ, రాయచూర్ ప్రాంతాలు, మధ్యప్రదేశ్‌లోని భోపాల్ నుంచి దిగుమతులు ఉంటాయి. అలాగే ఏపీలోని కర్నూలు నుంచి కూడా ఉల్లి సరఫరా అవుతుంది. అయితే ఈ ఏడాది మహారాష్ట్ర, కర్ణాటకల్లో కురిసిన కుండపోత వర్షాలతో ఉల్లి సాగుకు భారీ నష్టం వాటిల్లింది. కానీ కర్నూలు రైతులు విపరీతంగా సాగు చేయడంతో దిగుబడులు పెరిగాయి. ప్రస్తుత పరిస్థితుల్లో ఉల్లి వ్యాపారులు నిల్వలు పెంచడంలేదు. మొత్తంగా దిగుబడులు పెంచిన కర్నూలు రైతులు ధరలు లేక డీలా పడ్డారు.



# శ్రీశైలం,సాగర్‌లకు పెరుగుతున్న పర్యాటకులు

### పూర్తిస్థాయికి రెండు జలాశయాలు ఆయకట్టు రైతుల్లో ఆనందం



**నాగార్జునసాగర్,**

నాగార్జునసాగర్‌కు ఇన్‌ఫ్లో కొనసాగుతుండగా ప్రాజెక్టు నిండుకుండలా దర్శనిమిస్తోంది. చాలాకాలం తరవాత మళ్లీ జలకళ సంతరించడంతో పర్యాటకుల రాక పెరిగింది. పూర్తిస్థాయి నీటిమట్టం చేరుకోవడంతో జలకళ సంతరించుకుంది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి మట్టం 590 అడుగులలు కాగా 587 అడుగుల వద్ద నిలకడగా ఉండేలా చూస్తున్నారు. దీంతో నిండుకుండ ను తలపిస్తోంది. నాగార్జునసాగర్ ప్రాజెక్టు దాదాపు పూర్తిస్థాయిలో నిండడంతో తిలకించేందుకు పర్యాటకులు పోటెత్తుతున్నారు. శ్రీశైలం జలాశయం కూడా నిండుకుండలా మారింది. ఎగువన వర్షాలతో మరింతగా వరదవచ్చి చేరుతోంది. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి విద్యార్థులు, ఉద్యోగులు, విదేశీయులు నందికొండకు తరలిరావడంతో లాంచీ స్టేషన్, బుద్ధవనం, నాగార్జునకొండ పరిసర ప్రాంతాలు పర్యాటకులతో కిటకిట లాడాయి. చాలా మంది పర్యాటకులు నాగార్జునకొండకు వెళ్లేందుకు ఆసక్తి కనబర్చగా అందుకు అనుగుణంగా తెలంగాణ టూరిజంశాఖ లాంచీలను నడిపించింది. నాగార్జునసాగర్ జలాశయం నీటిమట్టం గరిష్ట స్థాయికి చేరుకోవడం, ఉభయ రాష్ట్రాల తెలుగు ప్రజలకు ప్రయోజనం చేకూరనుంది. కృష్ణా పరివాహక ప్రాజెక్టులు అన్ని నిండుకుండలా మారి జలకళను సంతరించుకున్నాయి. నాగార్జునసాగర్ రిజర్వాయర్ గరిష్ట స్థాయికి చేరినందున ఆయకట్టు రైతులకు రెండు పంటలకు నీరందించే అవకాశం ఉంది. సాగర్ నిండడంతో రిజర్వాయర్ పరిధిలో మత్స్యకార్మిక కుటుంబాలు ఆనందం వ్యక్తం చేస్తున్నాయి. రిజర్వాయర్‌లోకి సమృద్ధిగా వచ్చి చేరిన కృష్ణమ్మ చూసి సంబుర పడుతున్నారు. సాగర్ లోతట్టు ప్రాంతాల్లో ఇతర ప్రాంతాల నుంచి వలసవచ్చి ఇక్కడ స్థిర నివాసం ఏర్పర్చుకున్న గంగపుత్రులతో పాటు, చేపల వృత్తే జీవనాధారంగా మత్స్యకారులు ఉత్సాహంగా చేపల వేటకు ఉపక్రమిస్తున్నారు. ఇరవైకి పైగా మర బోట్లు, పుట్టీలు ఉండగా వాటిల్లో చేపల వేటకు వెళ్తారు. కుటుంబ సభ్యులంతా ఇదే వృత్తిపై ఆధారపడి నిత్యం రూ.వేలల్లో ఆదాయం పొందుతారు. వేటాడిన చేపలు కేరళ, కోల్‌కత్తా తదితర ప్రాంతాలకు ఎగుమతి అవుతాయి. లోతట్టు ప్రాంతం వెంట జీవనం సాగిస్తున్న గిరిజనం సైతం చాలావరకు చేపల వేటను వృత్తిగా చేసుకుని బతుకుదెరువును సాగిస్తున్నది. ప్రభుత్వం వీరికి కూడా లైసెన్స్‌లు జారీచేసి ప్రభుత్వం పరంగా చేయూతనిస్తోంది. సాగర్ నిండటంతో గిరిజనులకు సైతం ఉపాధి మెండుగా కలుగుతున్నది. కృష్ణా నదిలో మత్స్యకారులు ఏడాదిలో 300 రోజులపాటు చేపల వేటను కొనసాగిస్తారు. గతకొంతకాలం చేపలవేటకు దూరమైన మత్స్యకారులు రిజర్వాయర్‌లోకి భారీగా వచ్చిన నీటితో తిరిగి చేపల వేటకు సన్నద్ధం అవుతున్నారు. తెలంగాణ ప్రభుత్వం గతేడాది రిజర్వాయర్‌లోకి భారీగా చేప పిల్లలను వదలడం.. అవి పెరిగి పెద్దవ్వడంతో పుష్కలంగా ఆదాయం వస్తుందని వారు చెబుతున్నారు.

# ఇంద్రకీలాద్రిపై శరన్నవరాత్రి

### కాత్యాయినీగా దర్శనమిచ్చిన అమ్మవారు

**విజయవాడ,**

దేవీ మహాత్మ్యంలో దుర్గామాత తొమ్మిది రూపాలలో ఒక రూపం కాత్యాయనీ దేవి. పురాణాల ప్రకారం ఈ అవతారం మహర్షి కాత్యాయనుడు చేసిన దీర్ఘ తపస్సు ఫలితంగా ప్రత్యక్షమైంది. అశుభశక్తుల వినాశనం, సత్యధర్మాల స్థాపన కోసం శక్తి స్వరూపిణి కాత్యాయనీ అవతరించింది. మహిషాసురుడు అనే రాక్షసుడు లోకాలను జయించి, దేవతలను తరిమికొట్టాడు. బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులు అతని మీద యుద్ధం చేయలేకపోయారు. అప్పుడు వారి శక్తులన్నిటినీ సమన్వయించి కాంతిరూపిణిగా కాత్యాయనీని సృష్టించారు. మహర్షి కాత్యాయనుని ఆశ్రమంలోనే ఆమె అవతరించిందని చెప్పబడుతుంది. అందువల్ల ఈ అవతారం కాత్యాయినీ అనే పేరుతో ప్రఖ్యాతి





పొందింది. పురాణ గాథల ప్రకారం కాత్యాయనీ దేవి సింహవాహనంపై ఆరూఢమై, చతుర్భుజాలతో, ఒక చేతిలో ఖడ్గం, మరొక చేతిలో త్రిశూలం, మూడో చేతిలో కమలం, నాలుగో చేతితో అభయముద్రలో భక్తులకు రక్షణ వాగ్దానం చేస్తుంది. ఆమె దివ్య కాంతి రాక్షససేనలను సమూలంగా నాశనం చేసి, మహిషాసురుని సంహరించింది. శారదా నవరాత్రుల్లో ఆరవ రోజున కాత్యాయనీ అమ్మవారిని పూజించడం ముఖ్యంగా సూచించబడింది. పురాణ వచనాల ప్రకారం ఆమెను ఆరాధించే వారు..అడ్డంకుల తొలగింపును,వివాహయోగ ప్రాప్తిని, శారీరక-మానసిక ఆరోగ్యాన్ని,ఆధ్యాత్మిక శక్తిని పొందుతారని నమ్మకం. ప్రత్యేకించి వివాహయోగం ఆలస్యమవుతున్న యువతులు కాత్యాయనీ వ్రతాన్ని ఆచరించితే త్వరితగతిన శుభముహూర్తం లభిస్తుందని స్కాంద పురాణం, మార్కండేయ పురాణం గాథలు సూచిస్తున్నాయి. ఇంద్రకీలాద్రిపై వెలసిన కనకదుర్గమ్మ ఆలయంలో ప్రతి సంవత్సరం నవరాత్రుల నాల్గవ రోజు కాత్యాయనీ ఆలంకారం ఘనంగా జరుగుతుంది. తెల్లని పట్టు- వస్త్రాలలో, సింహవాహనంపై దివ్యరూపంలో అమ్మవారిని దర్శించుకునేందుకు వేలాది మంది భక్తులు తరలివచ్చారు. దేవాలయ పరిసరాలు జై కాత్యాయనీ మాతా నినాదాలతో మారుమ్రోగాయి.



# అమ్మవారికి వేడుకగా కుంకుమార్చనలు

### శరన్నవరాత్రి వేళ భారీతా తరలివచ్చిన మహిళలు

**విజయవాడ**

హిరణ్యవర్ణాం హరిణీమ్ అంటూ అమ్మవారిని భక్తులు విశేషంగా అర్చిస్తున్నారు. దసరా నవరాత్రుల వేళ బెజవాడ దుర్గమ్మకు పద్మప్రియే, పద్మినీ పద్మ హస్తే, పద్మాలయే అంటూ పూజలు చేస్తున్నారు. దుర్గమ్మ అనుగ్రహం కోసం కుంకుమార్చనలు, లలితా సహస్రనామ పారాయణాలు చేస్తున్నారు. బెజవాడ కనకదుర్గమ్మకు పసుపు- కుంకుమలంటే ఎంతో ప్రీతికరం... అందుకే అమ్మవారి ఆరాధనలు, కుంకుమ పూజలకు ఎంతో విశిష్టత ఉంది...




ఇంద్రకీలాద్రిపై కొలువుదీరిన దుర్గమ్మ సన్నిధిలో అనునిత్యం కుంకుమ పూజలు జరుగుతునే ఉంటాయి....దసరా ఉత్సవాల్లో మరింత విశేషంగా ఈ పూజలు ఏర్పాటు- చేశారు. ప్రతిరోజు బృందాలుగా సామూహిక కుంకుమార్చనలు నిర్వహిస్తున్నారు. మహామండపం ఆరో అంతస్తులో ఆలయ అర్చకస్వాములు ఉభయదాతలతో కుంకుమార్చనలు చేయించారు. భక్తులు విశేష సంఖ్యలో కుంకుమ పూజలకు తరలి రావడంతో దేవస్థాన అధికారులు పూజలకు ఏర్పాట్లు- చేశారు. అమ్మవారి ప్రీత్యర్థం భక్తులు కుంకుమ పూజలు భక్తి ప్రపత్తులతో నిర్వహించారు. మహా మండపం ఆరో అంతస్తులో ఉభయ దాతలు పాల్గొని కుంకుమార్చన నిర్వహించారు. సౌభాగ్య ప్రధాయిని అయిన అమ్మవారికి కుంకుమార్చన నిర్వహించడం వల్ల మహిళలు ఆజన్మాంతం సకల సౌఖ్యాలతో దీర్ఘ సుమంగళిగా వర్ధిల్లుతారని వేద పండితులు వివరించారు. పెద్దసంఖ్యలో ఉభయదాతలతో పాటు తమ భక్తప్రపత్తులు చాటుకున్నారు.. కుంకుమార్చనలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.

# నాలుగవ రోజుకు నవరాత్రి ఉత్సవాలు

### భారీగా భక్తుల రాకతో స్వయంగా పర్యవేక్షించన కలెక్టర్

**విజయవాడ,**

ఇంద్రకీలాద్రిపై వరన్నవరాత్రుల సందర్భంగా రెండవ రోజు నుంచి క్రమంగా భక్తుల సంఖ్య పెరగడం ప్రారంభించింది. నాలుగవ రోజు గురువారం శ్రీ కాత్యాయనీ దేవి అలంకృత అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద ఎత్తున ఇంద్రకీలాద్రి పర్వతానికి చేరుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న స్త్రీ శక్తి పథకం ప్రభావం వల్ల మహిళా భక్తుల సంఖ్య బాగా పెరిగింది. భక్తుల సంఖ్యను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ రియల్ టైం డేటా ఆధారంగా ఎవరికీ ఎక్కడా ఎలాంటి ఇబ్బంది లేకుండా చూస్తుండటంతో పాటు- భక్తులకు అవసరమైన కనీస అవసరాలతో పాటు- మౌలిక వసతులను క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తున్నారు. ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ, జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియ, శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం కార్యనిర్వహణాధికారి శీనా నాయక్, నగర పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖర్ బాబు, నగరపాలక సంస్థ కమిషనర్ హెచ్ఎం ధ్యానచంద్రలు అన్ని దశల్లోనూ భక్తుల అవసరాలను గమనిస్తున్నారు. ప్రధానంగా క్యూలైన్లలోని సాధారణ భక్తులకు మంచినీరు, పాలు పంపిణీతో పాటు- ఎవరైనా అనారోగ్య పరిస్థితులు ఎదుర్కొన్న సమయంలో అవసరమైన వైద్య సహాయం వంటి అంశాలతో సహా దర్శనానంతరం లడ్డు విక్రయ కేంద్రాలు, అన్న ప్రసాద స్వీకరణ కేంద్రాలలో రద్దీని తగ్గించేందుకు అవసరమైన చర్యలు ఎప్పటికప్పుడు తీసుకోవాల్సిందిగా క్షేత్రస్థాయి అధికారులను ఆదేశిస్తున్నారు. నవరాత్రి ఉత్సవాలు పూర్తయ్యేంతవరకు ప్రతి ఉద్యోగి చిత్తశుద్ధితో అమ్మవారికి సేవ చేస్తున్నామనే భక్తి భావంతో విధులు నిర్వహించాలని ఉన్నతాధికారులు తమ తమ విభాగాలకు చెందిన సిబ్బందిని ఆదేశించారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

# పన్నుల తగ్గింపు..సంస్కరణ అవుతుందా?

జిఎస్టీ తగ్గింపును సంస్కరణలుగా చెప్పుకుంటూ....ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటు. ఇది ఎలా సంస్కరణ అవుతుందో ప్రధాని మోడీ, ఆయనను కీర్తిస్తున్న వారు చెప్పాలి. ప్రజలు కట్టే పన్నులతో అభివృద్ధి చేశామని చెబుతున్న వారు ఎంతగా వంచిస్తున్నారో అర్థం చేసుకోవాలి. ఎంపిలు, ఎమ్మెల్యేల జీతాలు తగ్గిస్తే సంస్కరణ అనుకోవాలి. వారికి పెన్షన్లు తొలగిస్తే అది కూడా ఓ సంస్కరణగా భావించవచ్చు. గవర్నర్ వ్యవస్థను తొలగిస్తే సంస్కరణ అనుకోవాలి. ఆరోవేలుగా ఉన్న శాసనస మండలులను రద్దు చేస్తే అదీ ఓ సంస్కరణ అనుకోవాలి. అలాగే ఎంపిటిసి, జడ్పీటిసిలను రద్దు చేసినా ఓ సంస్కరణగానే గుర్తించాలి. ఇకపోతే ఉచిత పథకాలను రద్దుచేస్తే సంస్కరణలు అనుకోవచ్చు. కానీ ఇవేవీ చేయకుండా 8ఏళ్ల క్రితం జిఎస్టీని తీసుకుని వస్తూ..ఒకే దేశం ఒకే పన్ను అంటూ గొప్పలు చెప్పుకుని ప్రజలను పన్నుల రూపంలో పీల్చి పిప్పి చేశారు. కానీ ఏనాడు తగ్గించమని అడిగినా ససేమిరా అన్నారు. హెల్త్ స్కీమ్‌లు, ఇన్సూరెన్స్‌ల పైన వేసిన జిఎస్టీని తగ్గించమని పార్లమెంట్ వేదికగా కోరితే నిర్ద్వందంగా తిరస్కరించిన ఘనత ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌ది. కనీసం ఆలోచిస్తామని కూడా చెప్పలేదు. స్వయంగా కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ కోరినా నో చెప్పారు. అలాంటి వారు ఇవాళ ప్రజల్లో వ్యతిరేకత వస్తున్న తరుణంలో జిఎస్టీ స్లాబులను తగ్గించారు. ఇదికేవలం పెంచిన దాంటలో తగ్గింపు మాత్రమే. ఇది సంస్కరణ ఎలా అవుతుందో చెప్పాలి. మోడీని సమర్థిస్తూ..నిత్యం కీర్తిస్తున్న చంద్రబాబు సైతం గొప్ప ఆర్థిక సంస్కరణగా చెప్పుకోవడం, అసెంబ్లీలో తీర్మానం చేయడం విడ్డూరం కాక మరోటి కాదు. ఉమ్మడి ఎపిలో బియ్యం ధరలను పెంచిన చంద్రబాబు ఇప్పుడు ఎందుకు పెంచడం లేదో చెప్పాలి. ఏళ్ల తరబడి ప్రజలను పీల్చి పిప్పి చేసిన అనంతరం వస్తు సేవల పన్ను విధానంలో కేంద్ర ప్రభుత్వం అట్టహాసంగా తీసుకువచ్చిన మార్పుల తీరు చూస్తుంటే ఎంతగా రాజకీయ చతురత చూపాలనుకుంటున్నారో అర్థం చేసుకోవచ్చు. ఈ చర్యతో భారీ మొత్తంలో పన్నులు తగ్గాయని, సామాన్యులు పండగ చేసుకోవచ్చని పాలకులు చెబుతున్న ప్పటికీ వాటి ఫలితాలు సామాన్యులకు అందడంపై సందేహాలు నెలకొన్నాయి. అయినా ఇంతకాలం ఎందుకు పండగ చేసుకోనీయలేదన్న ప్రశ్నలకుకూడా సమాధానం రావాలి. ఈ నెల 22వ తేదీ నుండి నూతన జిఎస్‌టి విధానం అమలులోకి రాగా, ఒక రోజు ముందు దేశ ప్రజలనుద్దేశించి మాట్లాడిన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ దసరా, దీపావళి పండగ సీజన్‌ను 'జిఎస్‌టి సేవింగ్స్ ఫెస్టివల్'గా అభివర్ణించడం మసిపూసి మారేడు కాయ చేయడం అంటారు. ఎన్‌డిఎ కూటమిలో భాగస్వామిగా ఉన్న రాష్ట్ర ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్రమోడీని అభినందిస్తూ అసెంబ్లీ ఉభయ సభల్లోనూ తీర్మానాలు చేసింది. శాసనసభలో జిఎస్‌టి 2.0 వల్ల కలిగే ప్రయోజనాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సుదీర్ఘ ప్రసంగం చేశారు. అయితే, ప్రధాని నరేంద్రమోడీగానీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గానీ ఇన్ని సంవత్సరాల పాటు ప్రజలపై మోపిన భారాన్ని గురించి ఒక్క మాట కూడా మాట్లాడకపోవడం గమనార్హం. అలాగే ఒక కుటుంబానికి కలిగే ప్రయోజనం ఎంతో కూడా వారు చెప్పలేదు. నిజానికి, ఏ వస్తువుపై ఎంత ధర తగ్గుతుందన్న నిర్దిష్టమైన వివరాలను కూడా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెల్లడించడంలేదు. ఇప్పటికీ షాపుల వారు మాత్రం పాత ధరలనే అమ్ముతున్నారు. జిఎస్టీ మార్పులపై ప్రకటన చేయడం లేదు. టీవీ షోరూమ్‌లు, కార్ల షోరూమ్‌లలో మాత్రం కొంత హడావిడి కనిపిస్తోంది. ఏకీకృత పన్ను విధానం పేరుతో కార్పొరేట్ల ప్రయోజనాల కోసం జిఎస్‌టిని 2017లో దేశంపై నరేంద్రమోడీ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం రుద్దింది. దశాబ్దాలుగా అనుసరించిన ఉదారవాద ఆర్థిక విధానాల ఫలితంగా సామాన్యుడి కొనుగోలు శక్తి గణనీయంగా తగ్గింది. జిఎస్‌టిలో ఉన్న సంక్లిష్టత, అపరిమిత శ్లాబుల కారణంగా నిత్యావసర ధరలు భారీగా పెరిగి దేశ వ్యాప్తంగా గగ్గోలు చెరేగింది. ప్రతిపక్షాలు దీనిని గబ్బర్‌సింగ్ ట్యాక్స్‌గా అభివర్ణించాయి. మరోవైపు చిన్న, మధ్య తరగతి పరిశ్రమలు మూతపడి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు భారీగా తగ్గాయి. అదే సమయంలో ట్రంప్ టారిఫ్‌ల ప్రభావమూ పడింది. దీంతో ప్రజల ప్రయోజనాలు ఎలా ఉన్నప్పటికీ కార్పొరేట్ల కోసమైనా దేశీయ మార్కెట్‌ను పెంచడం కోసం జిఎస్‌టిని తగ్గించక తప్పనిస్థితి ఏర్పడింది. వారికి లాభం చేకూర్చా లంటే జిఎస్టీ తగ్గించాలన్న పరిస్థితి ఎదురయ్యింది. దీనికితోడు చుట్టుపక్కల దేశాల్లో ప్రజల్లో అసహనం పెల్లుబికింది. ఇవన్నీ గమనించిన ఏలినవారు జిఎస్టీ తగ్గించడం తప్పదని గుర్తించారు. కార్పోరేట్లు కూడా ధరల తగ్గింపు గురించి ఇచ్చిన సూచనలు పాటించారని అర్థం అవుతోంది. అదే సమయంలో ధరలను నేరుగా తగ్గించే అవకాశాలను మాత్రం పరిశీలించడం లేదు. స్టీలు, సిమెంట్, ఔషధాల ధరలను తగ్గించడం లేదు. ప్రభుత్వ లెక్కల ప్రకారమే 55 లక్షల కోట్ల రూపాయలను గత ఏడు సంవత్సరాల్లో జిఎస్‌టి ద్వారా ప్రజల మూలుగలు పిండి మోడీ సర్కారు వసూలు చేసింది. దేశంలో కోట్లాది మందికి ఉపాధి కల్పించే చేనేత రంగానికి




అవసరమయ్యే ముడి సరుకులను అదే శ్లాబులో ఉంచారు. కొన్ని రకాల ఔషధాలను జీరో శ్లాబులో ఉంచినట్లు- చెబుతున్నప్పటికి, వాటి తయారీకవసరమైన ముడి పదార్థాలపై పన్ను విధించారు. జిఎస్‌టి అమలులోకి వచ్చిన 24 గంటల తరువాత కూడా పాలతో పాటు- నిత్యావసర వస్తువుల ధరలు తగ్గలేదు. పాత స్టాక్‌కు తగ్గింపు వర్తించదని అంటున్నారు. పలు సంస్థలు తమ ఉత్పత్తుల ధరలను కొద్ది రోజుల కిందటే పెంచాయి. వీటిపై జిఎస్‌టిని తగ్గించినా,పెద్దగా ఫలితం కనిపించడంలేదు. సామాన్యుడికి ప్రయోజనం కలిగించాలన్న చిత్తశుద్ధి ప్రభుత్వానికి ఏమాత్రం ఉన్నా జిఎస్‌టి రేట్ల తగ్గింపు వివరాలను నిర్దిష్టంగా సరుకుల వారీగా ప్రకటించాలి. అలాగే కరోనా తరవాత ఇబ్బడిముబ్బడిగా పెంచిన ఔషధాల ధరలను తగ్గించాలి. రాజకీయనాయకులు జీతభత్యాలను వెంటనే తగ్గించాలి. రాజకీయ నాయకులకు పెన్షన్లు ఎత్తేయాలి. ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పన వంటి చర్యలను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలి. అప్పుడే దేశీయ ఉత్పత్తులకు, ఎంఎస్‌ఎంఇలకు ఊతం లభిస్తుంది. ఈవిషయాలపై స్పష్టత ఇస్తే..అందుకు అడుగులు వేస్తే వాటిని మాత్రమే సంస్కరణలు అనవచ్చు.

# రెవిన్యూ సదస్సులు, భూ భారతిలో వచ్చిన దరఖాస్తులను జాప్యం లేకుండా పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్లగొండ సెప్టెంబర్ 25 అక్షర కలం :

గురువారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో రెవిన్యూ అధికారులతో రెవెన్యూ అంశాలపై








సమీక్ష నిర్వహించారు. రెవెన్యూకు సదస్సులో వచ్చిన అప్లికేషన్లను త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. అక్టోబర్ 4వ రెవెన్యూ శాఖ మంత్రి జిల్లా పర్యటనకు వచ్చే అవకాశం ఉన్నందున దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని అన్నా రు. అసైన్డ్ , వక్త్ , ఎండోమెంట్స్ భూములు తదితర అంశాలపై సమీక్షి ంచారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్,లు పలు అంశాలపై రెవెన్యూ అధికారులకు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఆర్డీవోలు అశోక్ రెడ్డి,రమణా రెడ్డి, శ్రీదేవి, తహసిల్దార్ లు, తదితరులు హాజరయ్యారు.

## వర్షాల హెచ్చరిక నేపథ్యం

### గిన్నిస్ బతుకమ్మ వేదిక సరూర్‌నగర్‌కు మార్పు

హైదరాబాద్

బతుకమ్మ ఉత్సవాలను ఎల్‌బి స్టేడియం నుంచి సరూర్‌నగర్ స్టేడియానికి మార్చారు. ఈనెల 28 న ఎల్.బీ. స్టేడియంలో నిర్వహించ తలపెట్టిన గిన్నిస్ బుక్ రికార్డ్ బతుకమ్మ ఈవెంట్‌ను 29 వ తేదీకి వాయిదా వేసినట్లు- రాష్ట్ర పర్యాటక శాఖ తెలియచేసింది. ఈ వరల్డ్ బుక్ రికార్డ్ బతుకమ్మ ఉత్సవాన్ని ఎల్.బీ. స్టేడియంలో కాకుండా సరూర్ నగర్ స్టేడియంలో నిర్వహిస్తున్నట్టు- తెలిపింది. సరూర్ నగర్ లో సెప్టెంబర్ 29 న నిర్వహించే అతిపెద్ద బతుకమ్మ ఉత్సవానికి పెద్ద సంఖ్యలో మహిళలు హాజరవుతారని తెలిపింది. వరసగా వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపిన నేపథ్యంలో ఎల్.బి స్టేడియం నుండి సరూర్ నగర్ స్టేడియంకు మార్చినట్లు- ఒక ప్రకటనలో పర్యాటక శాఖ తెలియచేసింది.

## కెసిఆర్ మళ్లీ సిఎం అవుతారని అనుకున్నారు

హైదరాబాద్,

:తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అధికారం చేజిక్కించుకోకపోవడంపై ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల సమయంలో తెలంగాణ ప్రజలంతా స్థానికంగా ఉన్న తమ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఓడిపోయినా.. కేసీఆర్ మాత్రం మళ్లీ ముఖ్యమంత్రి అవుతారని అనుకున్నారని తెలిపారు. అయితే, అందరూ అలాగే అనుకోవడంతో కేసీఆర్ సీఎం కాలేకపోయారని కేటీఆర్ చెప్పుకొచ్చారు. బంగారుపల్లెంలో పెట్టి ఇచ్చిన తెలంగాణను కాంగ్రెస్ నేతలు ఆగమాగం చేశారని మండిపడ్డారు. దేవుని పేరు చెప్పి ఓట్లు- వేసుకోవడం ఒక్కటే బీజేపీకి తెలుసన్న కేటీఆర్.. దేవుని పేరు చెప్పారనే కరీంనగర్ ఎంపీగా బీజేపీ అభ్యర్థిని గెలుపించారని అన్నారు. కాంగ్రెస్ దొంగ మాటలు హైదరాబాద్ ప్రజలు నమ్మలేదని.. కానీ ఊళ్లలో నమ్మి మోసపోయారని కేటీ-ఆర్ వ్యాఖ్యానించారు. బుధవారం కరీంనగర్ కు చెందిన ప్రముఖ డాక్టర్ దంపతులు రోహిత్ రెడ్డి, గౌతమి రెడ్డిని కేటీ-ఆర్ సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. హైదరాబాద్ లోని తెలంగాణ భవన్లో వారిద్దరికీ గులాబీ కండువా కప్పి పార్టీలో చేర్చుకున్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు.

## ప్రజారోగ్యం, విద్య ప్రభుత్వం వద్దే ఉండాలి

### ప్రభుత్వానికి ఉండే బాధ్యత ప్రైవేట్‌కు ఎందుకు ఉంటుంది

### పిపిపి విధానంపై గట్టిగా వ్యతిరేకించిన విపక్షనేత బొత్స

### ప్రభుత్వ తీరును నిరసిస్తూ మండలి నుంచి వాకౌట్

అమరావతి

: ప్రజారోగ్యం, విద్య ప్రభుత్వం చేతిలో ఉంటేనే న్యాయం జరుగు తుందని మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు.. మండలిలో విపక్షనేత మాట్లాడుతూ..పీపీపీ మోడ్ లో పెట్టిన కళాశాలలు ఫెయిల్ అయ్యాయని.. ప్రభుత్వం ఆధ్వర్యంలో కళాశాలలకు ఉండే బాధ్యత ప్రైవేటీకరణ జరిగితే ఉండవన్నారు. మెడికల్ కళాశాలలు ప్రైవేటీకరణ చేస్తే చరిత్రహీనులుగా మిగులుతామని ఫైర్ అయ్యారు. తాము ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకం కాదని.. కానీ విద్య, వైద్యం ప్రైవేట్ విధానానికి వ్యతిరేకమన్నారు.. వీటితో వ్యాపారం చేయాలని ఎవరైనా చూసినా వదిలి పెట్టమన్నారు. తాము ప్రజల మద్దతుతో అధికారంలోకి వస్తామని.. అప్పుడు వాళ్ళ సంగతి చూస్తామన్నారు.. కరోనా లాంటి విపత్తులు సంభవిస్తే స్పెషాలిటీ- ఆస్పత్రుల అవసరం ఉంటుందని.. ప్రజలకు మెరుగైన వైద్యం అందుతుందని తెలిపారు.. వైద్యాన్ని, చదువును డబ్బులతో సభ్యులు కొలవటం సరికాదన్నారు.. ఏ ప్రైవేట్ సంస్థ అయినా స్వతంత్ర సంస్థ కాదని.. వాళ్ళు ప్రజలకు సేవ చేయటం కోసం పనిచేయరని స్పష్టం చేశారు. చంద్రబాబు ఎప్పుడూ ముఖ్యమంత్రి అయినా ఎంతసేపు ప్రైవేట్ ప్రైవేట్ అంటారని.. ఆయన మొదటిసారి ముఖ్యమంత్రి అయినప్పటి నుంచి ఇలాగే చేస్తున్నారన్నారు.. విద్యా, వైద్యం కమర్షియల్ కాదు.. గత ప్రభుత్వ హయాంలో జగన్ తీసుకువచ్చారని మేం మద్దతుగా మాట్లాడటం లేదన్నారు.. మంచి ఎవరు చేసిన మంచి అనాలి.. అందుకే ఎన్టీఆర్, వైఎస్ రాజశేఖర్ రెడ్డి పేరు గుర్తుంచుకుంటున్నామని చెప్పారు.. పీపీపీ అంటే వాళ్లకు అద్దెకు ఇవ్వటమే అని మీరే చెప్పారు.. అద్దె ఇంట్లో ఉన్నవాడు ఇల్లు ఎలా చూసుకుంటాడు.. వాళ్లకు బాధ్యత ఉంటుందా..? పోర్టులు కూడా ప్రైవేటీకరణకు ప్రభుత్వ మెడికల్ కాలేజీలకు ముడిపెడితే ఎలా..? సంక్షేమం ప్రభుత్వ బాధ్యతా? ప్రభుత్వం బేషజాలకు పోకుండా పునరాలోచన చేయాలని డిమాండ్ చేస్తున్నాం.. మీ ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తున్నాం.. మేం ఎప్పుడు మొదలు పెట్టాం.. కోవిడ్ సమయంలో ఎవరైనా బయటకు వచ్చారా..? మీ నాయకుడు కోవిడ్ సమయంలో హైదరాబాద్ నుంచి బయటకు వచ్చారా..? పూర్తిస్థాయిలో పనులు జరగాలనే కొంత సమయం పడుతుంది కదా? మీరు చేయాల్సిన పనులు ఆపి మాపై నిందలు వేస్తున్నారు.. ఇప్పుడు పెట్టే ఖర్చు ఎవరి జేబులోంచి ఇవ్వటం లేదు. నాబార్డు నిధులు వాడుకోవచ్చు.. మాట్లాడితే పులివెందుల కళాశాలకు ఖర్చు పెట్టారు అంటారు.. అది రాష్ట్రంలో లేరా.. మేం అధికారంలో ఉన్నప్పుడు కుప్పం మున్సిపాలిటీ- మేమే చేశాం.. ప్రజారోగ్యాన్ని ప్రైవేటు- తాకట్టు- పెట్టే ప్రయత్నం చేస్తున్నారు.. అని మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. మీ లావాదేవీల కోసం, తాబేదార్ల కోసం ప్రైవేటుపరం చేయటానికి నిరసనగా సభ నుంచి వాకౌట్ చేస్తున్నట్లు- ప్రకటించి వెళ్లిపోయారు..

## బహిరంగ ప్రదేశాల్లో విగ్రహాలు ఏర్పాటు

### పులివెందులలో వైఎస్ విగ్రహాల ఏర్పాటుపై అభ్యంతరం

### అధికార టిడిపి సభ్యుల ప్రస్తావన

### వైఎస్‌ను కించపరిచారంటూ మండలిలో బొత్స వాకౌట్

అమరావతి

బహిరంగ ప్రదేశాల్లో అనధికార విగ్రహాలు ఏర్పాటుపై శాసనమండలి ప్రశ్నోత్తరాల్లో చర్చ జరిగింది. పులివెందులలో ప్రజా నిధులతో అనధికారికంగా వైఎస్ విగ్రహాలు ఏర్పాటు- చేశారని టీడీపీ సభ్యుడు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి తెలిపారు. గత ప్రభుత్వంలో వైఎస్ఆర్ విగ్రహాల కూడళ్ల అభివృద్ధి పేరిట కోట్లాది రూపాయలు దుర్వినియోగం చేశారని మండిపడ్డారు. అనధికారికంగా విగ్రహాలు ఏర్పాటు- చేయకుండా చర్యలు తీసుకోవాలని టీడీపీ సభ్యుడు బి తిరుమలనాయడు, ఆలపాటి రాజేంద్రప్రసాద్ కోరారు. అయితే టీడీపీ ఎమ్మెల్సీల వ్యాఖ్యలపై విపక్ష నేత బొత్స సత్యనారాయణ అభ్యంతరం వ్యక్తం చేశారు. మాజీ సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డిని కించపరిచేలా సభ్యులు మాట్లాడారని మండిపడ్డారు. ఇందుకు నిరసనగా సభ నుంచి వాకౌట్ చేస్తున్నట్లు- విపక్షనేత బొత్స ప్రకటిస్తూ.. సభ నుంచి బయటకు వెళ్లిపోయారు. ఆపై ఎమ్మెల్సీలు అడిగిన ప్రశ్నలకు రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి సమాధానం ఇచ్చారు. రాష్ట్రంలో బహిరంగ ప్రదేశాల్లో 2524 విగ్రహాలను అనధికారికంగా ఏర్పాటు- చేసినట్లు- చెప్పారు. ఇందులో జాతీయ రహదారులపై 38, రాష్ట్ర రోడ్లపై 1671, రాష్ట్ర హైవేలపై 815 ఉన్నట్లు- తెలిపారు. నాయకుల విగ్రహాల ఏర్పాటు-లో నియంత్రణను అమలు చేస్తూ.. 2013, ఫిబ్రవరి 18న జీవో ఎంఎస్ నెంబర్ 18 ద్వారా ప్రభుత్వం కొన్ని నిర్దేశాలతో ఉత్తర్వులు ఇచ్చిందని గుర్తుచేశారు. పబ్లిక్ రోడ్లు, కాలి బాటలు, పక్క మార్గాలు, ఇతర ప్రజా వినియోగ ప్రదేశాలలో విగ్రహాల ఏర్పాటు-, కట్టడాల నిర్మాణానికి ఎటు-వంటి అనుమతి ఇవ్వరాదని అందులో ఉందన్నారు. హై మాస్ట్ లైట్స్, స్ట్రీట్ లైట్స్, విద్యుదీకరణ, ట్రాఫిక్, టోల్ మౌలిక సదుపాయాలు, రోడ్ల అభివృద్ధి, సుందరీకరణ వంటి పబ్లిక్ యుటిలిటీ-, సుందరీకరణకు సంబంధించిన పనులకు ఈ నిషేధం వర్తించదని తెలిపారు. మార్గదర్శకాల ప్రకారం అనధికారికంగా ఏర్పాటు- చేసిన విగ్రహాలను తొలగింపును కలెక్టర్లకు ఆదేశాలిచ్చామన్నారు. పులివెందులోని కూడళ్ల సుందరీకరణకు ప్రణాళిక శాఖ రూ. 3.50 కోట్లు- నిధులు మంజూరు చేసి, పనులు చేపట్టడం జరిగిందని చెప్పారు. కడప పట్టణంలోని సర్కిళ్లను మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ, డిఎంఎస్ రూ. 7.21 కోట్లు- నిధులు మంజూరు చేసి అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. 2019లో ఇచ్చిన జీవో ప్రకారం ఇప్పటి వరకు ఉన్న విగ్రహాలకు ఎటు-వంటి అనుమతి ఇవ్వలేదని.. ఉన్న విగ్రహాలను తొలగించడానికి కూడా అనుమతి ఇవ్వలేదని వెల్లడించారు. అనధికారికంగా ఏర్పాటు- చేసిన విగ్రహాల విషయాన్ని పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని మంత్రి బీసీ జనార్ధన్ సమాధానం ఇచ్చారు.

## బెట్టింగ్ యాప్‌ల కేసు

న్యూఢిల్లీ,

బాలీవుడ్ నటుడు సోనూ సూద్ బుధవారం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ విచారణకు హాజరయ్యారు. నిషేధిత బెట్టింగ్ యాప్‌లకు ప్రచారం చేసిన కేసులో విచారణకు రావాలని ఈడీ గతంలో సోనూ సూద్‌కి సమన్లు జారీ చేసింది. అయితే కొన్నిరోజులుగా పంజాబ్‌లోనే ఉండి వరద బాధితులకు అండగా నిలిచిన సోనూ తాజాగా ఢిల్లీలోని ఈడీ కార్యాలయానికి చేరుకున్నారు. విచారణలో భాగంగా.. బెట్టింగ్ యాప్‌ల ప్రచారం వాటితో సోనూ సూద్‌కి ఉన్న సంబంధాలు ప్రచారానికి తీసుకున్న డబ్బుల గురించి అధికారులు ఆయనను ప్రశ్నిస్తున్నట్లు- సమాచారం. ఈ కేసులో ఇప్పటికే పలువురు సినీ, క్రీడా ప్రముఖులను ఈడీ విచారించింది. ఇటీ-వల సురేశ్ రైనా, యువరాజ్ సింగ్, నటి మంచు లక్ష్మి, నటు-డు విజయ్ దేవరకొండ, రానా కూడా విచారణకు హాజరయ్యారు. చట్టవిరుద్ధమైన బెట్టింగ్ కార్యకలాపాలను ప్రోత్సహించడం, నల్లధనం లావాదేవీలకు సంబంధించిన ఆరోపణలపై ఈడీ దర్యాప్తు చేస్తోంది. ఇందులో భాగంగానే పలువురు సెలబ్రిటీలను ఈడీ ప్రశ్నిస్తోంది.

## బిఆర్‌ఎస్‌లో చేరిన శంషాబాద్ బిజెపి నేత

హైదరాబాద్

: శంషాబాద్ మున్సిపాలిటీలో భారతీయ జనతా పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. మున్సిపాలిటీలో బీజేపీ సీనియర్ నాయకుడిగా ఉన్న కొలను ప్రదీప్ రెడ్డి బీఆర్ఎస్‌లో చేరారు. తెలంగాణ భవన్‌లో పట్లోళ్ల కార్తీక్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయనకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. శంషాబాద్ ప్రాంతంలో ప్రదీప్ రెడ్డికి ఉన్న మంచి పేరు, ప్రజల్లో ఆయనకు ఉన్న ఆదరణ పార్టీకి మరింత బలం చేకూరుస్తుందని ఈ సందర్భంగా కేటీ-ఆర్ అన్నారు. కొలను ప్రదీప్ రెడ్డితో పాటు- ఆయన అనుచరులు, అభిమానులు కూడా బీఆర్ఎస్‌లో చేరారు.

## ప్రతిపక్ష హోదా ఇవ్వాలంటూ జగన్ పిటిషన్

### స్పీకర్ తదితరులకు హైకోర్టు నోటీసులు

### విచారణ అక్టోబర్ 4కు వాయిదా

అమరావతి,

తనకు ప్రతిపక్ష హోదా ఇవ్వాలని స్పీకర్‌ను ఆదేశించాలని కోరుతూ మాజీ సీఎం జగన్ వేసిన పిటిషన్‌పై బుధవారం హైకోర్ట్‌లో విచారణ జరిగింది. ఈ నేపథ్యంలో ప్రతివాదులుగా ఉన్న అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, సెక్రటరీ జనరల్ ప్రసన్నకుమార్‌కు న్యాయస్థానం నోటీసులు జారీ చేసింది. గతంలో జగన్ వేసిన పిటీ-షన్‌ను కూడా ఈ పిటిషన్‌కు కలపాలని ఆదేశించింది. గతంలో జగన్ రాసిన లేఖపై స్పీకర్ అయ్యన్నపాత్రుడు రూలింగ్ ఇచ్చారు. ప్రజలు ఇవ్వని ప్రతిపక్ష హోదాను తామెలా ఇస్తామని ప్రశ్నించారు. రాజ్యాంగం, అసెంబ్లీ నిబంధనలు అంగీకరించవని ఆయన స్పష్టం చేశారు. స్పీకర్ రూలింగ్‌పై హైకోర్ట్‌ను జగన్ ఆశ్రయించారు. తనకు ప్రతిపక్ష హోదా ఇవ్వాలని స్పీకర్‌ను ఆదేశించాలని పిటిషన్ వేశారు. ఈ మేరకు విచారణ చేపట్టిన హైకోర్టు విచారణను అక్టోబర్ 4కు వాయిదా వేసింది.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

# స్పోర్ట్స్



## లంక ఫైనల్ ఛాన్స్ క్లిష్టం

ఆసియాకప్ 2025లో గత ఎడిషన్ రన్నరప్ శ్రీలంక ప్రస్తానం దాదాపుగా ముగిసింది. చావో రేవోలాంటి మ్యాచ్ లో పాక్ చేతిలో 5 వికెట్లతో పరాజయం పాలైంది. మంగళవారం దుబాయ్ లో జరిగిన సూపర్- 4 మ్యాచ్ లో టాస్ ఫస్ట్ బ్యాటింగ్ చేసిన లంక.. బ్యాటింగ్ వైఫల్యంతో నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లకు 133 పరుగులు చేసింది. ఆల్ రౌండర్ కమిందు మెండిస్ సూపర్బ్ ఫిఫ్టీ (44 బంతుల్లో 50, 3 ఫోర్లు, 2 సిక్సర్లు)తో టాప్ స్కోరర్ గా నిలిచాడు. షాహిన్ షా అఫ్రిదికి మూడు వికెట్లు దక్కాయి. అనంతరం ఛేజింగ్ ను 18 ఓవర్లలోనే 5 వికెట్లకు 138 పరుగులు చేసి పాక్ పూర్తి చేసింది. ఆల్ రౌండర్ మహ్మద్ నవాజ్ (24 బంతుల్లో 38 నాటౌట్, 3 ఫోర్లు, 3 సిక్సర్లు) బాధ్యాతాయుత ఇన్నింగ్స్ తో చివరికంటా నిలిచి జట్టును విజయతీరాలకు




చేర్చాడు. బౌలర్లలో మహీషా తీక్షణ, వనిందు హసరంగాకు రెండేసి వికెట్లు దక్కాయి. తాజా ఓటమితో లంక టోర్నీ నుంచి దాదాపు నాకౌట్ కాగా, ఫైనల్ ఆశలను మాత్రం పాక్ సజీవంగా ఉంచుకుంది. బుధవారం భారత్, బంగ్లాదేశ్ మధ్య సూపర్-4 మ్యాచ్ జరుగుతుంది. ఫస్ట్ బ్యాటింగ్ చేసిన లంకను షాహిన్ షా అఫ్రిదీ దెబ్బ తీశాడు. ఆరంభంలోనే ఓపెనర్లు పతుమ్ నిసాంక (8), వికెట్ కీపర్ బ్యాటర్ కుశాల్ మెండిస్ డకౌట్ తో పెవిలియన్ కు పంపాడు. దీంతో 18 పరుగులకే ఓపెనర్ల వికెట్లను లంక కోల్పోయింది. ఈ దశలో కెప్టెన్ చరిత్ అసలంక (20) కాసేపు వికెట్ల పతనాన్ని ఆపే ప్రయత్నం చేశాడు. మరో ఎండ్ లో మాత్రం కమిందు.. ఒంటరి



పోరాటం చేశాడు. వేగంగా స్ట్రైక్ రొటేట్ చేస్తూ, వీలు చిక్కినప్పుడల్లా బౌండరీలు బాదాడు. అతనికి వనిందు హసరంగా (15), చమ్మిక కరుణరత్నే (17 నాటౌట్) చక్కని సహకారం అందించారు. ముఖ్యంగా కరుణరత్నే తో కలిసి 7వ వికెట్ కు 43 పరుగులను కమిందు నమోదు చేశాడు. ఈ క్రమంలో 43 బంతుల్లో ఫిఫ్టీని పూర్తి చేసుకున్నాడు. మిగతా బౌలర్లలో హారీస్ రవూఫ్, హుస్సేన్ తలత్ కు రెండేసి వికెట్లు దక్కాయి. ఛేజింగ్ లో తలత్ జట్టును ఆదుకున్నాడు. బౌలింగ్ లో రెండు వికెట్లను తీసిన తలత్.. బ్యాటింగ్ లో అజేయంగా నిలిచి, జట్టు విజయంలో కీలకపాత్ర పోషించాడు. అంతకుముందు చిన్న టార్గెట్ ఛేజింగ్ లో పాక్ తడబడింది. టాప్, మిడిలార్డర్ తడబడటంతో ఒకదశలో 80 పరుగులకు సగం వికెట్లు కోల్పోయింది. ఈ దశలో తలత్ (32 నాటౌట్) తో కలిసి నవాజ్ కీలక భాగస్వామ్యం నెలకొల్పాడు. ముఖ్యంగా హసరంగా బౌలింగ్ లో వరుసగా ఫోర్లతో మ్యాచ్ స్వరూపాన్ని మార్చేశాడు. అదే జోరులో అబేధ్యమైన ఆరో వికెట్ కు 58 పరుగులు జోడించాడు. దీంతో పాక్ విక్టరీని ఖాయం చేసుకుంది.




## ఐసీసీ ర్యాకింగ్స్?లో అగ్రస్థానంలో అభిషేక్ శర్మ

### 907 రేటింగ్ పాయింట్లతో అభిషేక్ టాప్? ప్లేస్?లో

ఆసియా కప్?లో రాణిస్తున్న టీమ్ఇండియా యంగ్ బ్యాటర్ అభిషేక్ శర్మ తాజా ఐసీసీ ర్యాకింగ్స్?లో అగ్రస్థానం నిలబెట్టుకున్నాడు. 907 రేటింగ్ పాయింట్లతో అభిషేక్ టాప్? ప్లేస్?లో ఉన్నాడు. అతడి తర్వాత ఇంగ్లాండ్ స్టార్ బ్యాటర్ ఫిల్ సాల్ట్ (844 రేటింగ్స్) రెండో ప్లేస్?లో ఉన్నాడు . ఇక టీమ్ఇండియా మరో యంగ్ బ్యాటర్ తిలక్ వర్మ ఒక స్థానం మెరుగుపర్చుకున్నాడు. 791 రేటింగ్స్?తో ప్రస్తుతం తిలక్ మూడో స్థానంలో కొనసాగుతున్నాడు. కెప్టెన్ సూర్యకమార్ కూడా (729 రేటింగ్స్) ఒక స్థానం మెరుగుపర్చుకొని ఆరో ప్లేస్? దక్కించుకున్నాడు. ఇలా టాప్ -10లో ముగ్గురు టీమ్ఇండియా ప్లేయర్లు ఉన్నారు. 25ఏళ్ల అభిషేక్ గతేడాదే అంతర్జాతీయ టీ20ల్లో అరంగేట్రం చేశాడు. అప్పట్నుంచి 21 మ్యాచ్?లు ఆడిన అభిషేక్ 197.21 స్ట్రైక్ రేట్?తో 708 పరుగులు చేశాడు. ఇందులో రెండు సెంచరీలు ఉన్నాయి. తాజా ర్యాంకింగ్స్?తో అభిషేక్ అరుదైన రికార్డ్ సాధించాడు. ఐసీసీ టీ20 ర్యాంకింగ్స్?లో 900 రేటింగ్ పాయింట్లు సాధించిన భారత మూడో బ్యాటర్?గా అరుదైన




ఘనత సాధించాడు. అభిషేక్? కంటే ముందు సూర్యకుమార్ యాదవ్ 912, విరాట్ కోహ్లీ (909 ఆల్?టైమ్ బెస్ట్) ఉన్నారు.భారత్ వచ్చే నెలలో ఆస్ట్రేలియా పర్యటను వెళ్లనుంది. ఈ పర్యటనలో మూడు వన్డేలు, మూడు టీ20 మ్యాచ్?ల సిరీస్?లు ఆడాల్సి ఉంది. ఈ క్రమంలో ప్రస్తుతం టీ20 జట్టులో ఉన్న అభిషేక్, ఈ పర్యటనతో వన్డేల్లోనూ అరంగేట్రం చేసే ఛాన్స్ ఉన్నట్లు తెలుస్తోంది. అతడి పేరను వన్డే సిరీస్?కు పరిశీలిస్తున్నట్లు సమాచారం. అయితే మరో




యంగ్ బ్యాటర్ యశస్వీ జైస్వాల్ గురించి ప్రస్తుతానికైతే ఎలాంటి అప్డేట్ లేజు. కానీ అభిషేక్?ను ఎంపిక చేస్తారని మాత్రం తెలుస్తోంది.
మరోవైపు బౌలింగ్ విభాగంలో పాకిస్థాన్ స్పిన్నర్ అబ్రార్ అహ్మద్ ఏకంగా 12 స్థానాలు ఎగబాకాడు. ప్రస్తుతం జరుగుతున్న ఆసియా కప్?లో రాణిస్తున్న అబ్రార్ ర్యాంక్?లో భారీ మార్పు వచ్చింది. అతడు 12 స్థానాలు మెరుగుపర్చుకొని టాప్ 5లోకి దూసుకొచ్చాడు. ప్రస్తుతం 703 రేటింగ్స్?తో నాలుగో స్థానంలో కొనసాగుతున్నాడు. బంగ్లాదేశ్ పేసర్ ముస్తాఫిజుర్ రహ్మాన్ (660 రేటింగ్స్?) ఆరు స్థానాలు మెరుగుపడి టాప్ 10లోకి ఎంట్రీ ఇచ్చాడు. ప్రస్తుతం అతడు 9వ ప్లేస్?లో కొనసాగుతున్నాడు. ఇక ఈ లిస్ట్?లో భారత్ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి (747 రేటింగ్స్)తో టాప్?లో ఉన్నాడు.



## అబ్రార్?కు హసరంగ స్ట్రాంగ్ రిప్లై

ప్రత్యర్థి ఎవరైనా సరే ఆసియా కప్?లో పాకిస్థాన్ ఆటగాళ్ల తీరు మాత్రం మారడం లేదు. కవ్వింపు చర్యలు మ్యాచ్ మ్యాచ్?కూ పెరిగిపోతున్నాయి. తాజాగా శ్రీలంకతో మ్యాచ్?లోనూ




మైదానం హీట్ ఎక్కింది. శ్రీలంక బ్యాటింగ్ చేస్తున్న సమయంలో పాకిస్థాన్ బౌలర్ అబ్రార్ అహ్మద్, శ్రీలంక ప్లేయర్ వానిందు హసరంగను ఔట్ చేశాడు. అనంతరం హసరంగను రెచ్చగొట్టే విధంగా అబ్రార్ సెలబ్రేషన్ చేసుకోవడం ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్ అయ్యింది. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది.ఈ మ్యాచ్?లో తొలుత శ్రీలంక బ్యాటింగ్?కు దిగింది. అయితే లంక బ్యాటింగ్ అంత ఆశించిన స్థాయిలో సాగలేదు. 58 పరుగులకే 5 వికెట్లు కోల్పోయి లంక కష్టాల్లో పడింది. ఈ క్రమంలో క్రీజులోకి వచ్చిన హసరంగా, కమిందు మెండిస్?తో జత కట్టాడు. అతడితో భాగస్వామ్యం నిర్మించే బాధ్యత తీసుకున్నాడు. 13 బంతుల్లోనే 15 పరుగులు బాది (2 ఫోర్లు) మంచి టచ్?లో కనిపించాడు.అయితే అతడిని అబ్రార్ 12.1 ఓవర్ వద్ద ఓట్ చేశాడు. క్లీన్ బౌల్డ్ చేశాడు. దీంతో అబ్రార్ తన అహంకారాన్ని ప్రదర్శించాడు. హసరంగ సిగ్నేచర్ సెలబ్రేషన్ (ఫోన్ కాల్)ను అబ్రార్ అనుకరించాడు. హసరంగను రెచ్చగొట్టే విధంగా అతడి వైపునకు కోపంగా చూస్తూ సెలబ్రేషన్ చేసుకున్నాడు.కాగా, 134 పరుగుల స్వల్ప లక్ష్య ఛేదనలో పాక్ అంత ఈజీగా నెగ్గలేదు. ఓపెనర్లు ఫర్హాన్ (24 పరుగులు), ఫకర్ జమాన్ (17) వేగంగా ఆడడంతో పాక్ త్వరగానే నెగ్గుతుందని అనిపించింది. కానీ, ఆరో ఓవర్లో ఒక బంతి గ్యాప్?లో ఓపెనర్లిద్దరూ పెవిలియన్ చేరారు. 5.5 ఓవర్ వద్ద జమాన్ భారీ షాక్?కు ప్రయత్నించగా, హసరంగ సూపర్ క్యాచ్ పట్టాడు.దీంతో పాక్?కు కౌంటర్?గా అబ్రార్? సెలబ్రేషన్?ను హసరంగ అనుకరించాడు. రెండు చేతులు కట్టుకొని 'పెవిలియన్?కు వెళ్లిపో' అన్నట్లు అబ్రార్ చేసే సెలబ్రేషన్?ను హసరంగా అనుకరించాడు. దీంతో అబ్రార్ తల కిందకు దించుకున్నాడు. ఇలా అబ్రార్?కు హసరంగ స్ట్రాంగ్? రిప్లై ఇచ్చాడు. ఈ ఇద్దరి మధ్య జరిగిన హీట్ సీన్స్? ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్? అయ్యాయి. ఈ మ్యాచ్?లో పాకిస్థాన్ కష్టం మీద నెగ్గింది. 134 రన్స్?ను 18 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి ఛేదించింది. ఇక మ్యాత్ అనంతరం షేక్?హ్యాండ్ ఇచ్చుకునే సమయంలో హసరంగ- అబ్రార్ ఒకరినొకరు ఎదురుపడ్డారు. మళ్లీ ఏదైనా గొడవ జరుగుతుందా అని అందరూ అనుకున్నారు. కానీ, అలాంటిది ఏమీ జరగలేదు. ఇద్దరూ క్రీడా స్ఫూర్తి ప్రదర్శించి ఇరువురు ఒక హగ్ ఇచ్చుకున్నారు.

## పాకిస్థాన్ ఫైనల్ అవకాశాలు సజీవం

సూపర్ 4లో తమ రెండో మ్యాచ్?లో నెగ్గిన పాకిస్థాన్ ఫైనల్ అవకాశాలను పాకిస్థాన్ సజీవంగా ఉంచుకుంది. తొలి మ్యాచ్?లో భారత్?తో ఓడిన పాక్, తాజాగా శ్రీలంకతో పోరుతో నెగ్గింది. 134 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని పాక్ అతి కష్టంమీద ఛేదించింది. చిన్న టార్గెట్?కే పాకిస్థాన్ చెమటోడ్చింది. 18ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి పాక్ లక్ష్యాన్ని అందుకుంది. నవాజ్ (38లి పరుగులు బీ 24 బంతుల్లో 3%ఇ4, 3ఇ%6), తలాత్ (32లి పరుగులుబీ 30 బంతుల్లో 4%ఇ%4) పాక్ విజయంలో కీలక పాత్ర పోషించారు. లంక బౌలర్లలో తీక్షణ, హసరగం చెరో 2 వికెట్లు, చమీర 1 వికెట్ పడగొట్టారు. శ్రీలంకను తక్కువ స్కోర్?కే పరిమితం చేసిన పాకిస్థాన్, బ్యాటింగ్?లో అంత ఈజీగా రాణించలేదు. ఓ దశలో 11.1 ఓవర్లకు 80 పరుగులే చేసి 5 వికెట్లు కోల్పోయింది. దీంతో మ్యాచ్ ఆసక్తికరంగా సాగింది. కానీ నవాజ్, తలాత్ జాగ్రత్తగా ఆడారు. నెమ్మదిగా పరుగులు చేస్తూ విజయం వైపు నడిపారు. అతి కష్టంమీద విజయం అందించి, పాక్?ను ఫైనల్ రేసులో నిలిపారు. తొలుత బ్యాటింగ్ చేసిన శ్రీలంక 8 వికెట్ల నష్టానికి 133 పరుగులే చేయగలిగింది. అఫ్రిది ధాటికి 18 పరుగులకే రెండు వికెట్లు కోల్పోయింది. నిసంక (8 పరుగులు), కుషాల్ మెండీస్ (0) ఔటయ్యారు. ఆ తర్వాత ఏ దశలోనూ కోలుకోలేకపోయింది. కెప్టెన్ అసలంక (20 పరుగులు), కుశాల్ పెరీరా (15 పరుగులు) ఇన్నింగ్స్‌ను కాస్త చక్కదిద్దారు. ఆ తర్వాత మళ్లీ పట్టు కోల్పోయింది. కమిందు మెండిస్ (50 పరుగులుబీ 44 బంతుల్లో 3%ఇ4, 2ఇ%6) పోరాటంతో శ్రీలంక ఆ మాత్రం గౌరవప్రదమైన స్కోర్ చేయగలిగింది. ఓ దశలో 58 పరుగులకే 5 వికెట్లు కోల్పోయిన ఆ జట్టును కమిందు ఆదుకున్నాడు. చివర్లో హసరంగ (15 పరుగులు), కరుణరత్నే (17) తలో చేయి వేశారు. పాక్ బౌలర్లలో షహీన్ షా అఫ్రిది 3, రవూఫ్, హుస్సేన్ తలాత్ 2 వికెట్లతో ఆ జట్టును దెబ్బతీశారు.



# లాటరీ ద్వారా పారదర్శకంగా కేటాయింపు

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్లగొండ సెప్టెంబర్ 25 (అక్షర కలం) :**



గురువారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని తన ఛాంబర్ లో నల్గొండ జిల్లాలోని (154 ) వైన్ షాపులకు లాటరీ ద్వారా కేటాయింపులు నిర్వహించారు. వీటికి శుక్రవారం నోటిఫికేషన్ జారీ చేయనున్నారు. మొత్తం 154 షాపుల కు గాను గౌడ





వర్గానికి 34,ఎస్ సి లకు 14,ఎస్ టి లకు 4 షాపులను లాటరీ ద్వారా కేటాయించినట్లు కలెక్టర్ తెలిపారు.తక్కినవి ఓపెన్ ఫర్ ఆల్ కేటగిరీ లో కేటాయించినట్లు వెల్లడించారు. జిల్లా ఎక్సైజ్ సుపరింటిండెంట్ సంతోష్, బి సి సంక్షేమ అధికారి, గృహ నిర్మాణ శాఖ పీడి రాజ్ కుమార్, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి శశికళ ,గిరిజన సంక్షేమ అధికారి చత్రు నాయక్, తదితరులు ఈ లాటరీ కార్యక్రమానికి హాజరయ్యారు.

# మరికల్ యువకునికి ఘన సన్మానం

**నారాయణపేట జిల్లా ప్రతినిధి , సెప్టెంబర్ 25, (అక్షర కలం)**

నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రానికి చెందిన కురువ దండు ఎల్లప్ప కుమారుడు హర్ష తేజ అని యువకుడు అండర్ 14 క్రికెట్ టీం కు సెలెక్ట్ కావడంతో నారాయణపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, సూర్యచంద్ర ఫౌండేషన్ అధినేత ఎస్. సూర్య మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం మరికల్ మండల కేంద్రంలో శాల్వాతో మన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి శ్యాంసుందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎల్. రాములు, రామకృష్ణారెడ్డి, వి. నాగరాజు, కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు కాటేకొండ ఆంజనేయులు, టైసన్ రాఘవేంద్ర , చెన్నయ్య, గోవర్ధన్, గాజుల మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.



**దండు ఎల్లప్ప గారి కుమారుడు అండర్ 14 కు క్రికెట్లోసెలెక్ట్ అయినందున కాంగ్రెస్ జిల్లా నాయకులు సూర్య మోహన్ రెడ్డి గారు తదితరులు సన్మానించడం జరిగింది**

# దేశాభివృద్ధికి జాతీయ రహదారుల పాత్ర కీలకం

**రూ.30 వేల కోట్లతో రోడ్ల నిర్మాణానికి కేంద్రం ఆమోదం**

**రాష్ట్రంలో రూ. 550 కోట్లతో నూతన రహదారుల నిర్మాణం**

**రూ.860 కోట్లతో 422 కి.మి. రోడ్లను రాష్ట్రానికి మంజూరు**

**కేంద్రమంత్రి నితిన్ గడ్కరీతో రహదారులపై చర్చ**

**మీడియా సమావేశంలో వెల్లడించిన కిషన్ రెడ్డి**

**కాంగ్రెస్, బిఆర్ఎస్‌లకు బిజెపి ఫోబియా పట్టుకుందని విమర్శలు**

**న్యూఢిల్లీ,(అక్షర కలం)**

దేశాభివృద్ధికి జాతీయ రహదారుల పాత్ర చాలా కీలకమని బిజెపి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. మారుమూల ప్రాంతాల్లో కూడా అభివృద్ధికి సరైన అడుగులు పడుతున్నాయని అన్నారు. ఈ సందర్భంగా ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ..వివిధ రాష్ట్రాలతో తెలంగాణకు జాతీయ రహదారులు అనుసంధానం అయ్యాయని, జాతీయ రహదారుల నిర్వహణ వల్ల దేశవ్యాప్తంగా రోడ్డు ప్రమాదాలు తగ్గాయని తెలియజేశారు. కేంద్రమంత్రి నితిన్ గడ్కరీతో సమావేశమై తెలంగాణ రహదారులపై చర్చించానని, రాష్ట్రంలో రూ. 550 కోట్లతో నూతన రహదారులకు నిర్మాణం చేపట్టాం అని పేర్కొన్నారు. రూ.860 కోట్లతో 422 కి.మి. రోడ్లను రాష్ట్రానికి మంజూరు చేశామని, రూ.30 వేల కోట్లకు పైగా నూతన జాతీయ రహదారుల నిర్మాణానికి కేంద్రం ఆమోదం తెలిపిందని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రజాప్రతినిధిగా.. తెలంగాణ రాష్ట్రానికి నిధులు, ప్రాజెక్టులు రావాలని, ప్రజలకు మేలు జరగాలని కోరుకునే వ్యక్తుల్లో ముందువరసలో నేనుంటాను.. మా మంత్రిత్వ శాఖలో.. తెలంగాణ ప్రాజెక్టులకోసం స్పెషల్ సెల్ ఏర్పాటు చేసుకుని.. అన్నిరకాల అభివృద్ధి పనులను మానిటర్ చేస్తున్నాను.. మా పార్టీ తెలంగాణ అభివృద్ధికి చిత్త శుద్ధితో పనిచేస్తుంది.. రీజనల్ రింగ్ రోడ్డు, హైదరాబాద్ మెట్రో విషయంలో.. అందరికంటే ముందే మేం ప్రొయాక్టివ్ గా వ్యవహరించామని తెలిపారు. ట్రిపుల్ ఆర్ కు ముందుగానే కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదనలు పంపింది.. మెట్రో విషయంలో.. రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన చేయాలి.. ఆర్థిక సంస్థలు రుణాలు ఇస్తున్నప్పుడు.. చాలా విషయాలపై స్పష్టత కావాలని అడుగుతారు.. మెట్రో విషయంలో కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రిని కలిసినపుడు.. వారు చాలా స్పష్టంగా చెప్పారు.. ఇప్పుడు మెట్రో రైల్ నిర్వహిస్తున్న ఎల్ అండ్ టి కొత్తగా నిర్మాణం చేపట్టనున్న కంపెనీ మధ్య ఏమైనా ఒప్పందం జరిగిందా అని ప్రశ్నించారు.. హైదరాబాద్ మెట్రో ఇప్పటికే నష్టాల్లో నడుస్తోంది.. ఇది రాష్ట్ర ప్రభుత్వంలోని అంశం. అది రాష్ట్ర ప్రభుత్వ వ్యవహారం. దీన్ని వారే తేల్చుకోవాలి.. మెట్రో అంశానికి అన్నిరకాలుగా మా సహకారం ఉంటుందని కిషన్ రెడ్డి తెలిపారు. కాళేశ్వరం పై సీబీఐ ప్రతిపాదనలు అందాయని పరిశీలనలో ఉందని తెలిపారు. బీఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలకు బీజేపీ ఫోబియా పట్టుకుంది... రెండు పార్టీలు అర్థం పర్థం లేకుండా, ఆధారాల్లేకుండా.. మాట్లాడుతున్నారు. మీరు మాకు నీతులు చెప్పాల్సిన అవసరం లేదు. తెలంగాణలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా.. మేం ఇండిపెండెంట్ గా ముందుకెళ్తాం.. ఈ రెండు పార్టీలకు ప్రత్యామ్నాయంగా.. బీజేపీని అధికారంలోకి తీసుకొచ్చే దిశగా పనిచేస్తున్నాం.. బీసీ రిజర్వేషన్ పెరగాలని అసెంబ్లీలో మద్దతిచ్చాం.. ఇది కేంద్ర ప్రభుత్వం పరిధిలోని అంశం కాదు. కాంగ్రెస్ పార్టీ తమ మేనిఫెస్టోలో పేర్కొన్నట్లుగా.. 42శాతం బిసి రిజర్వేషన్లు అమలు చేయాలన్నారు. ఇదే సందర్భంలో సీఎం రేవంత్ రెడ్డిపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. బీజేపీపై ప్రతి ఒక్కరూ ఆరోపణలు చేసే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్, బి ఆర్ ఎస్ పార్టీల నేతలు విచిత్రమైన మానసిక వ్యాధితో బాధపడుతున్నారని అన్నారు. వాళ్లకు బిజెపి ఫోబియా పట్టుకుందన్నారు. చిల్లర మాటలు, అవగాహన లేకుండా, ఆధారాలు లేకుండా మాట్లాడుతున్నారని తెలిపారు. బిజెపికి తెలంగాణలో ఎవరితో కలవాల్సిన అవసరం లేదన్నారు. కెసిఆర్, కేటీఆర్, బిఆర్ఎస్, కాంగ్రెస్‌లతో బిజెపి ఎప్పుడు కలవదని స్పష్టం చేశారు. కలిసి కాపురాలు చేసింది మీరు.. ఎన్నికల్లో పొత్తులు పెట్టుకుంది మీరు.. మంత్రి పదవులు పంచుకుంది మీరు.. బిజెపికి ఎటువంటి అవసరం లేదని ఫైర్ అయ్యారు. తెలంగాణలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా స్వతంత్రంగా పోటీ- చేస్తాం.. టిఆర్ఎస్, కాంగ్రెస్లకు ప్రత్యామ్నాయంగా అధికారంలోకి వచ్చేందుకే మా ప్రయత్నం చేస్తామని కిషన్ రెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి వ్యవహారశైలి సమంజసంగా లేదు. జెన్ జీ విషయంలో కేటీఆర్ వ్యాఖ్యలు దేశద్రోహ వ్యాఖ్యలు.. నేపాల్ లో జరిగినట్లుగా.. పీఎం ఇంటిపైనా, మంత్రుల ఇంటిపైనా.. న్యాయస్థానాలపైనా దాడులు జరిగినట్లుగా.. ఇక్కడ జరగాలని కేటీఆర్ భావిస్తున్నారా? బాబా సాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ఇక్కడ అమలవుతోంది.. దేశంలో సమర్థవంతమైన నాయకత్వం ఉంది. అభివృద్ధి వేగవంతంగా సాగుతోంది. ప్రపంచ దేశాలతో పోలిస్తే.. మనం వేగంగా పురోగతి సాధిస్తున్నాం. ఇలాంటి పరిస్థితుల్లో.. కొందరు దివాళాకోరు మాటలు మాట్లాడం సరికాదు. ప్రజలు ఇలాంటి వ్యాఖ్యలను ఖండించాలని సంచలన వ్యాఖ్యలు చేశారు.

# పనిచేసే చోటనే ఉద్యోగులకు గృహ సముదాయాలు ఉండటంవల్ల ఎంతో ఉపయోగకరం

**రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి**





**సూర్యాపేట సెప్టెంబర్ 25 (అక్షర కలం):**

గురువారం ఆయన సూర్యాపేట సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలో ఆవరణలో 8 కోట్ల 74 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన జిల్లా కలెక్టర్,అదనపు కలెక్టర్,డిఆర్వో, జిల్లా అధికారుల నివాస భవనములను ప్రారంభించారు. పర్యాటక సంస్థ కార్పొరేషన్ పటేల్ రమేష్ రెడ్డి, కోదాడ శాసన సభ్యురాలు ఉత్తమ్ పద్మావతి రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్, అదనపు కలెక్టర్ కే సీతారామారావు, మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, ఆర్డీఓ వేణుమాధవ్ రావు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పండిత్ దీన్ దాయల్ ఉపాధ్యాయ గారికి నివాళులు అర్పించిన బీజేపీ హుస్నాబాద్ పట్టణ నాయకులు..

**హుస్నాబాద్ సెప్టెంబర్ 25 అక్షర కలం :**



ఈ రోజు హుస్నాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో బీజేపీ హుస్నాబాద్ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు ఆధ్వర్యంలో భారతీయ జనసంఘ్ అధ్యక్షులు పండిత్ దీన్ దాయల్ ఉపాధ్యాయ గారి జయంతి సందర్భంగా ఆ మహనీయుడు ఈ దేశానికి చేసిన సేవలను స్మరిస్తూ, ఆయన చిత్రానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బత్తుల శంకర్ బాబు మాట్లాడుతూ పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ ఒక విశిష్ట జాతీయవాద రాజకీయ ఆలోచనాపరుడు, తత్వవేత్త, ఆర్థికవేత్త, సామాజిక శాస్త్రవేత్త మరియు భారతీయ సంస్కృతి మరియు సంప్రదాయాలను విశ్వసించే వ్యక్తిగా గుర్తింపు పొందారు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ మాజీ అధ్యక్షుడు, భారతీయ జనతా పార్టీ హైందవ రాష్ట్ర సిద్ధాంతకర్త పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ 1916 సెప్టెంబర్ 25న ఉత్తర ప్రదేశ్ లోని మధుర దగ్గర 'నగ్ల చంద్రభాన్' అనే గ్రామంలో జన్మించారు. 1937లో మొదటి కొద్దిమంది స్వయంసేవకులలో ఒకరిగా చేరి ప్రాదేశిక సహ ప్రచారక్ స్థాయికి ఎదిగారు. పేదల అభ్యున్నతి, ఉత్పత్తి మరియు ఆర్థిక కార్యకలాపాలలో స్థానిక భాగస్వామ్యం, ప్రజా అవగాహన మరియు మేల్కొలుపు ఆయనకు ప్రాథమిక ఆందోళనలు. 'సనాతన' సంప్రదాయాలను విశ్వసించే ఆయన తన జీవితాన్ని ప్రజల అభ్యున్నతి కోసం అంకితం చేశారు. డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ నేతృత్వంలోని భారతీయ జనసంఘ్‌లో చేరి, ప్రధాన కార్యదర్శిగా, అధ్యక్షుడిగా పనిచేశారు. డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ తన నైపుణ్యాలు మరియు సామర్థ్యంతో ఆకట్టుకుని, "నాకు ఇద్దరు దీన్‌దయాళ్‌లు ఉంటే, నేను భారతదేశ రాజకీయ ముఖాన్ని మార్చగలను" అని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ హుస్నాబాద్ పట్టణ ఉపాధ్యక్షులు వేల్పుల నాగార్జున్, బోడిగే వెంకటేష్, ప్రధాన కార్యదర్శులు గాదాసు రాంప్రసాద్, పోలోజు రాజేందర్ చారీ, కార్యదర్శులు వడ్డెపల్లి లక్ష్మయ్య, బొప్పిశెట్టి సాయిరామ్, బీజేపీ సీనియర్ నాయకులు తోట సమ్మయ్య, వరియోగుల అనంతస్వామి, కాంసాని లక్ష్మణ్, బోనగిరి రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఏడుపాయల దుర్గమ్మ ను దర్శించుకున్న....

**కొల్చారం, సెప్టెంబర్ 25 ( అక్షర కలం):-**

దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా రాష్ట్రంలో ప్రసిద్ధి చెందిన మంజీరా నది తీరాన వెలిసిన ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన శ్రీ ఏడుపాయల వన దుర్గభవాని మాత అమ్మవారిని గురువారం మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి దర్శించుకున్నారు. ఆమెకు పండితులు, స్వాగతం పలికారు వనదుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందించారు. శ్రీ కూష్మాండ దేవి అలంకారంలో ఉన్న అమ్మవారిని ఆమె దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సుహాసిని రెడ్డి మాట్లాడుతూ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని దుర్గమ్మను కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలోప్రముఖ సంఘసేవకులు బండారి గంగాధర్, మాజీ ఎంపీపీ సావిత్రి రెడ్డి, నాయకులు మీరాజ బుచ్చిరెడ్డి, స్రవంతి, చిరంజీవి, సునీల్ యాదవ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల సమస్యలపై కొల్చారం మండల అధికారులతో ఎమ్మెల్యే రివ్యూ మీటింగ్....

**- పంచాయతీ కార్యదర్శుల సేవలు అభినందనీయం ఎమ్మెల్యే...**

**కొల్చారం సెప్టెంబర్ 25 ( అక్షర కలం):**

గురువారం కొల్చారం మండల పరిషత్ సమావేశ మందిరంలో మండల ప్రత్యేక అధికారి జిల్లా విద్యాధికారి ప్రొఫెసర్ అధ్యక్షతన మండల స్థాయి అధికారులు పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక అధికారులతో మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, సమస్యలు,, మిషన్ భగీరథ తాగునీటి సరఫరా తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఏడాదికాలంగా పంచాయతీ కార్యదర్శులకు నిధులు రాకున్నా అప్పులు చేసి ఇంట్లో బంగారాన్ని కుదువ పెట్టి గ్రామపంచాయతీలలో అభివృద్ధి పనులు పంచాయతీ కార్యదర్శులు చేస్తున్నారని ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శులు సేవలను ఎమ్మెల్యే కొనియాడారు.



మండలంలో ఒక గ్రామ పంచాయతీ కార్యదర్శి గ్రామ జనాభా కు అనుగుణంగా రూ. 2 నుండి రూ.5 లక్షల వరకు అప్పులు చేశారన్ లేదు, రెండు సంవత్సరాలుగా పంచాయతీ పాలకవర్గాలు లేకపోవడం ఏడాదికాలంగా ప్రభుత్వం నిధులు రాకుండా గ్రామపంచాయతీలను పంచాయతీ కార్యదర్శులు నెట్టుకు వస్తున్నారన్నారు. గ్రామపంచాయతీ కార్యదర్శులు పై భారం తగ్గాలంటే ప్రతి ఆవాసానికి మిషన్ భగీరథ తాగునీరు సరఫరా కావాలని ఆ దిశగా మిషన్ భగీరథ అధికారులు చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే మిషిన్ భగీరథ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు ఉపాధి హామీ పథకంలో ప్రహరీ గోడల నిర్మించేలా ప్రతిపాదన లను సిద్ధం చేయాలని, ఎంఈఓ సత్యనారాయణరావు ను ఆదేశించారు. కొంగోడు, అంసన్పల్లి వసరం తండాలో రెవెన్యూ అటవీ శాఖల మధ్య వివాదంతో రైతులకు గతంలో పట్టాలు ఇచ్చినప్పటికీ ఇంకా రైతులు పంటలు సాగు చేసుకోవడం లేదని వెంటనే ఆ సమస్య పరిష్కరిరెండు సంవత్సరాలుగా పంచాయతీ పాలకవర్గాలు లేకపోవడం ఏడాదికాలంగా ప్రభుత్వం నిధులు రాకుండా గ్రామపంచాయతీలను పంచాయతీ కార్యదర్శులు నెట్టుకు వస్తున్నారన్నారు. గ్రామపంచాయతీ కార్యదర్శులు పై భారం తగ్గాలంటే ప్రతి ఆవాసానికి మిషన్ భగీరథ తాగునీరు సరఫరా కావాలని ఆ దిశగా మిషన్ భగీరథ అధికారులు చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే మిషిన్ భగీరథ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు ఉపాధి హామీ పథకంలో ప్రహరీ గోడల నిర్మించేలా ప్రతిపాదన లను సిద్ధం చేయాలని, ఎంఈఓ సత్యనారాయణరావు ను ఆదేశించారు. కొంగోడు, అంసన్పల్లి వసరం తండాలో రెవెన్యూ అటవీ శాఖల మధ్య వివాదంతో రైతులకు గతంలో పట్టాలు ఇచ్చినప్పటికీ ఇంకా రైతులు పంటలు సాగు చేసుకోవడం లేదని వెంటనే ఆ సమస్య పరిష్కరించేలా చర్య తీసుకోవాలని తహసిల్దార్ శ్రీనివాసచారికి ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రఫిక్ ఉన్నిసా బేగం, డిప్యూటీ తహసిల్దార్ నాగవర్ధన్ , ఎంపీ ఓ కృష్ణవేణి, మండలంలోని పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక






# మిరాయ్ థియేటర్ల ఓజి సందడి

పవన్ కల్యాణ్ హీరోగా దర్శకుడు సుజీత్ తెరకెక్కించిన చిత్రం 'ఓజీ' పై భారీ అంచనాలు నెలకొన్నాయి. పవన్ అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తోన్న ఈ సినిమా గురువారం ప్రేక్షకుల ముందుకురానుంది. తాజాగా ఈ చిత్రం కోసం 'మిరాయ్' నిర్మాత విశ్వప్రసాద్ ఒక గొప్ప నిర్ణయం






తీసుకున్నారు. సెప్టెంబర్ 12న తేజ సజ్జా నటించిన 'మిరాయ్' ప్రపంచవ్యాప్తంగా విడుదలై మంచి విజయాన్ని సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. ఇప్పటికీ ఈ చిత్రం ప్రదర్శితమవుతోన్న థియేటర్స్‌లో హౌస్‌ఫుల్ బోర్డులు కనిపిస్తున్నాయి. తాజాగా ఈ సినిమా నిర్మాత విశ్వప్రసాద్ పవన్‌కల్యాణ్ కోసం గొప్ప నిర్ణయం తీసుకున్నారు. సెప్టెంబర్ 25న 'మిరాయ్' థియేటర్స్ కొన్నింటిలో 'ఓజీ'ని ప్రదర్శించేందుకు అనుమతి ఇచ్చారు. మళ్లీ సెప్టెంబర్ 26 నుంచి యధాతథంగా ఆ థియేటర్స్‌లో 'మిరాయ్'ను ప్రదర్శించనున్నారు. దీంతో విశ్వప్రసాద్ నిర్ణయంపై పవన్ అభిమానులు ప్రశంసలు కురిపిస్తున్నారు. నార్త్ అమెరికాలో ఓజీ సినిమా డిజిటల్ ప్రింట్‌లు ఇంకా అందలేదని, కొన్ని కారణాల వల్ల కెనడాలో ఓజీ సినిమాను ప్రదర్శించడం లేదని ఇటీవల నిర్మాణ సంస్థ పోస్ట్ పెట్టిన విషయం తెలిసిందే. ఇప్పుడు వీటికి లైన్ క్లియరైంది. ప్రింట్‌లు అందినట్లు- డిస్ట్రిబ్యూటర్లు ఎక్స్ వేదికగా తెలిపారు.



# నాగ్ వందో సినిమాపై సర్వత్రా చర్చ


## తమిళ డైరెక్టర్ రా కార్తీక్ దర్శకత్వంలో అంటూ చక్కర్లు

**ఈ ఏడాది కుబేర, కూలీ సినిమాలతో సూపర్ హిట్స్ అందుకున్నాడు టాలీవుడ్ యాక్టర్ అక్కినేని నాగార్జున. నాగ్ ఇటీ-వలే కూలీ సినిమాతో సిల్వర్ స్క్రీన్‌పై మెరిసిన విషయం తెలిసిందే. ఇక నాగార్జున కెరీర్‌లో ల్యాండ్ మార్క్ సినిమాగా నిలిచిపోయే 100వ ప్రాజెక్ట్‌పై కొత్త అప్‌డేట్ ఎప్పుడెప్పుడొసు ్తందా..? అని మూవీ లవర్స్‌తోపాటు- అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. వారి కోసం నాగ్ వందో సినిమాకు సంబంధించిన క్రేజీ వార్త ఒకటి తెరపైకి వచ్చింది. ఈ చిత్రాన్ని తమిళ దర్శకుడు కార్తీక్ డైరెక్ట్ చేయబోతున్నాడట. త్వరలోనే ఈ సినిమాకు సంబంధించిన అధికారిక ప్రకటన చేయబోతున్నారని ఇన్‌సైడ్ టాక్. అంతేకాదు ఈ మూవీని నాగార్జున 2026 మే నెలలో సమ్మర్ కానుకగా అభిమానుల ముందుకు తీసుకురావాలని ఫిక్స్ అయినట్టు- సమాచారం. రాబోయే రోజుల్లో నాగ్ 100 సినిమాకు సంబంధించిన మరిన్ని వివరాలపై స్పష్టత రానుంది. యూనిక్ స్టోరీ -టె-ల్లింగ్, థ్రిల్లింగ్ కథనాలతో తనదైన మార్క్ చూపించే రా కార్తీక్ నాగార్జున కెరీర్ మైల్‌స్టోన్ సినిమాకు దర్శకత్వం వహించబోతున్నాడన్న వార్త ఇప్పుడు ఇండస్ట్రీ సర్కిల్‌లో రౌండప్ చేస్తోంది. ఇంతకీ రా కార్తీక్ నాగ్ కోసం ఎలాంటి కథను సిద్ధం చేశాడు. కూలీలో తొలిసారి నెగెటివ్ షేడ్స్ ఉన్న పాత్రలో నటించిన నాగార్జున మరి రా కార్తీక్‌తో ఎలాంటి కథ చేయబోతున్నాడన్నది అందరిలో ఉత్కంఠ నెలకొంది.**



# సైయారా మోజులో కొట్టుకుపోయిన తన్వి ది గ్రేట్

ఇటీవల విడుదలై యూత్‌లో మంచి క్రేజ్ సంపాదించుకున్న చిత్రం 'సైయారా' . చిన్న సినిమాగా వచ్చి భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. అయితే ఈ విజయం పై ప్రముఖ నటుడు, దర్శకుడు అనుపమ్ ఖేర్ కొంత అసమనంగా ఉన్నారు. కారణం తాను దర్శకత్వం వహించిన 'తన్వి ది గ్రేట్' కూడా అదే రోజు విడుదలైంది, కానీ 'సైయారా' హిట్ కావడంతో..తన సినిమా ఎవరు గుర్తించలేదు..దీంతో 'తన్వి ది గ్రేట్' కోసం నాలుగేళ్లు కష్టపడ్డాను. ఒక సంవత్సరం స్క్రిప్ట్ రాయడానికి, ఇంకో సంవత్సరం సంగీతానికి సమయం కేటాయించాను. కానీ 'సైయారా' తో పాటు- మా సినిమా విడుదల కావడం దురదృష్టం 'తన్వి ది గ్రేట్' డిజాస్టర్‌గా మిగిలిపోయింది. నా వెంట ఉన్న 200 మందికి పైగా టీమ్ సభ్యుల కష్టం వృధా అయిందని అనుపమ్ చెప్పారు. అదే సందర్భంలో ఆయన సినిమా ఎదుర్కొన్న ఇబ్బందులు గురించి కూడా ప్రస్తావించారు..







# సాయిపల్లవికి కలైమామణి పురస్కారం

తమిళనాడు ప్రభుత్వం ప్రతిష్ఠాత్మక కలైమామణి పురస్కారాలను బుధవారం ప్రకటించింది. సాయి పల్లవి, ఏస్‌జే సూర్యలతో పాటు- మరో 90 మందికి ప్రభుత్వం ఈ అవార్డులను ప్రకటించింది. కళారంగంలో ప్రతిభ కనబరుస్తోన్న వారికి ప్రతి ఏడాది ఈ పురస్కారాలను అందిస్తారు. 2021, 2022, 2023 సంవత్సరాలకు గాను ఏడాదికి 30 మందికి చొప్పున బుధవారం 90 మంది కళాకారులకు ప్రభుత్వం కలైమామణి అవార్డులు ప్రకటించింది. 2021 సంవత్సరానికి గాను నటి సాయిపల్లవి, నటుడు, దర్శకుడు ఎస్.జె.సూర్య సహా ఐదుగురు అవార్డును సొంతం చేసుకున్నారు. 2023కు సంగీత దర్శకుడు అనిరుధ్‌తో పాటు- మరో ఆరుగురు కలైమామణి పురస్కారాన్ని అందుకోనున్నారు. ఎం.ఎస్.సుబ్బులక్ష్మి పురస్కారాన్ని ప్రకటించారు.



# పేట శక్తి పీఠంను దర్శించుకోవడం నా అదృష్టంగా భావిస్తున్నాను, సినీ నటి కుమారి దుర్గ..





నారాయణ పేట జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్, 25, (అక్షర కలం)

జిల్లా కేంద్రంలోని శ్రీ సంత్ మఠ మూల మహా సంస్థానం , శక్తిపీఠం ఆధ్వర్యంలో శ్రీదేవి శరన్నవరాత్రి బ్రహ్మోత్సవాలలో నాలుగవ రోజు శక్తి పీఠం అమ్మవారు శ్రీ కాత్యాయని దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ప్రముఖ తెలుగు సీరియల్ ,సినీ నటీ కుమారి దుర్గ పేట శక్తి పీఠంను దర్శించుకుని బ్రహ్మోత్సవాలలో ప్రత్యేక పూజలు నిర్వహించి , హెూమములో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నటి కుమారి దుర్గ మాట్లాడుతూ పేట శక్తి పీఠంను దర్శించుకోవడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నాను అని అన్నారు. సాయంత్రం జ్ఞాన యజ్ఞంలో భాగంగా జరిగిన ఆధ్యాత్మిక ప్రవచన కార్యక్రమంలో లిపూజ్య శ్రీ డాఎఎ స్వామి శాంతానంద పురోహిత్ భక్తులనుద్దేశించి ప్రవచనం చేయగా,ఇట్టి కార్యక్రమానికి సీరియల్ , సినీ నటీ కుమారి దుర్గ ముఖ్య అతిథి గా పాల్గొన్నారు.మధ్యాహ్నం మరియు రాత్రి రెండు పూటలా వందలాది మంది భక్తులకు అన్నదానం చేపట్టారు. ఇట్టి కార్యక్రమాలలో శక్తి పీఠం ట్రస్ట్ సభ్యులు ఉట్కూర్ విభావసు పురోహిత్ , దోమ సుధాకర్ , నంది రాజశేఖర్, కర్నె గంగాధర్ రెడ్డి తదితర భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మాకు న్యాయం చేయండి

**రోడ్డు ప్రమాదం సమయంలో బంగారం నగలు మాయం చేశారు**

**పోలీసుల నిర్లక్ష్యమే నష్టానికి కారణం..?**

**విలేకరుల సమావేశంలో బాధితురాలు ఇంటూరి ధనలక్ష్మీ**




అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

ఖమ్మం: టూ వీలర్ పై వెళ్తున్న నన్ను, బోడేపుడి నరేష్ ను కారుతో ఢీకొట్టి, మాకు తీవ్ర గాయాలైన ఘటనలో కేసు నమోదైనప్పటికీ తిరిగి కేసు క్లోజ్ చేయడం వల్ల మాకు న్యాయం జరగలేదని, ఇంటూరి ధనలక్ష్మీ ఆరోపించారు ఖమ్మం ప్రెస్ క్లబ్ లో గురువారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఇంటూరి ధనలక్ష్మీ మాట్లాడుతూ... అక్టోబర్ 14, 2022న వైరా బ్రిడ్జి పై టూ వీలర్ తో వెళ్తున్న మమ్మల్ని వెనుకనుంచి కారు ఢీ కొట్టి యాక్సిడెంట్ జరగడం వలన మూడు దంతాలు ఊడిపోయి కాలు ఫ్యాక్చర్ అయి, తలలో రక్తం గడ్డకట్టి స్పృహలో లేని మమ్ములను అంబులెన్స్ డ్రైవర్ ప్రభుత్వ ఆసుపత్రికి కాకుండా ప్రయివేట్ ఆసుపత్రికి తీసుకువెళ్లాడని, మా బ్యాగులో ఉన్న డబ్బులు, బంగారు వస్తువులు పోయాయని, అంబులెన్స్ డ్రైవర్ పై అనుమానం వ్యక్తం చేశారు. వైద్యం చేయించుకోవడానికి రూ. 5లక్షలు ఖర్చు అయ్యాయని తెలిపారు. వైరా పోలీసులు యాక్సిడెంట్ చేసిన కారును గుర్తించలేదని, పట్టించుకోకుండా మాకు అన్యాయం చేశారని ఆరోపించారు. పూర్తి స్థాయిలో విచారణ జరిపి, న్యాయం చేయాలని వేడుకుంది.యాక్సిడెంట్ చేసిన కారులోని ఓ మహిళ అంబులెన్స్లో హాస్పటల్ వరకు వచ్చిందని, మా బ్యాగులు వస్తువులు అన్నీ కూడా అంబులెన్స్ డ్రైవర్, అంబులెన్స్ లో వచ్చిన మహిళ వద్ద ఉన్నాయని, వాటికి సంబంధించిన సిసి ఫుటేజ్ లో కనిపిస్తున్న కూడా పోలీసులు వారిని గుర్తించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఐదు లక్షల వరకు ఖర్చు అయిందని బంగారం నగలు పోయి నష్టానికి గురయ్యామని, కేసును దర్యాప్తు చేయాల్సిన పోలీసులు ఆ కేసును నీరు కార్చి క్లోజ్ చేయటం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసుల నిర్లక్ష్యం వల్ల తనకు అన్యాయం ఎదురైందని, ఈ కేసులో నిర్లక్ష్యంగా వ్యవహరించిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బంగారం నగలు చోరీ చేసిన అంబులెన్స్ డ్రైవర్ పై అదేవిధంగా అంబులెన్స్ లో వచ్చిన మహిళపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. తమకు న్యాయం జరిగేవరకు ఎంతవరకు అయినా పోరాడుతామని అన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లో ఉచిత కంటి వైద్య శిబిరం

చిట్యాల అక్షర కలం, ప్రతినిధి

లయన్స్ క్లబ్ ఆఫ్ చిట్యాల వారి ఆధ్వర్యంలో వెలిమినేడు గ్రామంలో గ్రామపంచాయతీ ఆవరణలో లయన్స్ కల్బ్ సూర్యాపేట వారి కంటి ఆసుపత్రి సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సిఐ కె. నాగరాజు, ఎస్ఐ రవికుమార్ లు పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాట్లాడుతూ లయన్స్ కల్బ్ వారు ఇలాంటి ఉచిత సేవ ఏర్పాట్లు ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయం అని ఇలానే మరెన్నో కార్యక్రమాలు చేపట్టాలన్నారు. విజన్ టెక్నిషియాన్ దేవులపల్లి ఫణికుమార్, క్యాంప్ ఆర్గనైజర్ బాణాల వీరేందర్ చారి ల నేతృత్వంలో కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమం నిర్వహణకు సహకరించిన మాజీ ఉప సర్పంచ్ మహంకాళి మత్స్యగిరి, పంచాయతీ సెక్రటరీ లింగస్వామి లకు లయన్స్ కల్బ్ ఆఫ్ చిట్యాల వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో లయన్స్ కల్బ్ అధ్యక్షులు జనగాం రవీందర్, ప్రధాన కార్యదర్శి రేగులగడ్డ నర్సింహా, ట్రెజరర్ కొల్లోజు శ్రీకాంత్, లయన్స్ బాద్యులు పాటి మాధవరెడ్డి, పొన్నం లక్ష్మయ్య, పంతంగి కరుణాకర్, కంభంపాటి సతీష్, బాలగోని రాజు మరియు గ్రామ పెద్దలు, వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా కేంద్రంలో పోలీస్ కమాండ్ కంట్రోల్ రూమ్

## ప్రజలలో విస్తృత ప్రచారం కల్పించాలని రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి

సూర్యాపేట సెప్టెంబర్ 25 అక్షర కలం:

గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన పోలీసు కాప్స్ ఫిట్ నెస్ కేంద్రాన్ని, సబ్సిడరీ పోలీస్







క్యాంటీన్ ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణలో 24 గంటలు పని చేసే పోలీస్ సిబ్బంది సంక్షేమం ప్రభుత్వంపై ఉందని అన్నారు.ఇందులో భాగంగానే ప్రతినెల పోలీసులకు సరుకుల కొనుగోలులో ఆదా చేసేందుకుగాను సబ్సిడీ క్యాంటీన్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అలాగే ప్రతి పోలీసు తప్పనిసరిగా ఫిట్ నెస్ ని రక్షించుకోవాలన్నారు. పోలీస్ క్యాంటీన్ వల్ల జిల్లాలో సుమారు 1500 మంది పోలీస్ సిబ్బందికి మేలు కలుగుతుందన్నారు.తెలంగాణ పోలీస్ దేశానికి ఆదర్శం అని అలాంటి పోలీసుల గౌరవాన్ని కాపాడేందుకు తాము ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామన్నారు. జిల్లాలో నిర్వహిస్తున్న పోలీస్ ప్రజా భరోసాను మరింత ముందుకు తీసుకెళ్లాలని శాంతిభద్రతల పరిరక్షణలో కచ్చితంగా వ్యవహరించాలని ముఖ్యంగా మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని మహిళల పట్ల అసభ్యకరంగా అనుచితంగా ప్రవర్తించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, గంజాయి నిర్మూలనకు కళాశాలలో అవగాహన కార్యక్రమాలను కల్పించాలని విద్యార్థులకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని నకిలీ విత్తనాల పట్ల చౌకధర దుకాణాల ద్వారా సరఫరా చేసే బియ్యం అక్రమ రవాణా కాకుండా చెక్ పోస్ట్ లను పటిష్టం చేయడమే కాకుండా పోలీసులు గట్టి నిఘా ఉంచాలని డ్రంక్ అండ్ డ్రైవ్ చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించారు సూర్యాపేట జిల్లా కేంద్రంలో పోలీస్ పరియడ్ గ్రౌండ్ నిర్మాణానికి గాను ప్రభుత్వం ద్వారా 30 లక్షలు రూపాయలు నిధులను మంజూరు చేయిస్తానని మంత్రి హామీ ఇచ్చారు.జిల్లా ఎస్పీ నరసింహ మాట్లాడుతూ సూర్యాపేట జిల్లాలో పోలీస్ ప్రజా భరోసా ద్వారా మారుమూల గ్రామాల ప్రాంతాలకు వెళ్లి ప్రజల వద్దకు వెళ్లి ప్రజలకు శాంతిభద్రతలు అందిస్తున్నామని రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా 2025 సంవత్సరంలో తగ్గించామని గంజాను అరికట్టడంలో భాగంగా 110 కిలోల గంజా ను స్వాధీనం చేసుకున్నామని సైబర్ నేరాల నియంత్రణ తగ్గిస్తున్నామని తెలిపారు. జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్,మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, రైతు కమిషన్ సభ్యుడు చెవిటి వెంకన్న యాదవ్, అదనపు ఎస్పి,డీఎస్పీలు పోలీస్ సిబ్బంది,అధికారులు, ఉన్నారు.

# అంకిత భావంతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి చంద్రబాబు

**మెగా డీఎస్సీ నియామకాలతో నిరుద్యోగ యువతలో హర్షం**

**పౌరసరఫరాల శాఖ డైరెక్టర్ పట్టాభి**

**వీఆర్సీ సెంటర్లో చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం**




నెల్లూరు నగరం సెప్టెంబర్ 25 (అక్షర కలం):

ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు కూటమి ప్రభుత్వ ఏర్పడిన అనంతరం కేవలం 15 నెలలోనే 16,347 మంది డీఎస్సీ అభ్యర్థులకు నియామక పత్రాలను అందించి చరిత్ర సృష్టించిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని, విజనరి నాయకుడు చంద్రబాబు, లోకేష్, పవన్ కళ్యాణ్ లు అంకితభావంతో పనిచేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ డైరెక్టర్ వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి పేర్కొన్నారు. గురువారం నగరంలోని స్థానిక వి ఆర్ కళాశాల సెంటర్లో తెలుగుదేశం పార్టీ యువ నేత కృష్ణ యాదవ్ నేతృత్వంలో మెగా డీఎస్సీ నియామక పత్రాలు అందించిన సందర్భంగా చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి విచ్చేసి మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చిన అనంతరం నిరుద్యోగుల్లో, మహిళల్లో, అన్ని వర్గాల ప్రజల్లో హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయన్నారు ముఖ్యంగా మహిళలకు ఉచిత బస్సు, సంవత్సరానికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, అలాగే నిరుద్యోగ యువతకు డీఎస్సీ ప్రకటించి నియామకాలు చేపట్టిన ఏకైక ప్రభుత్వంగా కూటమి ప్రభుత్వం నిలుస్తుందన్నారు. రాష్ట్ర ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లు గడిచిన 16 నెలల్లో ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని నెరవేరుస్తు ముందుకు సాగుతున్నారన్నారు. గత వైసీపీ ప్రభుత్వం నాడు నేడు పేరుతో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని, గోడలకు బెంచీలకు రంగులు కొట్టి ఏదో సాధించామని చెప్పుకున్నారని పట్టాభి ఆరోపించారు. ఉపాధ్యాయ నియామకాలు చేపట్టకుండా నిరుద్యోగ యువతను జగన్ ప్రభుత్వం ఘోరంగా మోసం చేసిందన్నారు. నేడు విజనరీ లీడర్ చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని చెప్పుకొచ్చారు.

# మన్యం భాయ్ లో దుర్గామాత ఊరేగింపు.

**మైసమ్మ యూత్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు.**

నల్లగొండ సెప్టెంబర్ 25 అక్షర కలం ప్రతినిధి,

నల్లగొండ పట్టణంలోని మిర్యాలగూడ రోడ్ మన్యం భాయ్ లో గురువారం మైసమ్మ యూత్ ఆధ్వర్యంలో దుర్గామాత అమ్మవారికి విశేష అభిషేకము, మంగళ గౌరీ పూజ కార్యక్రమాలను అత్యంత వైభవంగా, ఆనందోత్సవాలతో నిర్వహించారు. దుర్గామాత అమ్మవారి విగ్రహాన్ని పురవీధుల్లో ఊరేగింపుగా శోభాయాత్ర ప్రత్యేక వాహనంలో చేపట్టారు. కమిటీ సభ్యులు, అన్నదాన వితరణ ను స్కంద హాస్పిటల్ నిర్వాహకులు డాక్టర్ సోంబాబు ఆధ్వర్యంలో చేపట్టారు. అమ్మవారి మణిమాలను భవాని మాత మాలధార భక్తుడు పెండ్యాల శ్రీనివాస్ స్వీకరించారు.గురు స్వాములు ,కమిటీ సభ్యులు సందీప్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ధనుష్, అజయ్, దుర్గామాత భక్తులు, మన్యం భాయ్ పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# భవన నిర్మాణ పనులను తక్షణమే మొదలుపెట్టాలి

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**



మునుగోడు సెప్టెంబర్ 25 అక్షర కలం :




గురువారం ఆమె మునుగోడు తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా భూ భారతి దరఖాస్తులు, భూములకు సంబంధించిన సమస్యలు, దరఖాస్తుల పరిష్కారం, తదితర వివరాలను తహసిల్దార్ నరేష్ ద్వారా అడిగి తెలుసుకున్నారు. వివిధ పనుల నిమిత్తం కార్యాలయానికి వచ్చే రైతులు, ప్రజల దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, అదేవిధంగా ప్రజావాణి ఫిర్యాదులను సైతం ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు.అనంతరం జిల్లా కలెక్టర్ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల భవన నిర్మాణం చేపట్టనున్న స్థలాన్ని పరిశీలించారు. పాఠశాల నిర్మాణ పనులు ఇంకా ప్రారంభం కానందున అక్కడినుండే ఈ డబ్ల్యూ ఐడిసి ఇంజనీరింగ్ అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి వెంటనే పాఠశాల నిర్మాణ పనులను మొదలు పెట్టాలని ఆదేశించారు. స్థలానికి సంబంధించిన అడ్వాన్స్ పొజిషన్ వివరాలను జిల్లా కలెక్టర్ చండూర్ ఆర్డీవో శ్రీదేవిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్సియల్ పాఠశాలకు వెళ్లే రహదారి , పరిసరాలను పరిశీలించారు. చండూర్ ఆర్డీవో శ్రీదేవి, మునుగోడు తహసిల్దార్ నరేష్, ఎంపీడీవో యుగంధర్ రెడ్డి, తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు .

# జిల్లాలో సన్నబియ్యం పంపిణీకి ప్రత్యేక సంచులు

నల్లగొండ సెప్టెంబర్,25 అక్షర కలం :

తెలంగాణ ప్రభుత్వం రేషన్ కార్డుదారులకు పంపిణీ చేస్తున్న సన్నబియ్యం కోసం ప్రత్యేక సంచులను అందుబాటులోకి తీసుకువచ్చింది. దానిలో భాగంగా నల్లగొండ జిల్లాకు 4.65 లక్షల సంచులను మండల స్థాయి గోదాములకు పంపించడం జరిగింది . ఇట్టి సంచులను జిల్లాలోని రేషన్ కార్డుదారులకు ఒకటి చొప్పున ఈనెల రేషన్ తోపాటు అందజేయనున్నారు "రేషన్ కార్డుపై అందరికీ సన్నబియ్యం %-% ప్రజా ప్రభుత్వంతోనే సాధ్యం" అనే నినాదంతో ఇట్టి సంచులు ముద్రితమైనాయి.



# వారాహి దేవి రూపంలో అమ్మవారు



**మంగపేట, సెప్టెంబర్ 25 ( అక్షర కలం ) :**

మండల కేంద్రమైన మంగపేటలోని శ్రీ ఉమా చంద్రశేఖర స్వామి ఆలయంలో నిర్వహిస్తున్న ఉమా దేవి శరన్నవరాత్రి మహోత్సవంలో భాగంగా నాలుగవ రోజైన గురువారం వారాహి దేవి రూపంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ అర్చకులు విస్సావజ్జుల నరేష్ శర్మ ఆధ్వర్యంలో గురువారం ఉదయం అమ్మవారిని వారాహి దేవి రూపంలో అత్యంత వైభవంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారాహి దేవి అవతారంలో ఉన్న అమ్మవారిని దర్శించుకోడానికి భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. ఆలయానికి విచ్చేసిన భక్తుల గోత్ర నామాలతో పూజలు నిర్వహించిన అర్చకులు విస్సావజ్జుల నరేష్ శర్మ అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ కమిటీ చైర్మన్ కోలగట్ల నరేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఆలయ కమిటీ సభ్యులు తగిన ఏర్పాట్లు చేశారు.

# వెలుగని విద్యుత్ దీపాలు.

**అక్షర కలం కొండమల్లేపల్లి.**



కొండమల్లేపల్లి గ్రామపంచాయతీ లో చాలా చోట్ల విద్యుత్ దీపాలు వెలగడం లేదు.దీని గురించి పంచాయతీ కార్యదర్శి కి ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడంలేదని గ్రామ ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా గ్రామపంచాయతీ అధికారులు పట్టించుకుని విద్యుత్ దీపాలు వెలిగేటట్లు చేయగలరని ప్రజలు కోరుతున్నారు. దాదాపు రెండు వారాల నుండి మా వీధిలో లైట్లు వెలగడం లేదు చిన్నపిల్లలు ఉన్నారు రాత్రిపూట బయటికి వెళ్లాలంటే ఆడవారు భయపడుతున్నారు కుక్కల బెడద చాలా ఉంది దీని మీద ఫిర్యాదు కొరకు ఎంపీడీవోకు పంచాయతీ సెక్రెటరీ కి చెప్పిన పట్టించుకోవడం లేదు అని నల్లగాసు వెంకటయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు పట్టించుకోని మా వీధిలో లైట్లు వెలిగేటట్లు చేయాలని కోరారు.

# శాతవాహన యూనివర్సిటీ ఇంజినీరింగ్ కాలేజీకి రాష్ట్రంలోనే మంచి గుర్తింపు తీసుకురావాలి

## మంత్రి పొన్నం ప్రభాకర్



**హుస్నాబాద్ సెప్టెంబర్ 25 అక్షర కలం:**



సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లోని శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజి లో రవాణా శాఖ టెక్నికల్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇంజనీరింగ్ విద్యార్థులకు పుస్తకాలు , కాలిక్లేటర్స్ , ఇతర కిట్స్ ను మంత్రి పంపిణీ చేసి మాట్లాడారు. విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా ఉండడానికి హాస్టల్స్ సౌకర్యాలు ఏర్పాటు చేశామన్నారు. కొత్తగా ఏర్పడిన ఇంజనీరింగ్ కాలేజీలో విద్యార్థుల సంఖ్యను పెంచడానికి స్పెషల్ కౌన్సిలింగ్ ఏర్పాటు చేయాలని కోరామని, అందుకు అనుగుణంగా హుస్నాబాద్ శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజ్ కోసం ప్రత్యేకంగా స్పాట్ అడ్మిషన్స్ కి అవకాశం ఇచ్చిందన్నారు. ఎవరైనా ఇంజనీరింగ్ చదవాలనుకునే వారు స్పాట్ అడ్మిషన్స్ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ప్రపంచంలో రోజురోజుకు పోటీ తత్వం పెరుగుతుందని, అందుకు అనుగుణంగా మరింత ఉత్సాహంగా చదవాలన్నారు.

# కంటి సమస్యలపై ప్రత్యేక వైద్య శిబిరం



**మంగపేట, సెప్టెంబర్ 25 ( అక్షర కలం ) :**

స్వస్తి నారి స్వశక్తి పరివార అభియాన్ కార్యక్రమంలో భాగంగా కంటి సమస్యలపై గురువారం మంగపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ తుమ్మ స్వప్నిత , డాక్టర్ అఖిల, డాక్టర్ మనోజ్ కుమార్, డాక్టర్ గోపగాని తరుణ్ ల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ప్రత్యేక వైద్య శిబిరంలో 15 నుండి 70 సంవత్సరాల వయస్సు గల 220 మంది వైద్య సేవలను వినియోగించుకున్నారు. ఈ వైద్య శిబిరానికి స్పెషలిస్ట్ డాక్టర్‌గా విచ్చేసిన ఏటూరునాగారం సామాజిక ఆరోగ్య కేంద్రం ఆప్తమాలజిస్ట్ డాక్టర్ స్రవంతి కంటి పరీక్షలు నిర్వహించారు. ఆరోగ్యపరమైన, కంటి సంరక్షణ విషయాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ వైద్య శిబిరాన్ని డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ క్రాంతి కుమార్ సందర్శించారు.

# మాతృభాష, సంస్కృతికి విద్యార్థి దశ నుంచే బీజం పడాలి

## శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

### “ తెలంగాణ భాష ం సమగ్ర పరిశీలన “ గ్రంథాన్నిప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ చిన్నారెడ్డి గారితో కలిసి ఆవిష్కరించిన తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి





**హైదరాబాద్ సెప్టెంబర్ 25 అక్షర కలం :**

మాతృభాష, సంస్కృతికి విద్యార్థి దశ నుంచే బీజం పడాలని, కానీ ప్రస్తుత సమకాలీన పరిస్థితులు అందుకు భిన్నంగా మారుతున్నాయని రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. గురువారం అబిడ్స్ బొగ్గులకుంట లోని తెలంగాణ సారస్వత పరిషత్ లో తెలంగాణ భాష సాంస్కృతిక మండలి వ్యవస్థాపక అధ్యక్షులు ఆచార్య గంటా జలంధర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన “ తెలంగాణ భాష ం సమగ్ర పరిశీలన “ గ్రంథాన్ని రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జి చిన్నారెడ్డి గారితో కలిసి ఆ గ్రంథాన్ని గుత్తా సురేందర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ” చిన్న నాటి నుంచే పిల్లలకు మాతృభాష దూరమవుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. మాతృభాష తెలుగులో మాట్లాడాలని పిల్లలను గద్దించి చెప్పే పరిస్థితులు నేడు వచ్చాయని ఆయన అభిప్రాయపడ్డారు. పాఠశాలల ప్రాంగణాల్లో, ఉపాధ్యాయులతోనే మాతృభాష పరిరక్షణ సాధ్యమవుతుందని ఆయన అన్నారు. భాషా, సంస్కృతి లేనప్పుడు గురు శిష్యులు, తల్లిదండ్రులు పిల్లల మధ్య కూడా బంధాలు కృత్రిమంగా మారుతున్నాయని గుత్తా సుఖేందర్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. మాతృభాష తెలుగులో పరిరక్షించాల్సిన ఆవశ్యకత ఉందని గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. మాతృభాష పరిరక్షణ ప్రభుత్వ పాఠశాలల్లోనే అమలు అవుతోందని ఆయన అన్నారు. రాష్ట్రంలో 18 లక్షల ప్రభుత్వ పాఠశాలలు ఉండగా, ప్రైవేట్ పాఠశాలల సంఖ్య 36 లక్షలు ఉన్నాయని, దీన్ని బట్టి మాతృభాష పరిరక్షణ పరిస్థితి ఏంటో అర్థం చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జి చిన్నారెడ్డి మాట్లాడుతూ” తెలుగు భాష తెలంగాణ ప్రాంతంలోనే పుట్టిందని, ఆంధ్రప్రదేశ్ లో కాదని అన్నారు. శాతవాహనుల కాలం నుంచి చివరి నిజాం వరకు తెలుగు భాష ఉందని, అయితే తెలంగాణ ప్రాంతంలో ఉర్దూ ప్రభావం ఉండడం వల్ల యాస మారిందని చిన్నారెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ ప్రాంతం ముఖ్యంగా హైదరాబాద్ మినీ ఇండియా వంటిదని ఆయన అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ భాషను అపహాస్యం చేశారని అన్నారు. ప్రముఖ కవి అమ్మంగి వేణుగోపాల్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తెలంగాణ సారస్వత పరిషత్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు 2025-27 సంవత్సరానికి సంబంధించి వైన్ షాప్ ల నోటిఫికేషన్ రిజర్వేషన్ కేటాయింపులు పారదర్శకంగా కేటాయించినట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు.



**సూర్యాపేట సెప్టెంబర్ 25 అక్షర కలం**



గురువారం సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలోని తన ఛాంబర్ లో సూర్యాపేట జిల్లాలో ఉన్న (93) వైన్ షాప్ లకు సంబందించిన రిజర్వేషన్ కేటాయింపుల కై శుక్రవారం జారీ చేయనున్న నోటిఫికేషన్ విషయమై జిల్లా అదనపు కలెక్టర్ కే. సీతారామారావు,జిల్లా అబ్కారీ అధికారి లక్ష్మా నాయక్, ఎస్ టి వెల్ఫేర్ అధికారి శంకర్, ఎస్ సి వెల్ఫేర్ అధికారి దయానంద రాణి, బి సి వెల్ఫేర్ అధికారి నరసింహారావు లతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎస్ టి లకు ( 3 షాపులు ), ఎస్ సి లకు ( 10 షాపులు ), గౌడ్స్ కు ( 27 షాపులు ) తక్కిన 53 షాపులు ఓపెన్ ఫర్ ఆల్ కేటగిరి కి కేటాయించినట్లు తెలిపారు. 93 నెంబర్లు బాక్స్ లో వేసి లాటరీ పద్దతిలో కేటాయించడం జరిగిందని, ఎస్ టి లకు షాపు నెంబర్లు 34,85,02, కేటాయించటం జరిగిందని,ఎస్ సి లకు షాప్ నెంబర్లు 72,10,39,61, 16,50,73,28,22,81 లు కేటాయించటం జరిగిందని,గౌడ వర్గానికి 80,24,57,52,23,41 ,47,19,76,04,51,18,25,77,26,89,08,44, 36,07,88,49,06,60,32,43,40 షాపుల నెంబర్లు లాటరీ పద్దతిలో కేటాయించినట్లు తెలిపారు. షాపుల కేటాయింపు ప్రక్రియమొత్తం వీడియో రికార్డింగ్ ద్వారా పారదర్శకంగా నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశం లో అబ్కారీ సి ఐ లు మల్లయ్య, నాగార్జున రెడ్డి, శంకర్, రజిత, అధికారులు సిబ్బంది తదితరులు హాజరైనారు.

# శ్రీ శ్రీ శ్రీ దుర్గామాతను దర్శించుకున్న పేట జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్

**నారాయణపేట జిల్లా ప్రతినిధి సయ్యద్,, సెప్టెంబర్ 25, (అక్షర కలం)**

నారాయణపేట జిల్లా కేంద్రంలో ఎస్ ఎస్ కే సమాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని పేట జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్గురువారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని మడి కాలనీలోని ఎస్ ఎస్ కె సమాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుర్గామాత విగ్రహాన్ని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ దర్శించుకొని తీర్థప్రసాదాలు తీసుకున్నారు. అనంతరం ప్రజలకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఎస్పీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... దుర్గామాత ఆశీస్సులతో జిల్లాలో శాంతి సౌభాగ్యం నెలకొనాలని ఆకాంక్షించారు. ప్రజలు సుఖ సంతోషాలతో, శాంతియుతంగా ఉండాలని, దేవి నవరాత్రి ఉత్సవాలను జిల్లాలో ప్రజలంతా వైభవంగా, శాంతియుతంగా జరుపుకోవాలని ఎస్పి కోరారు. దుర్గామాత దగ్గర భక్తులకు అన్నదానం చేయడం వంటి సేవా కార్యక్రమాలు సమాజంలో సామరస్యాన్ని పెంపొందిస్తాయని ఆయన పేర్కొన్నారు. అలాగే దుర్గామాత మండపాల నిర్వాహకులు మండపాల వద్ద తగు జాగ్రత్తలు పాటించాలని, శోభాయాత్ర సమయంలో పోలీస్ శాఖ నుండి పూర్తి స్థాయిలో బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎస్పి తెలిపారు. ఈ కార్యక్రమంలో నందు నామాజీ, సమాజ్ కాలనీ ప్రజలు తది తరులు పాల్గొన్నారు.



# ఆర్టిఏ కార్యాలయం కొరకు స్థల పరిశీలన చేసిన ఎమ్మెల్యే బాలునాయక్.



**అక్షర కలం, కొండమల్లేపల్లి.**

దేవరకొండ నియోజకవర్గం లో రోడ్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ (ఆర్ టి ఏ) కార్యాలయం ఏర్పాటు కొరకు కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయ ప్రాంగణంలో ప్రజాప్రతినిధులు మరియు ఆర్టిఏ అధికారులతో కలిసి స్థల పరిశీలన చేసిన ఎమ్మెల్యే బాలునాయక్. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నాయని జమున మాధవరెడ్డి డిటిసి డాక్టర్ వాణి డిటిఓ లావణ్య డిప్యూటీ తాసిల్దార్ ప్రశాంత్ ఎంవిఐ కొండయ్య పాల్గొన్నారు.

# క్షయ వ్యాధి పట్ల ప్రతీ ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి



**మంగపేట, సెప్టెంబర్ 25 ( అక్షర కలం ) :**

క్షయ వ్యాధి పట్ల ప్రతీ ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని చుంచుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ చిన్నపాక యమున అన్నారు. క్షయ వ్యాధి లక్షణాలు ( వారం రోజులకు మించిన దగ్గుతో తెమడ, దమ్ము ,జ్వరం) ఉన్న 35 మందికి చుంచుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం తెమడ పరీక్షలను నిర్వహించారు. ఈ సందర్భంగా చుంచుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ చిన్నపాక యమున మాట్లాడుతూ రెండు వారాల పాటు దగ్గు, సాయంత్రం జ్వరం, ఆకలి తగ్గటం, బరువు తగ్గటం వంటివి క్షయ వ్యాధిగా గుర్తించవచ్చని తెలిపారు. క్షయ లక్షణాలు ఉన్నవారు వైద్య పరీక్షలు చేయించుకుని చికిత్స తీసుకోవాలని అన్నారు. క్షయ వ్యాధిపై భయం వీడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్.వి పద్మ, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆసుపత్రిలో బతుకమ్మ సంబరాలు

**మంగపేట, సెప్టెంబర్ 20 ( అక్షర కలం ):**

మండలంలోని చుంచుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ చిన్నపాక యమున ఆధ్వర్యంలో గురువారం బతుకమ్మ సంబురాలను ఘనంగా నిర్వహించారు. బతుకమ్మను అందంగా పేర్చి ఆట పాటలతో బతుకమ్మ ఆడి సంతోషాన్ని వెల్లబుచ్చారు. ఈ కార్యక్రమంలో చుంచుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పండిత్ దిన్ దియాల్ ఉపాధ్యాయ జయంతి.

- మరికల్ యువక మండలం మణికంట జూనియర్ కళాశాల ఆవరణలో...





**నారాయణ పేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 25,( అక్షర కలం)**

మరికల్: పండిత్ దిన్ దియాల్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా నెహ్రూ యువ కేంద్రం (మేరా యువ భారత్) మహబూబ్‌నగర్ సూచనల మేరకు మరికల్ యువక మండలి ఆధ్వర్యంలో మణికంఠ జూనియర్ కళాశాలలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పూజా నిర్వహణతో పాటు మొక్కలు నాటడం జరిగింది. ముఖ్య అతిథిగా టి. లక్ష్మీ వెంకటేశ్వరరావు , మణికంఠ జూనియర్ కళాశాల డైరెక్టర్ పాల్గొన్నారు. పండిట్ దిన్‌దయాళ్ ఉపాధ్యాయ్ గారు ప్రముఖ తత్వవేత్త, ఆర్థికవేత్త, రాజకీయ నాయకులు. ఆయన ప్రతిపాదించిన "ఏకాత్మ మానవ వాదం " సిద్ధాంతం ద్వారా సమాజంలోని ప్రతి ఒక్కరికీ సమాన అవకాశాలు, గ్రామీణాభివృద్ధి, బలహీన వర్గాల ప్రగతికి కృషి చేశారు. భారతీయ సంస్కృతి, విలువల ఆధారంగా దేశ అభివృద్ధి జరగాలని ఆయన నమ్మకం. ఈ కార్యక్రమంలో మరికల్ యువక మండలి అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు అశోక్, ఇంతియాజ్, విగ్నేష్, శ్రీకాంత్, చెన్నకేశవులు, ముబారక్, విష్ణువర్ధన్ రెడ్డి పాల్గొన్నారు. కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు, విద్యార్థులు కూడా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని పరిశీలించిన జిల్లా అధికారులు.



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 25, (అక్షర కలం)**

నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలో గ్రామపంచాయతీ సిబ్బంది ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నారాయణపేట జిల్లా అధికారులు మాలిక్ పాషా, భారత్ కుమార్ లు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏక్ దిన్ ఏక్ గంట ఏక్ సాత్ కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి శ్యాంసుందర్ రెడ్డి, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ కార్మికులకు పెండింగ్ వేతనాలు చెల్లించాలి ఏఐటియుసి డిమాండ్.....

**నారాయణపేట జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 25, (అక్షర కలం)**

నారాయణపేట జిల్లాలోని మరికల్ గ్రామపంచాయతీ కార్యాలయంలో పనిచేస్తున్న గ్రామపంచాయతీ సిబ్బందికి పెండింగ్లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో గురువారం మరికల్ గ్రామపంచాయతీ కార్యాలయం, అదేవిధంగా మండల ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. ఏఐటియుసి పేట జిల్లా ఉపాధ్యక్షులు పి.వెంకటేష్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులకు దాదాపు నాలుగు ఐదు నెలల నుండి జీతాలు లేక కార్మికులు ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన గుర్తు చేశారు. కనీసం దసరా పండుగను ప్రభుత్వం దృష్టిలో పెట్టుకొని పేట జిల్లా అధికారులు గ్రామపంచాయతీ పెండింగ్ బిల్లులను చెల్లించాలని ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎలాంటి మౌలిక సౌకర్యాలు కల్పించకుండా పని చేయించుకోవడం ఎంతవరకు సమంజసమన్నారు. నూతన ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు 20 నెలలు గడుస్తున్న నేటికీ కేవలం మాటలకే పరిమితమైందన్నారు. ప్రజా సమస్యలు పట్టించుకోకుండా ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. పెండింగ్ బిల్లులు చెల్లించకపోతే నారాయణపేట జిల్లా వ్యాప్తంగా వివిధ గ్రామాల కార్మికుల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ అధికారి శ్యాంసుందర్ రెడ్డి కి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగ పంచాయతీ కార్యదర్శి శ్యాంసుందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామపంచాయతీ సిబ్బందికి సకాలంలో వేతనాలు అందే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. మరికల్ మండల ఎంపీడీవో కార్యాలయం ముందు గ్రామపంచాయతీ సిబ్బంది ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మండల ఎంపీడీవో ఎంపీఓ లకు గ్రామపంచాయతీ సిబ్బంది ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది కురుమక్క, లక్ష్మమ్మ సరోజ, సత్తెమ్మ, అరుణమ్మ, రఘు, రాజన్న, బాలయ్య, అశోక్ కుమార్, నారాయణ, శోభన్ బాబు తదితరులు పాల్గొన్నారు.



# పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి





**అక్షర కలం/ ప్రతినిధి :**

వెలుగు పల్లి గ్రామంలో లో పండిట్ దీన్ దయాల్ గారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. అనంతరం 182,183 బూతులలో బూతు అధ్యక్షులు కొప్పోజు సైదాచారి ఆధ్వర్యంలో మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పోతేపాక లింగస్వామి మాట్లాడుతూ రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ మాజీ అధ్యక్షుడు భారతీయ జనతా పార్టీ హైందవ రాష్ట్రం సిద్ధాంతకర్త పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ గారు 1916 సెప్టెంబర్ 25న ఉత్తరప్రదేశ్లోని మధుర దగ్గర నగ్ల చంద్రబాన్ అనే గ్రామంలో జన్మించారని 1952లో భారతీయ జనసంఘ్‌లో చేరి ఉపాధ్యక్షుడుగా నియమితులయ్యారని, ఏకాత్మత మానవతావాదం ఆయన ఆలోచన విధానానికి అనుగుణంగా భారతీయ జనతా పార్టీ పని చేస్తుందని చిట్ట చివరన ఉన్న వ్యక్తికి కూడా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలని ఆనాడే కోరిన వ్యక్తి పండిట్ దీన్ దయాల్ అని అన్నారు. మండల అధ్యక్షులు బోగరి అనిల్ కుమార్ మాట్లాడుతూ పండిట్ దీన్ దయాల్ గారి ఆలోచన విధానంకు అనుగుణంగా భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు పేద ప్రజల అట్టడుగు వర్గాల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలను రూపొందించి అమలు చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శిలు బాకీ నరసింహ, సుర్కంటి వెంకటరెడ్డి, మండల ఉపాధ్యక్షులు చింతపల్లి వెంకన్న, వార్డు మెంబర్ పోతేపాక అంజమ్మ, దళిత మోర్చా మండల అధ్యక్షులు పోతేపాక శంకర్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు సింగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, మైనార్టీ మోర్చా మండల అధ్యక్షులు ఎస్. కె. సాధక్, పోతేపాక విజయ్, బూతు ప్రధాన కార్యదర్శి పోతేపాక కిరణ్, పోతేపాక సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఇంటి పట్టాలను అందజేసిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు



**అక్షర కలం/ భద్రాచలం**



భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో భద్రాచలం మండలంలో ఇందిరమ్మ ఇల్లు ఎస్టీ జాబితాలో మంజూరైన పదకొండు కుటుంబాలకు ఇందిరమ్మ ఇంటి పట్టాలను పంపిణీ చేసిన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు. మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనులకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడం కొరకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన ఎస్టీ జాబితాలో భద్రాచలం మండలం నుంచి పదకొండు కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అవడం జరిగింది. వారికిఇంటిపట్టాలను స్థానికఎమ్మెల్యే డాక్టర్తెల్లంవెంకట్రావుచేతులమీదుగా అర్హులకు అందజే యడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు, యూత్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## భక్తుడి పై దాడి చేసిన స్థానిక యువకుడు సుధాకర్



**అక్షర కలం/ భద్రాచలం**

గోదావరి స్నానాలు ఘాటు వద్ద పవిత్ర స్నానాలు ఆచరిస్తుండగా, పిండ ప్రధాన, పూజా సామాగ్రి ఇష్టానుసారంగా అధిక రేట్లు అమ్ముతున్నారని ప్రశ్నించిన భక్తుడు. ఆగ్రహించిన స్థానిక యువకుడు(సుధాకం ్)భక్తుడిపై, ఇష్టాను సారంగా బూతులు తిట్టి, ఆపైదాడి చేసినట్లుతెలుస్తుంది. దాడిలోభక్తుడు తలకిగాయంకాగా, తలకురక్తంవస్తుండడంతోభయభ్రాంతులకుగురైకన్నీరు పెడు తున్న ఇద్దరు చిన్నారులు. దాడి చేసిన వ్యక్తి (సుధాకర్ )కరకట్ట వద్దపిం డప్రధానసామాగ్రిలు అమ్ముతున్నట్లుతెలుస్తోంది. దాడిసమయంలో యువకుడు మద్యం సేవించి ఉన్నాడని, దాడికి గురైన కుటుంబం తెలుపుతుంది.... దాడి చేసిన యువకుడు(సుధాకర్)పై ఫిర్యాదు చేయడానికి భక్తుడుపోలీస్ స్టేషన్ కి వెళ్లిఫిర్యాదుచేసాడుఆయువకుడు కోసం పోలీసులు గాలింపు చేపట్టారు.

## కీ.శే పల్ రెడ్డి సత్యనారాయణ రెడ్డి దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్న బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండన్న..

**నిడమనూరు, సెప్టెంబర్ 25 అక్షర కలం:**

నిడమనూరు మండల కేంద్రం శాఖాపురం సాయి బాబా ఫంక్షన్ హాల్ నందు నర్సింహుల గూడెం వాస్తవ్యులు అయినటువంటి కీ.శే పల్ రెడ్డి సత్యనారాయణ రెడ్డి దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొని చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించిన లిబుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండన్న .ఈ కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండలం మాజీ వైస్



యంపిపి యడవెల్లి దిలీప్ కుమార్ రెడ్డి ,మాజీ సొసైటీ కోఆపరేటివ్ నాగెండ్ల కృష్ణారెడ్డి , పల్ రెడ్డి లక్ష్మారెడ్డి,పల్ రెడ్డి శశిధర్ రెడ్డి,మందడి నరసింహ రెడ్డి,రవీంద్రా రెడ్డి,బుసిరెడ్డి కరుణాకర్ రెడ్డి,చామల సురేందర్ రెడ్డి,చామల జయంత్ రెడ్డి,వంగాల భాస్కర్ రెడ్డి,గజ్జల నాగార్జున రెడ్డి,శీలం సైదిరెడ్డి,షేక్ అబ్దుల్ కరీం మరియు నర్సింహుల గూడెం గ్రామస్తులు పాల్గొన్నారు...

## పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు.



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సయ్యద్, సెప్టెంబర్ 25, (అక్షర కలం)**

సేవ పక్షం 2025 కార్యక్రమాలలో భాగంగా గురువారం పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి పురస్కరించుకొని రాష్ట్ర కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో మరికల్ మండల కేంద్రంలోని స్థానిక హరిజనవాడ కమ్యూనిటీ హాల్ దగ్గర మొక్కలు నాటిన బిజెపి నాయకులు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి గోవర్ధన్ గౌడ్ గారు, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి నర్సన్ గౌడ్ ,జిల్లా ప్రధాన కార్యదర్శి డోకూరు తిరుపతిరెడ్డి , మండల అధ్యక్షులు మంగలి వేణుగోపాల్ , మాజీ మండల అధ్యక్షులు భాస్కర్ రెడ్డి , సేవాపక్షం మండల కన్వీనర్ రాజేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శులు పోలేమోని రమేష్ ,సురేందర్ గౌడ్ , జిల్లా ఉపాధ్యక్షులు నర్వ రాజు , మాజీ ఉప సర్పంచ్ సీమ శివకుమార్, వెంకటేష్, చెన్నయ్య, ఓం ప్రకాష్,మహేష్, స్వామిగుప్తా, నరసింహ చారి, తదితరులు పాల్గొన్నారు.

## ఆసరా పెన్షన్లు పెంచుడు పై కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం

**ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ**

**నారాయణ పేట జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 25, (అక్షర కలం)**

ఆసరా పింఛన్ల పెంచుడిపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని అందుకు తెలిసి వచ్చేలా




నవంబర్లో చలో హైదరాబాద్ మహా గర్జన కార్యక్రమంతో పాలక కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కళ్ళు తెరిపిద్దామని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ అన్నారు. గురువారం మధ్యాహ్నం పట్టణంలోని వ్యవసాయ మార్కెట్లో ఏర్పాటుచేసిన నియోజకవర్గం పెన్షన్ దారుల సన్నాహక సదస్సు, హాజరై ఆయన మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం పక్క రాష్ట్రంలో ఆసరా వికలాంగుల పెన్షన్లను పెంచితే తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్స రాలు కావస్తున్న ఇచ్చిన మాట ప్రకారం ఆసరా పింఛన్లు పెంచకుండా నిర్లక్ష్యం చూస్తున్నారని. కొత్తగా దరఖాస్తు చేసుకున్న పది లక్షల మంది ఆసరా పింఛన్లను మంజూరు చేస్తు రాష్ట్రంలో 40 లక్షల మందికి ఆసరా పింఛన్లు ఇస్తామని ఎన్నికల వాగ్దానం ఇచ్చారని. ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన రోజునుండి వికలాంగులకు 6వేలు. ముసలోళ్ళకు 4 నాల్గు ఇస్తామని చెప్పి రెండు సంవత్సరాలైనా పింఛన్ల ఊసే ఎత్తడం లేదని రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట గుర్తు వచ్చేలా 120 రోజుల నుండి రాష్ట్రంలోని నియోజక వర్గాల్లో పిన్షన్ దార్ల సన్నాక సదస్సులో నిర్వహిస్తున్నా మని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలోఎమ్మార్పీఎస్ నాయకులు జి. నగేష్. జ్ఞాన ప్రకాష్. జగ్గలి అంజప్ప. వెంకటేష్. నియోజక వర్గంలోని అన్ని మండలాల అధ్యక్షులు. కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



# అక్రమ అరెస్టులతో ఉద్యమం ఆగదు

## ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి



**అక్షర కలం/ ప్రతినిధి :**

ఈరోజు నాంపల్లికి మండల కేంద్రంలో తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) చలో సెక్రటేరియట్ కార్యక్రమానికి వెళ్తున్న అంగన్వాడి వర్కర్స్ ని సిఐటియు నాయకులని అక్రమరస్తులని ఖండిస్తున్నామని లిప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి అన్నారు ఆయన మాట్లాడుతూ అంగన్వాడి హెల్పర్స్ సమస్యలపై ఉద్యమిస్తుంటే అక్రమ అరెస్టులతో ప్రజా ఉద్యమాలు ఆపలేరని ఆయన అన్నారు ఫ్రీ ఫైబర్ పీఎం శ్రీవిద్యను అంగన్వాడి కేంద్రాల ఇవ్వాలని విద్యా బాధ్యత అంగన్వాడీలకు కల్పించాలని ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో అంగన్వాడీ కేంద్రాలు పసిపిల్లలకు ప్రాణాధారంగా ఉన్నాయంటూ పౌష్టిక విలువల ఫుడ్ ని అందిస్తున్న అంగన్వాడీలకు సరైన వేతనాలు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు అని ఆయన అన్నారు మరియు ఎఫ్ ఆర్ ఎస్ రద్దు చేయాలని ఒకే ఆన్లైన్ యాప్ ఉండాలని 5జి మొబైల్స్ ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన విధంగా 18 వేతనం మరియు పిఎఫ్ అమలు చేయాలని ఐసిడిఎస్ మంత్రి గారు హామీ ప్రకారం 24 రోజుల సమ్మె వేతనాలు ఇవ్వాలని ఆయన అన్నారు. మూడు నెలల పిఆర్సి, మినీ టీచర్లకు 11 నెలల ఎరియార్స్, రిటైర్మెంట్ అయిన వాళ్ళకి 10 నెలల సిబిఈ బకాయిలు వెంటనే చెల్లించాలని ఆయన కోరారు ఖాళీగా ఉన్న అంగన్వాడి హెల్పర్స్ పోస్టులని వెంటనే భర్తీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో అరెస్టు అయిన వారిలో అంగన్వాడీ టీచర్స్ ఉన్నారు.

# "ఒక రోజు - ఒక గంట - ఒకే సారి" ప్రత్యేక శుభ్రతా కార్యక్రమం






**అక్షర కలం/ ప్రతినిధి :**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న "స్వచ్ఛత హీ సేవా %-% 2025" కార్యక్రమం లో భాగంగా, ప్రజలందరినీ చైతన్యపరిచే ఉద్దేశ్యంతో భారత ఆహార సంస్థ నల్గొండ డివిజనల్ కార్యాలయం ఆధ్వర్యంలో "ఒక రోజు %-% ఒక గంట %-% ఒకే సారి" ప్రత్యేక శుభ్రతా కార్యక్రమం గురువారం స్థానిక రైల్వే పార్కులో నిర్వహించబడింది. బహిరంగ ప్రదేశాలైన పార్కులు , గ్రంథాలయాలు , వీధులలో ప్రత్యేక శుభ్రత కార్యక్రమం నిర్వహించడం ద్వారా ఆయా ప్రాంతాల స్థానికులలో స్వచ్ఛత పట్ల అవగాహన పెంచేందుకు ఈ ప్రత్యేక శుభ్రత కార్యక్రమం దోహద పడుతుందని సంస్థ సీనియర్ అధికారి బిల్ల శ్రీనివాసరావు అన్నారు. కార్యక్రమంలో భాగంగా , సంస్థ ఉద్యోగులు రైల్వే పార్కులో చెత్తను సేకరించి తడి , పొడి చెత్తలుగా వేరు చేశారు. కార్యక్రమంలో సంస్థ అధికారులు అదిమల్ల శంకర్ , కాశి రెడ్డి , సుమిత్ , ఉద్యోగులు సంధ్య , సరిత , అజయ్ , గోపి ప్రజా సంబంధాల విభాగం పాల్గొన్నారు.

# బెల్ట్ షాపు వద్ద జరిగిన ఘర్షణను..యూరియా గొడవగా బిఆర్ఎస్ చిత్రీకరిస్తుంది..

**మిర్యాలగూడ సెప్టెంబర్ 25 అక్షర కలం :**

ఈ ప్రెస్ మీట్ లో ఎమ్మెల్సీ శంకర్ నాయక్ గారు మాట్లాడుతూ బెల్ట్ షాపు వద్ద జరిగిన ఘర్షణను..యూరియా గొడవ గా బిఆర్ఎస్ చిత్రీకరిస్తుంది.. వాస్తవాలు తెలియకుండా కేటీఆర్ మతిభ్రమించి మాట్లాడుతున్నాడు.. అని అన్నారు కేటీఆర్,టిఆర్ఎస్ శ్రేణులకు ఎర్రగడ్డలో ట్రీట్మెంట్ అవసరమని అన్నారు..అవినీతి అక్రమాలకు పాల్పడిన బీఆర్ఎస్ శ్రేణులకు జైల్లో ఇందిరమ్మ ఇల్లు ఏర్పాటు చేస్తాము..అసలు యూరియా కొరత ఎవరివల్ల ఏర్పడిందో తెలియదా..బిఆర్ఎస్ పార్టీ గత పదేళ్లగా రాష్ట్రంలో రజాకారులను తలపించేలా పాలన చేసింది..అన్నదమ్ములు గా ఉన్న గిరిజనుల మధ్య చిచ్చు పెట్టేందుకు బీఆర్ఎస్ కుట్ర చేస్తుంది..బిఆర్ఎస్,బిజెపిలు జిల్లాలో చిల్లర రాజకీయాలకు తెర లేపుతున్నారు..జరిగిన ఘర్షణపై పోలీసులు చట్టబద్ధంగా వ్యవహరించారు.. అని అన్నారు వారి వెంట చిరుమర్తి కిష్టయ్య గారు. మరియు.వేములపల్లి మండల పార్టీ అధ్యక్షులు కాంత రెడ్డి గారు, దామచర్ల మండల పార్టీ అధ్యక్షులు గాజుల శ్రీనివాస్ గారు, అడవిదేవులపల్లి మండల పార్టీ అధ్యక్షులు బాలునాయక్ గారు,పార్టీ నాయకులు కార్యకర్తలు గిరిజన నాయకులు పాల్గొన్నారు.



# కల్లూరు జూనియర్ కళాశాలకు హాస్టల్ మంజూరు

## రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి

## కల్లూరు మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం, శంకుస్థాపనలు చేసిన మంత్రి పొంగులేటి







**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

కల్లూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలకు హాస్టల్ మంజూరు చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.మంత్రివర్యులు గురువారం కల్లూరు మండలంలో సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి లతో కలిసి పర్యటించి పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం, శంకుస్థాపనలు చేసారు. కల్లూరు మున్సిపాలిటీ ప్రాంతంలో మైనారిటీ సంక్షేమ శాఖచే 75 లక్షలతో నిర్మించిన షాదీఖాన భవన నిర్మాణాన్ని ప్రారంభించారు. అనంతరం కల్లూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆషా ఫౌండేషన్ ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థులకు యూనిఫామ్, నోట్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో మంత్రి పాల్గొని, విద్యార్థులకు యూని ఫామ్, నోట్ పుస్తకాల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కల్లూరు జూనియర్ కళాశాలకు 3.5 కిలో మీటర్ల దూరంలో ఉన్న నారాయణపురం అనే కుగ్రామంలో పుట్టిన తాను, ఇదే కళాశాలలో విద్యార్థిగా చదువుకున్నానని తన జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. 10వ తరగతి తర్వాత ఇంటర్ లో చదివేందుకు సైకిల్ మీద కళాశాలకు వస్తూ ఇంటర్ పూర్తి చేయడం జరిగిందని అన్నారు. గతంతో పోలిస్తే నేడు విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ కళాశాలలో ఉన్న కుటుంబాలలో 90 శాతం వ్యవసాయ అనుబంధ రంగాలకు చెందిన వారై ఉంటారని అన్నారు. తల్లిదండ్రుల తాపత్రయం, కష్టం పిల్లలు అర్థం చేసుకుంటే జీవితంలో రాణించే ఆస్కారం ఉంటుందని అన్నారు. జీవితంలో మనం తల్లిదండ్రులు, టీచర్స్, ప్రాంతానికి మంచి పేరు తీసుకుని రావడమే లక్ష్యంగా విద్యార్థులు కష్టపడాలని సూచించారు. సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలో స్థానిక ఎమ్మెల్యే సొంత ట్రస్ట్ ద్వారా అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నారని అన్నారు. విద్యా శాఖలో పెను మార్పులు తీసుకుని వస్తున్నామని, సీఎం స్వయంగా విద్యాశాఖ తన వద్ద ఉంచుకొని ప్రత్యేక శ్రద్ధ పెట్టారని అన్నారు. ఆర్థిక వ్యవస్థ సహకరించక పోయినా గురుకులాల్లో డైట్ చార్జీలు 40 శాతం, కాస్మోటిక్స్ చార్జీలు 200 శాతం పెంచడం జరిగిందని, అంతర్జాతీయ ప్రమాణాలతో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 200 కోట్లతో యంగ్ ఇండియా గురుకులాల నిర్మాణం, స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు, 75 నుంచి 80 కోట్లతో ఏ.టి.సి. సెంటర్ల నిర్మాణం వంటి అనేక కార్యక్రమాలను విద్యాశాఖ క్రింద చేపట్టామని అన్నారు. కల్లూరు జూనియర్ కళాశాలకు హాస్టల్ మంజూరు చేస్తామని, డిజిటల్ తరగతులకు మెటీరియల్ మంజూరు చేస్తామని మంత్రి అన్నారు. రాబోయే కొద్ది రోజులలో శాశ్వత హాస్టల్ భవనానికి శంకుస్థాపన చేస్తామని అన్నారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ జూనియర్ కళాశాల విద్యార్థి జీవితంలో కీలక మైలురాయిగా నిలుస్తుందని, ఇంటర్ లో బాగా చదివితే మంచి ఇంజనీరింగ్, మెడికల్, ఇతర వృత్తి నైపుణ్య కళాశాలలో సీటు లభిస్తుందని , దీని వల్ల విద్యార్థికి మంచి కెరియర్, ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు. ప్రస్తుత సమయం చాలా కీలకమైందని దీనిని విద్యార్థులు బాగా ఉపయోగించుకొని బాగా చదువుకోవాలని అన్నారు. హాస్టల్ భవనం ప్రతిపాదనలు, డిజిటల్ తరగతులకు యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేసే దిశగా జిల్లా యంత్రాంగం తరపున చర్యలు తీసుకుంటామని అన్నారు.లిసత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ అన్న అంటే నేను ఉన్నా అంటూ అనునిత్యం ప్రజలలో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి మంత్రివర్యులు కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే కొనియాడారు. కల్లూరు జూనియర్ కళాశాలకు హాస్టల్ భవనం, ఫర్నిచర్ మంజూరు చేస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. మనం ఎలా ఎక్కడ పుడుతున్నామో మన చేతిలో ఉండదని, మన భవిష్యత్తు మాత్రం మన చేతుల్లోనే ఉంటుందని అన్నారు. ఈరోజు స్టేజ్ పై ఉన్న ప్రతి ఒక్కరూ ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదివి నేడు ఈ స్థాయికి చేరుకోవడం జరిగిందని అన్నారు. ప్రతి ఒక్కరూ బాగా చదువుకొని భవిష్యత్తు లో మంచి స్థాయికి చేరుకోవాలని, పిల్లలకు అవసరమైన అన్ని రకాల వసతులు కల్పిస్తామని, లెక్చరర్ల మాట వింటూ ఉన్నత స్థాయికి చేరుకోవాలని అన్నారు.లివైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ సత్తుపల్లి నియోజకవర్గం ప్రజలను చూసి కష్టపడితే బాగుపడతామని ఆలోచన ప్రతి ఒక్కరు తెలుసు కోవాలని అన్నారు. ఉన్నత లక్ష్యాన్ని పెట్టుకొని, కష్టపడి సాధన దిశగా కృషి చేయాలన్నారు. అనంతరం కల్లూరు లో 75 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న అంబేద్కర్ లైబ్రరీ భవనం, రీడింగ్ రూం నిర్మాణ పనులకు మంత్రివర్యులు శంకుస్థాపన చేశారు. కల్లూరు మార్కెట్ యార్డ్ లో బతుకమ్మ వేడుకల్లో మంత్రి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కల్లూరు డివిజన్ సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, పీఆర్ ఎస్ఇ జి. వెంకట్ రెడ్డి, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి మహ్మద్ ముజాహిద్, కల్లూరు మార్కెట్ కమిటీ చైర్మన్ బాగం నీరజ దేవి, కల్లూరు మునిసిపల్ కమీషనర్ సంపత్ కుమార్, తహసీల్దార్ పులి సాంబశివుడు, ఎంపిడివో చంద్రశేఖర్, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# సమీకృత వెజ్ ..నాన్ వెజ్ మార్కెట్ ని వినియోగంలోకి తీసుకొని రావాలి

## కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్





**సూర్యాపేట, సెప్టెంబర్ 25 అక్షర కలం :**

గురువారం సూర్యాపేట పట్టణంలోని సమీ కృత వెజ్ నాన్ వెజ్ మార్కెట్ ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. గాలి





వెలుతురు రావట్లేదని వ్యాపారస్తులు మార్కెట్ ని వినియోగించటం లేదని దానికి ప్రత్యామ్నాయంగా గాలి, వెలుతురు వచ్చేలా ఏర్పాట్లు చేసి వ్యాపారస్తులు క్రయ విక్రయాలు జరిగే విధంగా చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా కలెక్టర్ అన్నారు. వచ్చే శనివారం రోజు మార్కెటింగ్ అధికారులతో, మున్సిపల్, ఇంజనీరింగ్ అధికారులతో సమావేశం నిర్వహించి మార్కెట్ ను ప్రజలకు ఉపయోగపడే విదంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి మాట్లాడుతూ 31 కోట్ల రూపాయలతో నిర్మించిన వెజ్, నాన్ వెజ్ సమీకృత మార్కెట్ కార్యాలయం రైతులకు, ప్రజలకు ఉపయోగపడే విధంగా తీర్చిదిద్దాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ కే సీతారామారావు, ఆర్డీఓ వేణు మాధవ్, మున్సిపల్ కమిషనర్ హన్మంతరెడ్డి, మార్కెట్ కార్యదర్శి మహమ్మద్ ఫసియుద్దిన్,మార్కెటింగ్ అధికారులు, సిబ్బంది తదితరులు హాజరైనారు.

# ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణానికి అవసరమైన స్థలాలను వెంటనే గుర్తించాలి

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపారి





**నల్లగొండ, సెప్టెంబర్ 25 అక్షర కలం :**

గురువారం ఆమె గట్టుప్పల్ తహసిల్దార్, కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.గట్టుప్పల్ మండల కేంద్రంలో ఆయా ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణానికి స్థలాలను గుర్తించాలని, ఇదివరకే ఆదేశాలు జారీ చేయడం జరిగిందని, అయితే ప్రస్తుతం గుర్తించిన స్థలం అనువుగా లేనందున మరో స్థలాన్ని వెంటనే గుర్తించి మ్యాప్ తో సహా సమర్పించాలని చండూర్ ఆర్డీవో శ్రీదేవి ని ఆదేశించారు. స్థలం గుర్తింపు తర్వాత ఆయా ప్రభుత్వ కార్యాలయాల భవనాల నిర్మాణానికి చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆమె తెలిపారు.జిల్లా కలెక్టర్ వెంట చండూర్ ఆర్డీవో శ్రీదేవి, తహసిల్దార్ రాములు, ఎంపీడీవో వరలక్ష్మి, తదితరులు ఉన్నారు.

# ఎంపీ వద్దిరాజు ఖమ్మంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత



**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర అనారోగ్యానికి గురైన వారికి తన సిఫార్సుతో మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు.ఎంపీ రవిచంద్ర ఖమ్మం బురహాన్ పురంలోని తన క్యాంప్ కార్యాలయంలో గురువారం జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన 12 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు తోట రామారావు, తోట వీరభద్రం, తెలంగాణ ఉద్యమకారులు పసుపులేటి నాసరయ్య, నరేందర్ పాల్గొన్నారు.

# కూసుమంచి రామాలయానికి రూ. 5 లక్షల విరాళం అందజేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి



**అక్షర కలం/ కూసుమంచి:**

కూసుమంచి : మండల కేంద్రంలో నిర్మాణంలో ఉన్న శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయానికి మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి రూ.5 లక్షల విరాళం అందజేశారు. గురువారం ఉదయం ఖమ్మం క్యాంపు కార్యాలయంలో కమిటీ సభ్యులకు ఆయన విరాళం అందజేశారు. కమిటీ సభ్యులు ఈ విరాళానికి కృతజ్ఞతలు తెలిపారు. సీతారామచంద్రుల దీవెనలు ఎల్లప్పుడూ మంత్రి శ్రీనివాస రెడ్డి పై ఉండాలని వారు కోరుకున్నారు.

# ఆర్రివేతల "చెంగయ్య" కుటుంబాన్ని సందర్శించి ఆర్థిక సాయం అందించిన "చల్ల కృష్ణ"




**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

ఖమ్మం నగరంలో 59 వ, డివిజన్ దానవాయిగూడెంలోఆర్రివేతల చెంగయ్య ఇటీవల కాలంలో అకస్మాత్తుగా మరణించారు. విషయం తెలుసుకున్న పొంగులేటి శ్రీనివాసరెడ్డి అనుచరుడు తుంబురు దయాకర్ రెడ్డి సలహామేరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు "చల్లా కృష్ణ " మృతుని కుటుంబాని పరమర్శించారు , వారి మనస్సు లలో మనోధైర్యాని నింపారు, గురువారం"దశదిన కార్యక్రమానికి " తమ వంతు సాయంగా మన చల్లా కృష్ణ , 5,000/ రూపాయలు ఆయన కుటుంబ సభ్యులకు అందజేశారు. వారికి ఎపుడూకాంగ్రెస్ పార్టీ తరుపున అందుబాటులో ఉంటామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో చల్లా కృష్ణ టీమ్ పాల్గొనడం జరిగిందని పేర్కొన్నారు.

# పోలీస్ కుటుంబాలకు ఉచిత (ఈ ఎన్ టి) వైద్య పరిక్షలు :పోలీస్ కమిషనర్

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

ప్రవీణ్ ( ఈ ఎన్ టి) హాస్పిటల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చెవి, ముక్కు, గొంతు పరిక్షల ఉచిత వైద్య శిబిరాన్ని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ప్రారంభించారు. పోలీస్ కమిషనర్ సూచనల మేరకు పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో గురువారం వంద మంది పోలీస్ కుటుంబ సభ్యులు పాల్గొని పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ... పోలీస్ సంక్షేమ కార్యక్రమంలో భాగంగా పోలీస్ సిబ్బందికి కోసం (ఈ ఎన్ టి) వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నిత్యం విధి నిర్వహణలో వుండే పోలీస్ సిబ్బందికి తమ చెవి, ముక్కు, గొంతు వంటి చిన్న సమస్యలను కూడా నిర్లక్ష్యం చేయకుండా వైద్య నిపుణుల సలహా, సూచనలతో ఆరోగ్యవంతమైన జీవన విధానాన్ని అలవార్చుకోవాలని అన్నారు. సమస్యలతో బాధపడుతున్న వారు ఈ సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని పోలీస్ సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ లా %ఒ% అర్డర్ ప్రసాద్ రావు,అడిషనల్ డీసీపీ అడ్మిన్ రామానుజం, ఏఆర్ అడిషనల్ డీసీపీ కుమారస్వామి, విజయబాబు,ఏఆర్ ఏసీపీ నర్సయ్య, సుశీల్ సింగ్, ఇన్స్పెక్టర్ మోహన్ బాబు, ఆర్ఐలు కామరాజు, శ్రీశైలం, సాంబశివరావు, నాగుల్ మీరా, డాక్టర్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



# అక్టోబర్ 9న నల్గొండ హజరత్ సయ్యద్ షా లతీఫ్ ఉల్లా ఖాద్రి ఉర్సు ఉత్సవాలు ప్రారంభం..

**నల్లగొండ, సెప్టెంబర్ 25 (అక్షర కలం ):**

నల్గొండ జిల్లా కేంద్రంలోని హజరత్ సయ్యద్ షా లతీఫ్ ఉల్లా ఖాద్రి ఉర్సు కమిటీ, ఇనాంధార్ ముతవల్లి ల ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నల్గొండ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ %-% నల్లగొండ హజరత్ సయ్యద్ షా లతీఫ్ ఉల్లా ఖాద్రి దర్గా గణనీయమైన చరిత్ర కలిగి ఉందని, ప్రతి సంవత్సరం దేశంలోని పలు రాష్ట్రాల నుంచి భక్తులు భారీగా తరలివస్తారని తెలిపారు. అక్టోబర్ 9న గంధం ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించాలని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఇప్పటికే అధికారులకు ఆదేశించారని అన్నారు. ప్రతిసారి లాగానే ఈసారి దాదాపు నెల రోజుల పాటు ముతవల్లీలు %-% ఇనాంధార్లు ఆధ్వర్యంలో ఉత్సవాలు ఘనంగా కన్నుల పండుగలా నిర్వహించనున్నట్టు వెల్లడించారు. ఈ ఉత్సవాలు గంగా జమున తహజీబ్ కు నల్లగొండ హజరత్ సయ్యద్ షా లతీఫుల్ల ఖాద్రి దర్గా నిదర్శనమని తెలిపారు. కుల మతాలకు అతీతంగా ఈ ఉర్సు ఉత్సవాలు ఎన్నో సంవత్సరాలుగా నిర్వహించడం నల్లగొండ కే గర్వకారణమని తెలిపారు. దర్గా ఘాటు రోడ్డుకు మంత్రి కోమటిరెడ్డి ప్రత్యేక చొరవతో పనులు ప్రారంభమైనప్పటికీ, కొందరు కావాలనే రాజకీయ దురుద్దేశంతో అడ్డంకులు సృష్టిస్తున్నారని మోహన్ రెడ్డి ఎద్దేవా చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని అధికారులను కోరారు. గంధం ఊరేగింపులో స్వయంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పాల్గొననున్నట్టు తెలిపారు. అనంతరం గుమ్మల మోహన్ రెడ్డి, అధికారులు, ఉర్సు కమిటీ సభ్యులు, ఇనాంధార్ - మూతవల్లిల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉర్సు గోడపత్రికను ఆవిష్కరించారు. కమిటీ, ఇనాంధార్- మూతవల్లిలు దర్గా ప్రాంగణంలో మౌలిక సదుపాయాల మెరుగుదలపై నివేదికను మున్సిపల్ అధికారి డి ఈ అశోక్ కు అందజేశారు. అక్టోబర్ 9న స్థానిక మదీనా మసీదు నుంచి మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి చేతుల మీదుగా గంధం ఊరేగింపు, 10న దీపాలంకరణ, 11న ప్రముఖ ఖవ్వాలి కార్యక్రమం నిర్వహించనున్నట్టు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారి డి.ఈ. అశోక్, మాజీ కౌన్సిలర్ నవీన్ గౌడ్, మాజీ కౌన్సిలర్లు ఇబ్రహీం, ఇంతియాజ్, సిపిఎం నాయకులు హాశం సాబ్, మసి అడ్వకేట్, ఇనాంధార్ %-% ముతవల్లీలు సయ్యద్ సమీయుల్లా ఖాద్రి, సయ్యద్ గౌస్ ఉల్లా ఖాద్రి, సయ్యద్ ఉబేద్ ఖాద్రి, సల్మాన్ ఖాద్రి, అవైయిస్ ఖాద్రి, తబరేస్ ఖాద్రి, రయ్యన్ ఖాద్రి, ఉర్సు కమిటీ వైస్ ప్రెసిడెంట్లు హాశం, ఠాగూర్ అడ్వకేట్, ఇంతియాజ్ హుస్సేన్, జనరల్ సెక్రటరీ సమద్, కమిటీ సభ్యులు జియావుద్దీన్, పాషా, ఇర్ఫాన్, షఫీ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల రక్షణే పోలీస్ శాఖ ధ్యేయం







**నేర నియంత్రణ కొరకై దేవరకొండ పట్టణ కేంద్రం మరియు గుర్రంపోడ్ మండల కేంద్రంలో అత్యాధుని టెక్నాలజీతో ఏర్పాటు చేసిన దాదాపు 100 సీసీటీవీ కెమెరాలను పోలీస్ స్టేషన్ కి అనుసంధానం చేసిన కమాండ్ కంట్రోల్ రూమ్ ను స్థానిక యం.ఎల్.ఏ బాలు నాయక్, ఏఎస్పీ మౌనిక ఐపీఎస్, ఆర్డీఓ రమణా రెడ్డి, మున్సిపల్ కమిషనర్ గార్లతో కలిసి ప్రారంభించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్..**

**అక్షర కలం/ ప్రతినిధి :**

దేవరకొండ పట్టణ ప్రజల రక్షణే పోలీస్ శాఖ ధ్యేయంగా నేర నియంత్రణ కోరకు పట్టణ కేంద్రంలో అత్యాధునిక టెక్నాలజీతో ఏర్పాటు ఈ సిసిటీవీ కెమెరాలు ఎంతగానో దోహదపడతాయని జిల్లా ఎస్పీ గారు అన్నారు.దేవరకొండ మరియు గుర్రంపోడ్ కేంద్రంలో ఏర్పాటు చేసిన దాదాపు 100 కెమెరాలను పోలీస్ స్టేషన్ కి కమాండ్ కంట్రోల్ కి అనుసంధానం చేస్తూ ప్రారంభించి మాట్లాడుతూ పట్టణ కేంద్రంలో అన్ని ప్రధాన కూడలిలో, కాలనీలలో ఏర్పాటు చేసిన ఈ సిసిటీవీ కెమెరాలను పట్టణ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ కి అనుసంధానం చేసి నిరంతరం పర్యవేక్షించడం జరుగుతుందనీ తెలిపారు.ప్రజా రక్షణే ధ్యేయంగా పోలీస్ శాఖ నేర నియంత్రణ, మెరుగైన సమాజ నిర్మాణం కొరకు సిసి కెమెరాల ఎంతో దోహదపడతాయని తెలిపారు. ఒక్క సీసీ కెమెరాల 100 మంది సిబ్బందితో సమానమని,వీటిని ప్రతి ప్రాతంలో ఏర్పాటు చేయడం ద్వారా నేర రహిత సమాజాన్ని నిర్మించడంలో దోహదపడతాయని తెలిపారు.ఈ సిసిటివి కెమెరాలు ప్రతి ఇంట్లో, కాలనిలో,వ్యాపార సముదాయాల్లో ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటు వల్ల ఎలాంటి నేరాలు జరిగిన నేరస్థులను త్వరిత గతిన గుర్తించి పట్టుకొనుటకు, దొంగతనాలు,రోడ్డు ప్రమాదాల జరిగినప్పుడు కారకులను గుర్తించడంలో సిసిటివి కెమెరాలు ఉపయోగ పడతాయని తెలిపారు. దేవరకొండ పట్టణ కేంద్రంలోని ప్రతి కాలనిలో,వ్యాపార సముదాయాల్లో గ్రామంలో సిసి కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావాలని అప్పుడే నేరాలను నియంత్రించడంతో పాటు అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా అడ్డుకట్ట వేయవచ్చని తెలిపారు.ఈ సందర్భంగా సిసిటివి కెమెరాలు ఏర్పాటుకు సహకరించిన స్థానిక యం.ఎల్.ఏ గారికి జిల్లా పోలీసు శాఖ తరుపున కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవరకొండ సీఐ వెంకట్ రెడ్డి,మల్లేపల్లి సీఐ నవీన్,దేవరకొండ యం.ఆర్.ఓ,యస్.ఐలు మధు, నారాయణ రెడ్డి,మౌనిక, సాకలమ్మ సిబ్బంది మరియు స్థానిక వ్యాపారులు,ప్రజలు పాల్గొన్నారు.



## పెరిగిన భూముల ధరలకు అనుగుణంగా

# మార్కెట్ విలువ సవరణ..

**అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి**

**భూ భారతి దరఖాస్తులను పరిష్కరించి అర్హులకు**

**భూ హక్కుల కల్పన**

**డీలర్లు మాత్రమే రేషన్**


**షాపులను నడపాలి**

**రెవెన్యూ శాఖలోని పలు అంశాలపై అధికారులతో సమావేశం నిర్వహించిన అదనపు కలెక్టర్**

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**



పెరిగిన భూముల ధరలకు అనుగుణంగా మార్కెట్ విలువ సవరణ ప్రతిపాదనలు తయారు చేయాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు.గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్, రెవెన్యూ శాఖలోని పలు అంశాలపై అధికారులతో సమావేశం నిర్వహించారు.భూముల మార్కెట్ విలువ సవరణ, నిషేధిత భూముల జాబితా రిజిస్టర్ (22(ఎ)), భూ భారతి దరఖాస్తుల పరిష్కారం, రేషన్ షాపుల పర్యవేక్షణ, జాతీయ రహదారుల కోసం సేకరించిన భూములను మ్యూటేషన్ చేయడం వంటి పలు అంశాలపై అదనపు కలెక్టర్ చర్చించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ప్రతి గ్రామంలో సర్వే నెంబర్ వారీగా అధ్యయనం చేసి భూముల విలువ సవరణ ప్రతిపాదనలు తయారు చేయాలని ఆదేశించారు. భూముల విలువ సవరణ ప్రతిపాదనలు సహేతుకంగా తయారు చేయాలని, పెరిగిన భూముల ధరలకు అనుగుణంగా మార్కెట్ విలువ పకడ్బందీగా నిర్ణయించాలని అదనపు కలెక్టర్ తెలిపారు. జాతీయ రహదారులకు సంబంధించి సేకరించిన భూముల మ్యూటేషన్ త్వరగా పూర్తి చేయాలని అన్నారు. జిల్లాలో వివిధ అభివృద్ధి పనుల నిమిత్తం సేకరించిన భూములను ఆయా శాఖల పేరు మీద మ్యూటేషన్ చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ సంస్థల ఆధ్వర్యంలో ఉన్న భూముల మ్యూటేషన్ తక్షణం పూర్తి చేయాలని అన్నారు. 22(ఎ) రిజిస్టర్ రూపకల్పనలో ఎలాంటి లోటు పాట్లు లేకుండా చూడాలని అన్నారు. ప్రభుత్వ భవనాల వివరాలు డోర్ నెంబర్ తో సహా వీటిలో నమోదు చేయాలని అన్నారు. భూ భారతి దరఖాస్తులను వేగంగా పరిష్కరించి అర్హులకు భూ హక్కులను కల్పించాలని అన్నారు. మండలంలో ఉన్న రేషన్ షాపులను తహసిల్దార్ క్రమం తప్పకుండా తనిఖీ చేయాలని అన్నారు. రేషన్ షాపులను ప్రభుత్వం ఆథరైజ్ చేసిన డీలర్లు మాత్రమే నడపాలని అన్నారు. అక్టోబర్ చివరి నాటికి జిల్లాలో ఉన్న అన్ని రేషన్ షాపులను తనిఖీ పూర్తి చేసి నివేదిక అందించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా రిజిస్ట్రార్ రవీందర్ రావు, జిల్లా పౌర సరఫరాల అధికారి చందన్ కుమార్, ఖమ్మం ఆర్డీఓ నరసింహారావు, కలెక్టరేట్ ఏఓ కె. శ్రీనివాసరావు, సబ్ రిజిస్ట్రార్ లు, తహసిల్దార్ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955